ANDHRA PRADESH EDITION
TUESDAY 9 MAY 2023
CHAITHANYA RATHAM



# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు

**Voice of the leader**

అమెరికా లోని అలెన్ లో జరిగిన కాల్పుల్లో హైదరాబాద్ కు చెందిన 27 ఏళ్ల తాటికొండ ఐశ్వర్య మృతి చెందిందన్న వార్త నన్ను కలచి వేసింది. మృతుల కుటుంబానికి నా ప్రగాఢ సానుభూతి. ఆ దుఃఖం నుంచి వారి కుటుంబసభ్యులు త్వరగా కోలుకోవాలని ఆ భగవంతుణ్ణి ప్రార్థిస్తున్నాను.

FIRST TELUGU MULTIMEDIA E-PAPER

## దటీజ్ చంద్రబాబు ..!



అధికారం .. విపక్షం. హోదా ఏదైనా అదే బాధ్యత
పాలకుడైనా, నాయకుడైనా చంద్రబాబే!
ప్రజలను ఆదుకోవడంలో కొత్త ప్రామాణికం నెలకొల్పిన వైనం
బాధితుల వద్దకే సచివాలయాన్ని తరలించిన ఘనత
కోనసీమ ఘోర విపత్తు సమయంలో అధికారులకంటే ముందుగా బాధితుల వద్దకు చంద్రబాబు

కష్టాల సుడిగుండంలో చిక్కుకుని విలవిల లాడుతున్న ప్రజలను ఆదుకోవలసిన బాధ్యత పాలకులపై వుంటుంది. ప్రధానంగా వారికి ' నేనున్నాను ' అనే భరోసా ఎంతో అవసరం. అకాలవర్షాల కారణంగా గోదావరి జిల్లాలలో పంటలన్నీ తుడిచిపెట్టుకు పోయాయి. ఆరుగాలం కష్టించి పనిచేసిన రైతాంగం దిక్కుతోచని స్థితిలో కొట్టుమిట్టాడుతున్నారు. వారిని ఆదుకోవలసిన పాలకులు నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తున్నారు. ఇదే అదనుగా దళారులు రైతులను రాబందుల్లా పీక్కు తింటున్నారు. మాటలతో IIIలో

'ఫేక్‌ను నమ్ముకున్న జగన్'
కొల్లు రవీంద్ర
VIIIలో

ఉచిత పంటల బీమా పేరుతో రైతులను ముంచారు:
ధూళిపాళ్ల నరేంద్ర
3లో

## రోశయ్య సేవలు, ఆనవాళ్లతో మ్యూజియం ఏర్పాటు

### ఆర్యవైశ్యులకు నారా లోకేష్ హామీ

పార్టీ వేరైనా రోశయ్య అంటే ఎంతో గౌరవం
రోశయ్య మరణంతో ఆర్యవైశ్యులకు పెద్దదిక్కు లేకుండాపోయింది
టిడిపి వచ్చాక పన్నుల విధానం ప్రక్షాళన
ఆర్యవైశ్యులకు రాజకీయంగా ప్రాధాన్యత కల్పిస్తాం
రౌడీషీటర్లు అందర్నీ జైలులో పెడతాం
ఆర్యవైశ్యులతో నారా లోకేష్ ముఖాముఖి

రోశయ్యకు ప్రతి పుట్టినరోజుకు ఫోన్ చేసి శుభాకాంక్షలు చెప్పేవాడిని. రాజకీయాలకు అతీతంగా రోశయ్య పని చేశారు. రోశయ్య చనిపోయినప్పుడు సీఎం జగన్ వెళ్లలేదు. రోశయ్య కాంగ్రెస్ అయినా మాకు ఆయనంటే గౌరవం. రోశయ్యకు తగిన గౌరవం కల్పిస్తాం. మ్యూజియం ఏర్పాటు చేసి, ఆయన సేవల తాలూకా ఆనవాళ్లు మ్యూజియంలో ఏర్పాటు చేస్తాం అని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ వెల్లడించారు.



యువగళం పాదయాత్ర సందర్భంగా సోమవారం కర్నూలులోని పూల బజార్ లో ఉన్న శ్రీశ్రీశ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవాలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమంలో నారా లోకేష్ పాల్గొనరు. అనంతరం శ్రీవాసవి కన్యాకాపరమేశ్వరి చిన్నమ్మవారిశాలలో ఆర్య వైశ్యులతో నారా లోకేష ముఖాముఖ నిర్వహించారు. ఈ సందర్భంగా నారా లోకేష్ మాట్లాడుతూ ఆర్యవైశ్యులకు ఎప్పుడూ అండగా IIIలో




స్టిక్కర్లు అంటించడం మూలాన
పెరిగిన మన బలం!

## టిడ్కో ఇళ్లు గాలికొదిలి సెంటు పట్టాతో జగన్నాటకం

స్వార్థ రాజకీయం కోసమే ఆర్ 5 జోన్
స్థానిక పేదలకు ఇతరులకు మధ్య చిచ్చుపెట్టి విద్వేషాలు రెచ్చగొట్టం జగన్ మార్క్ రాజకీయం
రాజధాని మాస్టర్ ప్లాన్ కొనసాగి ఉంటే 10 లక్షల ఉద్యోగాలు వచ్చేవి
మూడు రాజధానుల విధానంతో అమరావతిలో రూ.2 లక్షల కోట్ల ఆస్తి నిరర్థకం
ఎలక్ట్రానిక్ సిటీ నిర్మాణమైతే పేదల పిల్లలకు మంచి ఉద్యోగాలు, ఉపాధి లభ్యం

రాజధాని అమరావతిని తన స్వార్థ రాజకీయం కోసం విధ్వంసం చేయడానికి ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి కంకణం కట్టుకున్నారు. అమరావతిలో పేదలకు సెంటు భూమి పథకం పేరుతో ఎలక్ట్రానిక్ సిటీ కోసం కేటాయించిన భూమిని ఆర్- 5 జోన్‌గా గుర్తిస్తూ జీవో నెంబర్ 45ను జగన్ ప్రభుత్వం విడుదల చేసింది. పేదలకు ఇళ్ల స్థలాలు ఇచ్చేందుకు ప్రభుత్వానికి ఎవరూ అడ్డు చెప్పరు. సమగ్రాభివృద్ధి కోసం నవ నగరాల పేరుతో టీడీపీ ప్రభుత్వం ప్రణాళికాబద్ధంగా వేసిన మాస్టర్ ప్లాన్‌లో మార్పులు చేసి అమరావతి ప్రాంత భూములను దుర్వినియోగం చేసే ప్రయత్నానికి ప్రభుత్వం VIIలో

చైతన్యరథం
https://www.telugudesam.org/



టీడీపీ నేతల్ని విమర్శించడం తప్ప వైసిపికి రైతుల పరిస్థితి ఏమిటి, వారి బాధలేమిటి ఆలోచన లేకుండాపోయింది. ఈ విషయంలో జగన్ ప్రభుత్వం రైతులకు చేసింది శూన్యం.

\- ఆలపాటి రాజేంద్రప్రసాద్, మాజీ మంత్రి

# రైతాంగాన్ని తక్షణమే ఆదుకోవాలి: ప్రత్తిపాటి



ఇటీవల కురిసిన అకాల వర్షాలతో పంట నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేస్తూ మీడియాతో మాట్లాడిన మాజీ మంత్రివర్యులు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు గౌరవనీయులు ప్రత్తిపాటి పుల్లారావు గారు.ఇటీవల కురిసిన అకాల వర్షాలతో వరి, మొక్కజొన్న, మిర్చి, పత్తి, పొగాకు రైతులను ఆదుకోవాల్సిన బాధ్యత జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం పై ఉంది వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినది మొదలు ఇప్పటివరకు రైతులకు జరిగిన పంట నష్టపరిహారాలు అందించకపోగా కనీసం పంట నష్టపరిహారం అంచనాలు కూడా తయారు చేయకపోవడం శోచనీయం ,ఇప్పుడు కురిసిన అకాల వర్షాలతో వరి,మొక్కజొన్న తడిచిపోయి ఉన్న వాటిని కొనాలంటే వ్యాపారస్తులు ముందుకు రావడం లేదు అలానే కళ్ళల్లో ఉన్న మిర్చి కూడా తడిచిపోయి 20వేల రూపాయలు ధర పలికే మిర్చి ఇప్పుడు 8000/- నుండి 10,000/- రూపాయలన్నా కొనే నాధుడు లేకుండా పోయాడు ,జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఆర్బికే కేంద్రాల ద్వారా ఒక్క క్వింటాలు కూడా పంట రైతుల వద్ద కొనుగోలు చేయకపోగా వారికి ఎలాంటి నష్టపరిహారం కూడా అందజేయలేదు ఆర్‌బికే కేంద్రాలు వారి ప్రచార ఆర్భాట కేంద్రాలుగా తయారయ్యాయి తప్ప రైతులకు వాటి ద్వారా ఎలాంటి మేలు చేకూరడం లేదు కాబట్టి ప్రభుత్వం తక్షణమే స్పందించి పంట నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకొని వారికి సరైన పంట నష్టపరిహారాన్ని చెల్లించి వారి వద్ద ఉన్న పంటను మద్దతు ధరకు కొనుగోలు చేసి రైతాంగాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేస్తూ

# వరగానిలో ఎన్టీఆర్ విగ్రహావిష్కరణ



యుగపురుషుడు తెలుగు వారి ఆరాధ్య దైవం తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రివర్యులు విశ్వవిఖ్యాత నటసార్వభౌమ పద్మ డాక్టర్ నందమూరి తారక రామారావు శతజయంతి ఉత్సవాలలో భాగంగా ప్రత్తిపాడు నియోజకవర్గంలో పెదనందిపాడు మండలం వరగాని గ్రామంలో ఆ మహనీయుడు విగ్రహావిష్కరణ నిర్వహించారు. ప్రత్తిపాడు నియోజకవర్గ సమన్వయకర్త మాజీ మంత్రివర్యులు మాకినేని పెద్ద రత్తయ్య విగ్రహావిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకురాలు భీమినేని వందనా దేవి, తెలుగుదేశం పార్టీ పార్లమెంటు ఉపాధ్యక్షులు జంపని హనుమంతరావు, గ్రామ పార్టీ అధ్యక్షులు చెన్నుపాటి సురేంద్ర,మెదిగ మాణికుమార్, ఎన్ఆర్ఐ టిడిపి లాస్ ఎంజిల్స్ అధ్యక్షులు ఆళ్ళ వెంకట్, తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# వైసిపి ఎమ్మెల్యేలు లోకేశ్‌ను పాదయాత్రను అడ్డుకునే ప్రయత్నం చేశారు : సోమిశెట్టి

"యువగళం పాదయాత్రలో నారా లోకేశ్ వైసీపీ ఎమ్మెల్యేలు, మంత్రులు అవినీతిని ఆధారాలతో సహా ఎత్తిచూపతున్నారని సోమిశెట్టి వెంకటేశ్వర్లు అన్నారు. లోకేశ్ ప్రశ్నలకు సమాధానంచెప్పలేని కొందరు అధికారపార్టీ ఎమ్మెల్యేలు, మంత్రులు అధికారమదంతో ఆయన్ని అడ్డుకోవడం, ఆయనపై విషప్రచారం చేయడం వంటివి చేస్తున్నారు. వైసీపీ ఎమ్మెల్యే కాటసాని రామ్ భూపాల్ రెడ్డి బాటలోనే హఫీజ్ ఖాన్ లోకేశ్‌పై తప్పుడు ఆరోపణలుచేస్తూ, ఆయన్ని అడ్డుకునే ప్రయత్నాలు చేస్తున్నాడు. జగన్ దృష్టిలో పడటానికి, రాబోయేఎన్నికల్లో మరలా తనకు టిక్కెట్టురాదనే హఫీజ్ ఖాన్ లోకేశ్‌ని అడ్డుకునేప్రయత్నం చేశాడు. హఫీజ్ ఖాన్ తన వైఖరి మార్చుకోకుంటే ప్రజలే ఆయనకు తగినసమాధానం చెబుతారు. లోకేశ్ బయటపెట్టిన ఆధారాలపై స్పందించకుండా హఫీజ్ ఖాన్ దిగజారిప్రవర్తించాడు. హఫీజ్ ఖాన్ తో చర్చకు తాముసిద్ధం. ప్రజలసమక్షంలోనే ఆయన తాను సచ్ఛీలతనను నిరూపించుకోవాలి."

# ఉచిత పంటల బీమా పేరుతో రైతులను ముంచారు: ధూళిపాళ్ల



అకాలవర్షాలకు రాష్ట్రంలో 5లక్షలకు పైనఎకరాల్లో పంటలు దెబ్బతిన్నాయని, రైతులు తాము పండించిన ఉత్పత్తుల్ని అమ్ముకోవడానికి నానాఅగచాట్లు పడుతున్నారని, రంగుమారిన ధాన్యం కొనే దిక్కులేకుండా పోయారని, ధాన్యాన్నికొని రైతులకు అండగా నిలవాల్సిన ప్రభుత్వం, దున్నపోతుమీద వానపడిన చందంగా వ్యవహరిస్తోందని, ప్రతిపక్ష నేత చంద్రబాబు రోడ్డెక్కి పోరాడినాకూడా పాలకుల్లో చలనంలేదని టీడీపీ సీనియర్ నేత, మాజీ శాసన సభ్యులు ధూళిపాళ్ల నరేంద్రకుమార్ తెలిపారు. మంగళగిరిలోని పార్టీ జాతీయ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడాతూ "అకాలవర్షాల నుంచి పంటల్ని కాపాడుకోవడానికి రైతులు నానా అవస్థలు పడుతుంటే, జగన్ ప్రభుత్వం మాత్రం అర్భాటపు ప్రకటనలకే పరిమితమైంది. ప్రభుత్వం గొప్పగా చెప్పిన ఉచిత పంటల బీమాపథకమే వాళ్ల కొంపలు ముంచింది. పంటలబీమా చెల్లింపులకు బడ్జెట్లో రూ.2,943కోట్లు కేటాయించిన జగన్, కేవలం రూ.1193 కోట్లుమాత్రమే ఖర్చుపెట్టాడు. డిసెంబర్ 31లోపు ప్రభుత్వవాటాగా చెల్లించాల్సిన పంటలబీమా సొమ్ము చెల్లించకుండా, రైతుల నోట్లో మట్టికొట్టాడు. నేడు రైతులు ధాన్యం అమ్ముకోవాలంటే మిల్లర్ల నిలువుదోపిడీకి బలికావాల్సిన దుస్థితి రాష్ట్రం లో ఉంది. ధాన్యాన్ని అమ్ముకునేందుకు రైతులు మిల్లర్లను ఆశ్రయిస్తుంటే, వారు కష్టజీవుల కష్టాన్ని చులకనగా చూస్తున్నారు. తేమశాతం ఎక్కువగాఉందని, మొలకెత్తిందని చెబుతూ, ధాన్యాన్ని చౌకగా కొట్టేస్తున్నారు. మిల్లర్లదోపిడీ, రవాణాఛార్జీలు, ఇతరఖర్చులు భరించలేక, ధాన్యాన్ని అమ్ముకోలేక, దారిలో వదిలేయలేక రైతులుపడుతున్న వేదన అంతాఇంతా కాదని చెప్పడానికి నిజంగా బాధపడుతున్నాం. వర్షాలకు తడిచిన, రంగుమారిన ధాన్యం, మిర్చి, జొన్న, మొక్కజొన్న,ఇతర అపరాల కొనుగోలుదిశగా ప్రభుత్వం ఒక్కచర్య తీసుకున్నదిలేదు. రైతులు కన్నీళ్లతో విలపిస్తుంటే, అభినవ రోమ్ చక్రవర్తి అయిన జగన్ తాడేపల్లిప్యాలెస్ లో సంబరాలు చేసుకుంటున్నాడు. పంటనష్టం అంచనాకూడా సరిగా వేయని ప్రభుత్వం రైతులకు ఏం న్యాయంచేస్తుంది? అకాలవర్షాలతో నష్టపోయిన రైతుల్ని ఆదుకునేవరకు చంద్రబాబుగారు, టీడీపీ ఈప్రభుత్వాన్ని వదిలిపెట్టరు" అని నరేంద్ర తేల్చిచెప్పారు.



తెనాలి నియోజకవర్గం, నందివెలుగులోని ,జొన్న, మొక్కజొన్న పంటలు నష్టాన్ని పరిశీలించి రైతులను వివారాలు అడిగి తెలుసుకుంటున్న మాజీ మంత్రివర్యులు ఆలపాటి రాజేంద్రప్రసాద్.



పల్నాడు జిల్లా వినుకొండ నియోజకవర్గం లోని కొచ్చర్ల గ్రామ అంకమ్మ తల్లి తిరునాళ్లకు ముఖ్య అతిధిగా పాల్గొన ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ ఈ సందర్భంగా కొచ్చర్ల గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు సన్మానించారు.

# మైనారిటీల ద్రోహి జగన్

ఈ సంవత్సరం రాబోయే నెలలో ప్రారంభం కానున్న పవత్ర మక్కా అల్లాహ గృహానికి వెళ్ళే హజ్ యాత్రికులకు పెద్దా నిరాశకు గురైనారు. ఎప్పుడు లేని విధంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి వెళ్లే హజాత్రికులకు 83 వేల రూపాయలు అదనంగా విమానం చార్జీలు విధించటం హజ్ యాత్రలకు విస్మయాన్ని గురిచేసింది. తెలంగాణ రాష్ట్ర నుండి హజ్ యాత్రకు వెళ్లే హజాత్రికులకు మొతం రూ.305000 ఖర్చు అవుతుండగా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుంచి వెళ్తున్న హజాతిరులకు రూ.3,88000 ఖర్చు భరించవలసిన పరిస్థితి ఏర్పడింద. ఇది కేవలం రాష్ట్ర ప్రభుత్వ చేతకాని,నిర్లక్ష్య ధోరణికి నిదర్శనం. కేవలం హైదరాబాద్ విమానాశ్రయం నుండి విజయవాడ విమానాశ్రయం 250 కిలోమీటర్ల దూరం ఉందని నెపంతో 83 వేల రూపాయలు అదనంగా చార్జి చేల్లించ వలసిన పరిస్థితి రావడాన్ని ఏపీ హజాత్రికులు జీర్ణించు కోలేకపోతున్నారు. అంతేకాకుండా హజ్ యత్రికులకు సౌలభ్యం కోసం విజయవాడలో హజ్ హౌస నిర్మాణం కోసం చంద్రబాబు శంకుస్థాపన చేసి నాటి టీడిపి ప్రభుత్వ హయాంలో 35 లక్షల రూపాయలు మొదటి విడతలో నిధులను విడుదల చెయ్యగా వైసిపి ప్రభుత్వం వెనక్కి తీసుకోవడం హజాత్రికులు ఎడల రాష్ట్ర ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనం. ఇప్పటికైనా ప్రభుత్వం కళ్ళు తెరిచి కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి ఏదైతే అదనపు భారం .83 వేల రూపాయలు హజాత్రికపై పడినదో దాన్నికేంద్రం ప్రభుత్వంతో మాట్లాడి వెంటనే తగ్గించే ప్రయత్నం చేయాలి లేకపోతే రాష్ట్ర ప్రభుత్వమే అదనం భారమైన 83 వేల రూపాయలు రాష్ట్ర ప్రభుత్వంమే భరించాలి అని డిమాండ్ చేశారు.



పల్నాడు ప్రాంతంలో అకాల వర్షాలకు దెబ్బతిన్న పొగాకు, ధాన్యం, మిర్చి పరిశీలిస్తున్న మాజీమంత్రి కన్నా లక్ష్మీనారాయణ, తెలుగుదేశం పార్టీ నాయకులు.

గోదావరి

చైతన్యరథం

https://www.telugudesam.org/



ఓదార్పుయాత్రలో ఉన్నపుడు రైతుల సమస్యలు కనపడ్డాయి. నేడు అధికారంలోకి వచ్చాక ఇవి సమస్యలుగా కనపడటం లేదా. ఆదుకోలేని మీకు అధికారం అవసరమా..

- గన్ని వీరాంజనేయులు, టీడీపీ అధ్యక్షులు

## రైతులకి మద్దతు ధర కల్పించాలి



అమలాపురం అసెంబ్లీ నియోజకవర్గం అల్లవరం మండంలోని డి. రావులపాలెం గ్రామంలో పంట నష్టపోయిన రైతులను పర్యార్శించిన అయితాబత్తుల ఆనందరావు, జిల్లా రైతు అధ్యక్షులు మట్టా మహాలక్ష్మి ప్రభాకర్, మండల పార్టీ అధ్యక్షులు దెందుకూరి సత్తిబాబు రాజా, మండల రైతు అధ్యక్షులు ఆకుల లక్ష్మణరావు, రైతులకి మద్దతు ధర కల్పించాలని డిమాండ్ చేశారు. రైతులకు రవాణా చార్జీలను ప్రభుత్వం భరించాలని ప్రభుత్వాని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాట్రు శ్రీను బాబు, కన్నీడి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## రైతు భరోసా కేంద్రాలు రైతులను అదుకునేందుకు లేదా?



కొయ్యలగూడెం మండలం డిప్పకాయలపాడు గ్రామంలో భారీ వర్షాలకు దెబ్బతిన్న మొక్కజొన్నను పరిశీలించి రైతులతో మాట్లాడి జరిగిన నష్టాన్ని గురించి తెలుసుకున్న పోలవరం నియోజకవర్గం కన్వీనర్ బొరగం శ్రీనివాసులు ఈ ప్రభుత్వం రైతు భరోసా కేంద్రాలు అని పెట్టిందే తప్ప రైతులను ఆదుకునేది లేదని మూడు రోజులుగా మొక్కజొన్న కండెలు వర్షపు నీటిలో మునిగి ఉన్న పట్టించుకోలేదని మొక్కజొన్న గింజలు కలరు మారిందని వెంటనే పంట నష్టాన్ని అంచనా వేసి రైతులకు పంట నష్టపరిహారాన్ని అందించి ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. వారి వెంట మండల పార్టీ అధ్యక్షులు పారేపల్లి నరేష్, గ్రామ కమిటీ అధ్యక్షులు షేక్ సిద్దు, మండల ప్రధాన కార్యదర్శి బొబ్బర. చిన్నరాజు, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు ఉప్పాటి.వెంకట్రావు, పార్లమెంట్ టీఎన్ఎస్ఎఫ్ అధికార ప్రతినిధి పారేపల్లి పవన్, పసుమర్తి భీమేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



అమలాపురం అసెంబ్లీ నియోజకవర్గం ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు ఉప్పలగుప్తం మండలంలోని గొల్లవిల్లి గ్రామంలో అకాల వర్షాల వల్ల నష్టపోయిన రైతులను పర్యార్శించి, తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం వెంటనే కొనాలని,హమాల చార్జీలు మరియు రవాణాచార్జీలు ప్రభుత్వం చెల్లించాలని,తడిసిన ధాన్యాన్ని రైతులకు బస్తాకి 950 రూపాయలు చెల్లిస్తున్నారని ఇది చాలా అన్యాయం అని రైతులు చాలా ఆవేదన వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప్పలగుప్తం మండల పార్టీ అధ్యక్షులు అరిగేలా నాన్నజీ, గొల్లవిల్లి గ్రామ కమిటీ అధ్యక్షులు చీకట్ల యేసు, ఐ టీడీపీ కాట్రు శ్రీను బాబు, కన్నీడి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## తడిసిన ధాన్యం రాసులు పరిశీలించిన గన్ని వీరాంజనేయులు



కైకరం గ్రామంలో కైకరం, రామన్నగూడెం, వెంకటకృష్ణాపురం గ్రామాలలో వర్షాలకు రసుల కింద వర్షపు నీరుచేరి మొక్క వచ్చిన ధాన్యాన్ని, తడిసిన ధాన్యం రాసులను ఏలూరు జిల్లా తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు గన్ని వీరాంజనేయులు పరిశీలించారు. ఆయనతో రైతులు మాట్లాడుతూ సంచులులేక ఇబ్బందులు పడుతున్నామని గన్ని వద్ద వాపోయారు. ధాన్యం రాశులపై కూర్చుని నిరశన తెలియజేస్తూ చరవాణీలో వెంటనే ఆర్ డి ఓ, సివిల్ సప్లై డి ఎం, డి ఎస్ ఓ లతో మాట్లడి రైతులకు సంచులు వెంటనే ఏర్పాటు చేయాలని లేని పక్షంలో రైతులతో కలిసి ఆందోళన చేస్తామన్ని అనగా సాయంత్రానికల్లా కైకరం గ్రామనికి 30,000 సంచులు ఇస్తామని హామీ అధికారులు హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విపత్తులనేవి సహజం, కాని మన మానవ ప్రయత్నమేది, రైతులకు పార్టీ ఎమిటి, రైతు రైతే, కష్టాలలో ఉన్నపుడువచ్చి వోదార్చి భరోసా కల్పించాలిగాని మీరు ఇళ్ళల్లో పడుకుంటే ఎలా. అందుకేనా మీకు అధికారం ఇచ్చింది. ఇవేమీ కనపడలేదా మీకు.. ప్రతిపక్షంలోఉన్నపుడు మీకు ఇవి సమస్యలుగా కనపడి నేడు అధికారంలోకి వచ్చాక ఇవి సమస్యలు కావా.ఇప్పుడు చేయండి ఓదార్పు యాత్ర. ఇది చేతగాని ప్రభుత్వం. ప్రజా ప్రతినిధులు చేతగాని వాళ్ళు అంటూ తీవ్రంగా దుయ్యబట్టారు. ఈ కార్యక్రమంలో చింతలపూడి మాజీ శాసనసభ్యులు ఘంటా మురళీ కృష్ణ, పాతూరి విజయకుమార్, కడియాల రవిశంకర్, సర్పంచ్ సలగాల గోపి, యాళ్ల సుజీవరావు, సిరిబత్తుల కృష్ణమోహన్, ఘంటసాల తిరుపతిరావు తదితరులు పాల్గొన్నారు.

## మామిడి రైతుకు రూ.50వేల నష్టపరిహారం చెల్లించాలి



మామిడి రైతుకు ఎకరానికి 50,000 నష్టపరిహారం చెల్లించాలని నూజివీడు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మాజీ శాసనసభ్యులు ముద్దరబోయిన వెంకటేశ్వరరావు రావు డిమాండ్ చేసారు. నూజివీడు మండలం, బత్తుల వారి గూడెం గ్రామంలో మామిడి తోటలను ఆయన పరిశీలించారు. ప్రపంచ ప్రసిద్ధి చెందిన నూజివీడు మామిడి రైతు నేడు అకాల వర్షాలకు తీవ్రంగా దెబ్బతిన్నారన్నారు. మామిడిలో చీడపీడలను నివారించేందుకు మామిడి రైతులు పురుగుమందులు చల్లిన ఎటువంటి ప్రయోజనం లేకుండా పోయిందన్నారు. ఫలితంగా పెట్టుబడులు విపరీతంగా పెరిగిపోయాయని రైతులు అప్పుల ఊబిలోకి వెళ్లిపోయారన్నారు. ఈ నేపథ్యంలో మామిడి రైతును ఆదుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకొని ఎకరానికి 50,000 నష్టపరిహారం చెల్లించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ముసునూరు రాజా, జగ్గవరపు వెంకటరెడ్డి, నూతక్కి వేణుగోపాలరావు, గద్దె రఘు బాబు, యనమదల సత్యనారాయణ (నాని), దాకవరపు వెంకటరత్నం, గరికపూడి పూర్ణచంద్రరావు, చిమ్మట శ్రీనివాసరావు, మండాడ తిరుపతిరావు, కోలుసు ఆంజనేయులు, గోపె నాగేశ్వరావు, కొండలరావు తదితరులు పాల్గొన్నారు.

## బొజ్జావారిపేటలో "ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి"



డాక్టర్ బి. ఆర్ అంబెడ్కర్ కోనసీమ జిల్లా ముమ్మిడివరం నియోజకవర్గం కాట్రేనికోన మండలం కందికుప్ప పంచాయితీ పరిధిలో బొజ్జావారిపేటలో "ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి" కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో కాట్రేనికోన మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నడింపల్లి సుబ్బరాజు, కాట్రేనికోన మండల తెలుగుదేశం పార్టీ నాయకులు వెంట్రు సుధీర్, క్లస్టర్ ఇంచార్జ్ ఇసుకపట్ల వెంకటేశ్వరరావు, యూనిట్ ఇంచార్జ్ ఆకాశం శ్రీనివాస్, కందికుప్ప గ్రామకమిటీ అధ్యక్షులు గెడ్డం అరుణ్, గెదనపల్లి సర్పంచ్ దంతులూరి సీతారామకృష్ణంరాజు, పల్లంకుర్రు మాజీ సర్పంచ్ ఇసుకపట్ల రాంబాబు,జిల్లా తెలుగు యువత ఉపాధ్యక్షులు కాశి నరేష్ బాబు, మండల ఎసీ సెల్ అధ్యక్షులు జొన్నాడ రాజారావు, కసిరెడ్డి రాజా, చేకూరి వాసురాజు సానబోయిన శ్రీహరి, ఉప్పూడి తెలుగుదేశం పార్టీ గ్రామకమిటీ అధ్యక్షులు బండారు యేసు,కందికుప్ప తెలుగుదేశం పార్టీ గ్రామకమిటీ ఉపాధ్యక్షులు నూకల మోహన్, మండల ఐటిడిపి నాయకులు నూకల కళ్యాణ్,పట్టా శివ,అయితాబత్తుల బాబ్జి,కాశి వెంకటరమణ,గంటి నాని,కాశి చిన వెంకటరమణ, మట్టా శ్రీను, కందేరి శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.



దెందులూరు మండలం గాలాయిగూడెం గ్రామంలో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు దెబ్బతిన్న మొక్కజొన్న రైతుల పంటను పరిశీలించి వారికి మనో ధైర్యాన్ని కల్పించి వాటినీ ప్రభుత్వం మద్ధతు ధరకు కొనాలి అని వారికి నష్టపరిహారం అందజేయాలని డిమాండ్ చేశారు.



మాజీ ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావు, టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ఆదిరెడ్డి శ్రీనివాస్‌ల అక్రమ అరెస్టును నిరసిస్తూ అఖిల పక్ష పార్టీలు, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో రాజమహేంద్రవరం ఆనంద్ రోటరీ హాలులో జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో ప్రసంగిస్తున్న తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి.

అమరావతి

చైతన్యరథం

https://www.telugudesam.org/

"పెరిగిన ధరలు, ఉపాధి నిర్వీర్యంతో ఇబ్బందులు పడుతున్నామని, రకరకాలుగా ఎవరు వచ్చి ఒక్క అవకాశం అని అడిగినా తాము ఈసారి చంద్రబాబును గెలిపించుకుని, తమ ఉపాధిని నిలుపుకుంటామని ప్రజలే చెబుతున్నారు."

\- గద్దె రామమోహన్, ఎమ్మెల్యే





## పంట కొనుగోలుపై ప్రభుత్వం చిత్తశుద్ధితో వ్యవహరించాలి

### పామర్రు టీడీపీ ఇన్ఛార్జి వర్ల కుమార్ రాజా

అకాల వర్షాలకు తడిసి పాడైపోయిన పంటను కొనుగోలు చేసే విషయంలో ప్రభుత్వం చిత్తశుద్ధితో వ్యవహరించాలని పామర్రు నియోజకవర్గ ఇన్ఛార్జ్ వర్ల కుమార్ రాజా డిమాండ్ చేశారు. పామర్రు మండలం, కొండవరం గ్రామంలో మొక్కజొన్న రైతులను వర్ల కుమార్ రాజా పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంట కొనుగోలు వ్యవహారంలో ఆర్బీకే అధికారులు కుంటిసాకులు చెబుతున్నారే తప్ప, రైతుకు న్యాయం చేసేలా చర్యలు కనబడడం లేదన్నారు. క్వింటా మొక్కజొన్న పంటకు రూ.1960 ఇస్తామని చెప్పిన అధికారులు, నేడు పంట కుళ్లి పోయింది, పుచ్చులున్నాయంటూ ఏవోవే కబుర్లు చెప్పి మద్దతు ధర ఇవ్వడంలో నిర్లక్ష్య ధోరణి అవలంభిస్తున్నారని తెలిపారు. తెలుగుదేశం పోరాటాలతో తమకు అపఖ్యాతి వస్తుందనే భయంతోనే రైతులను ఆదుకుంటామని ప్రభుత్వం ప్రకటనలు చేసిందే తప్ప, రైతులను నష్టాల కూపం నుండి పైకి తెచ్చి ఆదుకుందామనే ఉద్దేశం ఆచరణలో మచ్చుకైనా కనిపించడంలేదని పేర్కొన్నారు.

## సమన్వయ కమిటీ సమావేశం

గన్నవరం నియోజకవర్గంలోని పార్టీ ఆఫీస్‌లో టిడిపి సమన్వయ కమిటీ సమావేశం జరిగింది. ముఖ్యఅతిథిగా కృష్ణాజిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, మాజీ ఎంపీ కొనకళ్ళ నారాయణరావు, గన్నవరం నియోజకవర్గం పరిశీలకులు వడ్డానం హరిబాబు, గన్నవరం నియోజకవర్గ కోఆర్డినేటర్స్ బొచ్చుల బోసు, గన్నవరం నాలుగు మండలాల ప్రెసిడెంట్లు, ముఖ్య నేతలు పాల్గొన్నారు

## పచ్చ కామెర్ల రోగికి లోకమంతా పచ్చగా కనిపిస్తుంది



పచ్చకామెర్ల రోగికి లోకమంతా పచ్చగా కనిపిస్తుందని, అలాగే క్రిమినల్ మెంటాలిటీ ఉన్న వ్యక్తులకు ప్రతి ఒక్కరూ క్రిమినల్ గానే కనిపిస్తారని మాజీ ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్ అన్నారు. ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు నిన్న తనపై చేసిన వ్యాఖ్యలపై బుద్ధప్రసాద్ స్పందిస్తూ రైతులు సమస్యల్లో ఉన్నప్పుడు ఆ సమస్యలను పక్కదోవ పట్టించడం ఎమ్మెల్యేకు అలవాటుగా మారిపోయిందని, అందులో భాగంగానే అకాల వర్షాల కారణంగా దెబ్బతిన్న రైతుల సమస్యలను తాము లేవనెత్తుంటే వారికి సమాధానం చెప్పలేక ఆ సమస్యలు పక్కదారి పట్టించేలా తనపై ఎమ్మెల్యే పిచ్చిపిచ్చి వ్యాఖ్యలు చేస్తున్నారని, దీనిపై తాను స్పందిస్తే సమస్యలు పక్కదారి పడతాయనే స్పందించడం లేదని బుద్ధ ప్రసాద్ అన్నారు.

## ముఖ్యగమనిక

తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు చేస్తున్న కార్యక్రమాలు ప్రతిరోజు ఈ క్రింది ఈ మెయిల్ ఐడికి పంపించగలరు. చైతన్యరథం పత్రికలో వాటిని ప్రచురించడం జరుగుతుంది. మీరు పంపించే కార్యక్రమాల వివరాలకు ఒక ఫోటో జత చేసి, మీ జిల్లా, నియోజకవర్గం పేరును స్పష్టంగా పేర్కొనగలరు. మీ వార్తలు పంపవలసిన ఈ మెయిల్ ఐడి

crnews.tdp@gmail.com

# నాలుగేళ్లుగా రైతులకు ఒక్క పంటా కలిసి రాలేదు

నందిగామ నియోజకవర్గం నందిగామ మండలం లింగాలపాడులో దెబ్బతిన్న పంటలను సోమవారం తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు పరిశీలించారు. అనంతరం మీడియాతో ఆయన మాట్లాడుతు జగన్ రెడ్డి దరిద్రపాదంతో నాలుగేళ్లుగా ఒక్కపంట కలిసి రాలేదని రైతులు బాధ పడుతున్నారు. చంద్రబాబు నాయుడు గోదావరి జిల్లాలలో పర్యటించి ప్రభుత్వాన్ని నిలదీసే వరకు గోనెసంచులు, పట్టాలు కూడా ఇవ్వలేదు. పంట మునిగింది పరిహారం ఇవ్వండి అంటూ రైతుల పక్షాన తెలుగుదేశం పోరాటం చేస్తుంది. నాలుగేళ్లుగా ధరల స్థిరీకరణ నిధి మూడు వేల కోట్లు, ప్రకృతి వైపరీత్యాల నిధి 4 వేల కోట్లు ఎవరి జేబుల్లోకి వెళ్లాయి. చిన్న, సన్నకారు, కౌలు రైతులు ఇంత పెద్ద ఎత్తున దెబ్బతింటే వరదాల ముఖ్యమంత్రి తాడేపల్లి రాజప్రసాదం వదిలి బయటకు రావడం లేదు. దెబ్బతిన్న, తడిసిన, మొలకెత్తిన పంటలను చంద్రబాబు పరిశీలించే వరకు ప్రభుత్వంలో అధికారుల్లో కదలిక లేదు అన్నారు. సుబాబుల్ 5 వేలకు కొనుగోలు చేస్తామంటూ గాంధీ సెంటర్లో డబ్బా కబుర్లు చెప్పిన వాళ్ళు నేడు ఏమయ్యారు. మార్కెట్లో డిమాండ్ ఉన్నా రైతుల చేతికి రాకుండా దళారులు దోచేస్తున్నారు. ప్రభుత్వం తక్షణమే తడిసిన మొక్కజొన్న, ధాన్యం సహా దెబ్బతిన్న అన్ని పంటలను మద్దతు ధరకు కొనుగోలు చేయాలి అని డిమాండ్ చేశారు.



ప్రభుత్వం ఆదుకోవాలి : శ్రీరాం తాతయ్య

మాగల్లులోని పలు ప్రాంతాల్లోఅకాల వర్షాలకు పాడైన పంటలను జగ్గయ్యపేట నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి శ్రీరాం రాజగోపాల్ తాతయ్య సోమవారం పరిశీలించారు. నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. టీడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



తాడికొండ నియోజకవర్గంలో దెబ్బతిన్న మిర్చి ఇతర పంటలను గుంటూరు జిల్లా టీడీపీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్ కుమార్ సోమవారం పరిశీలించారు.

## ఏపీని గంజాయి కేరాఫ్‌గా చేసిన ఘనత వైసీపీదే



ఏపీని గంజాయికి కేరాఫ్ అడ్రస్‌గా మార్చిన ఘనత వైసీపీ ప్రభుత్వానికే దక్కుతుందని జగ్గయ్యపేట నియోజకవర్గ టిడిపి ఇంచార్జి శ్రీరాం రాజగోపాల్ తాతయ్య ఆరోపించారు. జగ్గయ్యపేట మండలం బూధవాడలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో ఆదివారం రాత్రి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఏపీలో ఆరాచకం రాజ్యమేలుతుందని, గంజాయికి ఏపీని కేరాఫ్ అడ్రస్‌గా మార్చిన ఘనత వైసీపీ ప్రభుత్వానికే చెల్లిందని ఆరోపించారు. రాష్ట్రంలో రాజకీయ పరిణామాలు చాలా దారుణంగా ఉన్నాయని, వ్యవస్థలన్ని పూర్తిగా భ్రష్టుపట్టి పోయాయన్నారు. పరిశ్రమలు, ఉద్యోగాలు, పరిశ్రమలు లేక యువత భవిత నిర్వీర్యమైందన్నారు. టీడీపీ ప్రభుత్వం హయాంలో అన్ని రంగాల్లో సమన్వయంతో పనిచేసి రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గ్రీవెన్స్ సెల్ కో కన్వీనర్ ముల్లంగి రామకృష్ణారెడ్డి, జగ్గయ్యపేట మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కట్టా వెంకట నరసింహారావు,పొట్టపొంగు బాబురావు, శీలం లక్ష్మయ్య, గుగులోతు సోమ్లా నాయక్, భూక్యా రాములు, పటాపంచలు తిరపారావు, మైలా చిన్న రెడ్డి, నటుకుల రవి మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## తెలుగు విద్యార్థులను తీసుకొచ్చే బాధ్యత ప్రభుత్వానిదే..



మణిపూర్ నుండి చిట్ట చివరి విద్యార్థిని సురక్షితంగా రాష్ట్రానికి తీసుకొచ్చే బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానిదే అని గుంటూరు జిల్లా తెలుగుయువత అధ్యక్షులు రావిపాటి సాయి కృష్ణ అన్నారు. మణిపూర్లో రిజర్వేషన్ కోసం జరుగుతున్న గొడవల్లో హింసాత్మక ఘటనల నేపథ్యంలో నిట్, ఐఐటీ సెంట్రల్ యూనివర్సిటీలలో చదువుతున్న తెలుగు విద్యార్థులను యుద్ధ ప్రాతిపదికన తీసుకురావాలని డిమాండ్ చేస్తూ జిల్లా తెలుగుయువత అధ్యక్షులు రావిపాటి సాయికృష్ణ ఆధ్వర్యంలో సోమవారం గ్రీవెన్స్లో జిల్లా జాయింట్ కలెక్టర్ రాజకుమారికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సాయికృష్ణ మాట్లాడుతూ ప్రతి జిల్లా కలెక్టరేట్లలో ప్రత్యేక హెల్ప్ లైన్లు ఏర్పాటు చెయ్యాలని కోరారు. చంద్రబాబు స్పందించే వరకూ ప్రభుత్వంలో ఎలాంటి స్పందన లేదన్నారు. రాష్ట్ర తెలుగుయువత ఉపాధ్యక్షులు షేక్ ఫిరోజ్ మాట్లాడుతూ తెలుగుప్రజలు ప్రపంచంలో ఎక్కడున్నా ఎటువంటి విపత్తులు సంభవించిన మొట్ట మొదటగా స్పందించేది ఒక్క తెలుగుదేశం పార్టీయే అని, గల్ఫ్ సంక్షోభంలో అయినా ఉత్తరాన వరదాలప్పుడైనా ప్రస్తుతం మణిపూర్ హింసాకాండలో అయినా చంద్రబాబు స్పందించాకే ప్రభుత్వాలలో చలనం వస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐటీడీపీ రాష్ట్ర కార్యదర్శి పంచుమర్తి శేషు,జిల్లా తెలుగుయువత ఉపాధ్యక్షులు గుత్తికొండ కిరణ్ యాదవ్, జిల్లా అధికార ప్రతినిది షేక్ షుకూర్, టీఎన్ఎస్ఎఫ్ జిల్లా అధికార ప్రతినిధి గుంటి సతీష్, విభిన్న ప్రతిభావంతుల రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి నంబూరి శ్రీనివాస్ రావు, తెలుగుమహిళా నేతలు శివజ్యోతి, ప్రమీల, టిడిపి నేతలు షేక్ సుభాని, చిక్కాల శివ తదితరులు పాల్గొన్నారు.

చైతన్యరథం
https://www.telugudesam.org/

## దక్షిణ కోస్తా



రాష్ట్రంలో భారీస్థాయిలో పంటనష్టం జరిగితే అప్పటి వరకూ వ్యవసాయాధికారులు రైతులతో మాట్లాడిందిలేదు. నష్టం అంచనా కూడా సరిగా వేయని ప్రభుత్వం రైతులకు ఏం న్యాయంచేస్తుంది

– కన్నా లక్ష్మీనారాయణ, మాజీ మంత్రి

# అభివృద్ధి పనుల పేరుతో కోట్లాది రూపాయల దోపిడీ



నగరంలో నడిబొడ్డు నుంచి శివారు ప్రాంతాల వరకు ఎక్కడ చూసినా గుంతల మయం. చినుకు పడిందా ఎక్కడి మురుగు అక్కడే రోడ్లపైనే మురుగునీరు. డ్రైనేజీ పారదు. మురుగు నీరు బయటకు పోదు. గుంటూరు నగరంలో రాజకీయ మాయగాళ్ళు వైసీపీ నేతలే మేతగాళ్లుగా మారుతున్న వైనం. అభివృద్ధి పనుల పేరుతో కోట్లాది రూపాయల దోపిడీ. రంగుల పేరుతో దోపిడీ. పన్నుల పేరుతో దోపిడీ. పార్కుల పేరిట దోపిడీ. డ్రైనేజీ పేరిట దోపిడీ. రోడ్ల పేరిట దోపిడీ. దోపిడి దారులంతా నేతల యొక్క అనుయాయులు. బంధువులే కావడం గమనార్హమన్నారు. గుంటూరు నగరంలో అభివృద్ధి పేరిట మేయర్ మనోహర్ నాయుడు. డిప్యూటీ మేయర్ డైమండ్ బాబు. తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే ముస్తఫా ఎవరికి అందినకాడికి వారు దోపిడీకి తెరలేపారు. మేయర్ కావటి మనోహర్ నాయుడు నగరంలో అభివృద్ధి పేరిట తన అనుచరవర్గ కార్పొరేటర్లను అడ్డుపెట్టుకొనిరోడ్లు. డ్రైనేజలు. పార్కులు టెండర్లు పాడి తూతూ మంత్రంగా చేస్తున్నారంటూ వైసీపీలో మరొక వర్గ కార్పొరేటర్ల ఆరోపణ. గత కొన్ని రోజుల క్రిందట ఈవర్గం మొత్తం కలసి మునిసిపల్ కమిషనర్ కు అభివృద్ధి పేరిట దోపిడీ జరిగిందంటూ ఫిర్యాదు చేయడం గమనార్హం. మేయర్ మనోహర్ నాయుడు నగరంలో తన అనుయాయులకు టెండర్లు ఇప్పించి దండుగా కమిషన్లు దండుకుంటున్నాడంటూ వైసీపీ వ్యతిరేక వర్గం బాహాటంగా ఆరోపించడం విశేషం. మరోపక్క డిప్యూటీ మేయర్ డైమండ్ బాబు కేబుల్ వైర్లు కట్ చేయించి నయా దందాకు పాల్పడుతున్నారంటూ వైసీపీ నేతలే బాహాటంగాచర్చి చర్చించు కుంటున్నారు. మరోపక్క మహా మేత గాడు మహ్మద్ ముస్తఫా తూర్పు నియోజక వర్గ ఎమ్మెల్యే తన బంధువుల పేర అభివృద్ధి పనుల పేరిట టెండర్లు పాడుకొని రోడ్లు వేయకుండానే వేసినట్లు సృష్టిస్తాడనే ఆరోపణలు మెండుగా ఉన్నాయి. ఇలా చూస్తూ పోతే వైసీపీనేతలంతా మహా నేతలుగా మరిపోయారన్నది సుస్పష్టంగా కనపడుతుంది.

# గూడూరులో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి

గూడూరు 2వ పట్టణం 28వ వార్డు ఎగువ వీరారెడ్డి పల్లిలో మాజీ శాసన సభ్యులు. పాశం సునీల్ కుమార్ ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమాన్ని ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను వారికి తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీడీపీ ప్రభుత్వంలో. పట్టణంలోని ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ నందు 5 కోట్ల రూపాయలతో డయాలసిస్ సెంటర్ ఏర్పాటు చేసామన్నారు. 2 కోట్ల 50 లక్షల రూపాయలతో సిటీ స్కాన్ సెంటర్. 45 లక్షల రూపాయలతో రక్త సేకరణ వాహనం. 3 లక్షల రూపాయులతో ఫైర్ సేఫ్టీ. డిజిటల్ ఎక్స్‌రే. 102 తల్లి బిడ్డ వాహనాలు. 104.108 వాహనాలు మంజూరు చేసాం అన్నారు. ఈ



కార్యక్రమంలో పట్టణం అధ్యక్షులు పులిమి శ్రీనివాసరావు. క్లస్టర్ ఇంచార్జ్ బిల్లు చెంచురామయ్య. యూనిట్ ఇంచార్జ్ తాతపూడి ఇశ్రాయల్ కుమార్. బూత్ కన్వీనర్. మట్టం శ్రావణి.స్థానిక నాయకులు పూండ్ల శివయ్య. గడ్డం హనుమంతు.పోబాక లక్ష్మీ మాజీ కౌన్సిలర్ లు గాయం రమణయ్య. నేరెళ్ల రత్నం. నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మణిపూర్‌లో చిక్కుకున్న విద్యార్థులను స్వస్థలాలకు రప్పించాలి

ఈశాన్య రాష్ట్రం మణిపూర్ అల్లర్లు కారణంగా చిక్కుకుపోయిన తెలుగు విద్యార్థులను సురక్షితంగా వారి స్వస్థలాలకు చేర్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నాలు ముమ్మరం చెయ్యలని మాజీ మంత్రి తెలుగుదేశం పార్టీ రాజాం నియోజకవర్గం ఇన్చార్జి కొండ్రు మురళీమోహన్ డిమాండ్ చేస్తూ ఒక ప్రకటన విడుదల చేశారు.పలు యూనివర్సిటీల్లో ఏపీకి చెందిన



కొండ్రు మురళీమోహన్, మాజీ మంత్రి

150 మంది విద్యార్థులను ప్రత్యేక విమానంలో తరలించడానికి ప్రభుత్వం ప్రయత్నాలు వేగవంతం చేయాలన్నారు. బిక్కు బిక్కు మంటూ హింసాత్మక ఘటనలతో అక్కడే చిక్కుకున్న తెలుగు విద్యార్థులు మొబైల్ ఇంటర్నెట్ సేవలను నిలిపివేయడంతో తీవ్ర ఇబ్బందుల్లో ఉన్నారని వారందరినీ క్షేమంగా తరలించేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేసి త్వరితగతిన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కొండ్రు డిమాండ్ చేశారు.



అకాల వర్షాలకు దెబ్బతిన్న రైతాంగాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేస్తూ తెనాలి సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న మాజీమంత్రి ఆలపాటి రాజేంద్ర ప్రసాద్. కన్నా లక్ష్మీనారాయణ. మాజీ ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్ కుమార్. పార్టీ ఇంచార్జీ కు కోవెలమూడి రవీంద్ర. నసీర్ అహమ్మద్. టిడిపి నాయకులు.



కొనకనమిట్ల మండలంలో ఎదురాళ్లపాడు గ్రామానికి చెందిన వైసిపి కార్యకర్తలు మార్కాపురం మాజీ శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి సమక్షంలో మార్కాపురంలో తెలుగుదేశంపార్టీ లో చేరారు. చేరిన వారిలో ఎదురాళ్లపాడు పంచాయతీ 3 వ వార్డు మెంబర్ కుర్రా తిరుపతయ్య, కుర్రా అవులయ్య, కుర్రా కొండయ్య,కుర్రా వెంకటేశ్వర్లు, పిన్నిబోయిన రాజయ్య తదితరులు టీడీపీ నాయకుడు పోకల ఎల్లయ్య ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీలో చేరారు .ఈ కార్యక్రమం లో తెలుగుదేశం నాయకులు పాల్గొన్నారు.

## భోగాపురంలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి



భోగాపురం మండలంలోని కొండ్రాజుపాలెం గ్రామంలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో భాగంగా రచ్చబండ కార్యక్రమంలో పాల్గొన్న నెల్లిమర్ల నియోజకవర్గం టిడిపి ఇంఛార్జి కర్రోతు బంగార్రాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్టాడుతూ పదవి కోసం సొంత చిన్నానని చంపిన చరిత్ర జగన్‌ది అలంటి ముఖ్యమంత్రి మనకి ఎలా న్యాయం చేస్తారు. ధరలు తగ్గి యువతకు ఉద్యోగ అవకాశాలు రావాలంటే టిడిపి అధికారంలోకి రావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో భోగాపురం మండల పార్టీ అధ్యక్షులు కర్రోతు సత్యనారాయణ. క్లస్టర్ ఇంచార్జి పిడుగు తోటరావు , టిడిపి నాయకులు వంక గురుమూర్తి, మండల తెలుగుయువత అధ్యక్షులు సరగడ తోగులురెడ్డి, బడి ఎర్రయ్య తదితరులు పాల్గొన్నారు.

# సర్పంచ్ ధనలక్ష్మి ఆత్మహత్య - రాష్ట్ర ప్రభుత్వం చేసిన హత్యే



రాష్ట్ర ప్రభుత్వ నిరంకుశ ధోరణితో సర్పంచులు ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి వస్తుందని ఆంధ్రప్రదేశ్ సర్పంచుల సంఘం ముందు నుంచి మొత్తుకుంటున్నదే ఇప్పుడు నిజమైందని ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ ఛాంబర్ అధ్యక్షులు వై.వీ.బి. రాజేంద్రప్రసాద్ ఆరోపించారు. వైసిపి సర్పంచ్ ధనలక్ష్మి ఆత్మహత్య ముమ్మాటికీ రాష్ట్ర ప్రభుత్వం హత్యే - ఈ ఆత్మహత్యకు ముఖ్యమంత్రి జగనే బాధ్యత వహించాలన్నారు. ఆత్మహత్య చేసుకున్న ధనలక్ష్మి కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం కోటి రూపాయలు నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఆంధ్రప్రదేశ్ సర్పంచుల సంఘం. పంచాయతీరాజ్ ఛాంబర్‌లు ముందు నుంచి మొత్తుకుంటున్నట్లే నిన్న దర్శి మండలం. రామచంద్రపురం పంచాయతీ సర్పంచ్ బాదం ధనలక్ష్మి చేసిన పనులకు బిల్లులు రాక. గ్రామ అభివృద్ధి కోసం చేసిన అప్పులు. వడ్డీలు బాధలు తాళలేక ఇంట్లోనే ఫ్యాన్ కు ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ మేము ముందు నుంచి రాష్ట్ర ప్రభుత్వాన్ని, ముఖ్యమంత్రి జగన్ మా సర్పంచుల సమస్యలపై దృష్టి సారించి. చేసిన పనులకు పెండింగ్ బిల్లులను విడుదల చేయాలని కోరినా వారు పట్టించుకోలేదని. 14.15 వ ఆర్థిక సంఘాల ద్వారా కేంద్ర ప్రభుత్వం రాష్ట్రంలోని గ్రామ పంచాయతీలకు పంపిన రూ.8660 కోట్లను దారి మళ్లించి ఈ రాష్ట్ర ప్రభుత్వం తన సొంత అవసరాలకు వాడుకోవడం వల్లనే బిల్లులు రాక వైసీపీ పార్టీకి చెందిన సర్పంచ్ ధనలక్ష్మి ఆత్మహత్య చేసుకోవడం జరిగిందన్నారు. ఇప్పుడు సర్పంచ్ ధనలక్ష్మి ఆత్మహత్య అని. ఇప్పటికైనా ఈ రాష్ట్ర ప్రభుత్వం. ముఖ్యమంత్రి జగన్ కళ్ళు తెరిచి రాష్ట్రంలోని 12,918 మంది అధికార, ప్రతిపక్ష సర్పంచులు చేసిన పనుల తాలూకా బిల్లులు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని. లేకపోతే రాబోయే రోజుల్లో మరింత మంది సర్పంచుల ఆత్మహత్యలు చూడాల్సిన పరిస్థితి వస్తుందని. అలాగే ఈరోజు ధనలక్ష్మి ఆత్మహత్య రేపు అప్పుల బాధలో ఉన్న మరో సర్పంచ్ కావచ్చు అని. కావునా రాజకీయాలక తీతంగా రాష్ట్రంలోని సర్పంచులందరూ ఐక్యమై మన నిధులు. విధులు. అధికారాలను సాధించుకుందామని రాజేంద్రప్రసాద్ సర్పంచులకు పిలుపునిచ్చారు.

రాయలసీమ

చైతన్యరథం

https://www.telugudesam.org/



ప్రతి సంవత్సరం జనవరిలో జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తానన్న ముఖ్యమంత్రి నేడు అధికారంలోకి వచ్చి యువత జీవితాలతో చెలగాటం అడుతున్న సైకో పాలన

- అమర్నాథ్ రెడ్డి, మాజీ మంత్రి

# చంద్రబాబుతోనే యువత,రాష్ట్ర భవిష్యత్తు



నగరిలో రెండు సార్లు గెలిపించిన రోజా ఎమ్మెల్యేగా, మంత్రిగా తాను అభివృద్ధి చెందింది తప్ప, నగరిలో అభివృద్ధి శూన్యం. తనకు అవకాశం ఇచ్చి తెలుగుదేశంను గెలిపిస్తేనే నగరి అభివృద్ధి చెందుతుందని నగరి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ గాలి భాను ప్రకాష్ ప్రజలకు విజ్ఞప్తి చేసారు. నగరి మున్సిపాలిటీ 8వ వార్డు కీలపట్టు, పెరుమాళ్ నగర్ నందు 76వ రోజు మీకోసం మీ తెలుగు దేశం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఇంటింటికి వెళ్లి ప్రజలను కలుసుకున్నారు. వైసీపీ పాలనలో పడుతున్న కష్టాలు తెలుసుకున్నారు. కరపత్రాలు పంపిణీ చేసారు. వైసీపీ పాలనలో పరిశ్రమలు లేవు, యువతకు ఉద్యోగాలు లేవని,ప్రతి ఏడాది జాబ్ క్యాలెండరు అని చెప్పి యువత ఓట్లు వేసుకుని నేడు వారిని మోసం చేసారు. నగరిలో తనను గెలిపిస్తే పరిశ్రమలు తెచ్చి యువతకు ఉద్యోగాలు ఇప్పిస్తానని చెప్పారు. మోసం చేసిన వైసీపీ ను వదిలి తెలుగుదేశం లోకి రావాలని, చంద్రబాబు వస్తేనే యువత కు, రాష్ట్రానికి భవిష్యత్ ఉంటుందని తెలిపారు.

వైసీపీ నుండి తెలుగుదేశం లో చేరిన 20 కుటుంబాలు కీళపట్టుకు చెందిన 20 కుటుంబాలు నేడు వైసీపీ నుండి తెలుగుదేశం పార్టీలోకి చేరారు. వీరికి టిడిపి ఇన్చార్జ్ గాలి భాను ప్రకాష్ పార్టీ కండువా వేసి ఆహ్వానించారు. తెలుగుదేశం వస్తేనే అందరి కష్టాలు తీరుతాయని ఆశించి పార్టీలోకి వచ్చిన అందరికి ధన్యవాదాలు తెలిపారు. అందరం కలసికట్టుగా వైసీపీ ప్రభుత్వంను సాగనంపుదాం అని పిలుపునిచ్చారు.

# పెనుగొండలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి



పార్లమెంట్ హిందూపురం నియోజకవర్గ పెనుగొండ రుద్దం మండలం క్లస్టర్ టు 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం' రెడ్డిపల్లి పంచాయతీ గోని మేకల పల్లి గ్రామంలో పెనుగొండ నియోజకవర్గం ఇంచార్జ్ గౌరవ బి.కె పార్థసారథి ఆదేశం మేరకు గ్రామ టీడిపి నాయకులు మార్కెట్ యార్డ్ చైర్మన్ మాజీ డి ఇమామ్, తాలూకా మైనార్టీ సెక్రెటరీ వెంకటరమణ, కే సజ్జల మైలారప్ప, కె ఎస్ బాబయ్య ఎం గోపాల్,చోలే మరి రామకృష్ణ, యూనిట్ ఇంచార్జ్ రెడ్డిపల్లి నాగరాజు ఎస్సీ సెల్ మండల కార్యనిర్వాహక సభ్యుడు టి సంజీవప్ప, మాజీ డీలర్ జి రామంజప్ప, ఏక్ లవ్ ప్రెసిడెంట్ డి బాబు, కె రాంబాబు, కేఎస్ కృష్టప్ప, బెస్త వెంకటేష్, డి వెంకటేష్, కన్వీనర్ అంగడి నాగరాజు, టి కుల్లాయప్ప, శ్రీ క్రిష్టప్ప, సి తిప్పన్నా, కే ముఖేష్, కే గంగమ్మ, కే సుబ్బరత్నమ్మ, ఎల్లమ్మ, సరోజమ్మ, మంగమ్మ, సిద్ధి గంగమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# జాబ్ క్యాలెండర్ విడుదల చేయాలంటూ ధర్నా



ధర్మవరం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంఛార్జి పరిటాల శ్రీరామ్ ఆదేశాల మేరకు ధర్మవరం పట్టణంలో టిఎన్ఎస్ఎఫ్, తెలుగుయువత అధ్వర్యంలో అంబేడ్కర్ విగ్రహం వద్ద నిరుద్యోగులకు, జాబ్ క్యాలెండర్ విడుదల చేయాలని ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. టిఎన్ఎస్ఎఫ్, తెలుగుయువత నాయకులు మాట్లాడుతూ, ప్రతి సంవత్సరం జనవరిలో జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తానన్న ముఖ్యమంత్రి నేడు అధికారంలోకి వచ్చి నిరుద్యోగులతో చెలగాటం ఆడుతున్నారు 5000 రూపాయలకు వాలంటీర్ ఉద్యోగాలతో సరిపెట్టుకొని ఆ వాలంటీర్ లు కూడా వైఎస్సార్సీపీ పార్టీకే పనిచేసే విధంగా పెట్టుకోవడం చాలా సిగ్గుచేటు ప్రతి సంవత్సరం 2,లక్షల 30000 ఉద్యోగాలు భర్తీ చేస్తానని చెప్పి ఈరోజు అబద్దాల ముఖ్యమంత్రిగా మిగిలిపోవడం జరిగింది. రాష్ట్రంలో అనేకమంది నిరుద్యో యువత వారి చదువులు కోర్సులు పూర్తి చేసి రాష్ట్రంలో ఉద్యోగాలు లేక పక్క రాష్ట్రాలకు ఉద్యోగుల కోసం వలస వెళ్లే పరిస్థితి ఆంధ్ర రాష్ట్రంలో ఏర్పడింది. అంతే కాకుండా యువత డ్రగ్స్‌కు బానిసవుతున్నారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా ఆంధ్ర రాష్ట్రంలో గంజాయి ఎక్కువగా సరిపడా జరుగుతుంది యువత గంజాయి మత్తులో పడి చనిపోవడం జరుగుతుంది వెంటనే గంజాయి నిలిపివేయాలని వెంటనే రాష్ట్రంలో ఉన్న ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేయాలని టిఎన్ఎస్ఎఫ్, తెలుగు యువత ఐటిడిపి ఆధ్వర్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రిని కోరుతున్నాము.




తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి ధర్మవరం నియోజకవర్గం ఇన్చార్జి పరిటాల శ్రీరామ్ అన్న ఆదేశాల మేరకు తెలుగు యువత, టీఎన్ఎస్ అధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం జాబ్ క్యాలెండర్ విడుదల చేసి, ఉద్యోగాలు భర్తీ చేయాలని డిమాండ్ చేస్తూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం ముందు ధర్నా చేశారు.

# డ్రగ్స్ వద్దు ఉద్యోగం ముద్దు టిఎన్ఎస్ఎఫ్ నిరసన ర్యాలీ



గుంతకల్లు నియోజకవర్గం ఇంచార్జ్, మాజీ శాసన సభ్యులు ఆర్. జితేంద్ర గౌడ్ ఆదేశాల మేరకు తెలుగుయువత, టిఎన్ఎస్ఎఫ్ వారి ఆధ్వర్యంలో యువనాయకుడు ఆర్. అనిల్ కుమార్ గౌడ్ ముఖ్య అతిథిగా మందు,డ్రగ్స్ వద్దు ఉద్యోగం ముద్దు అంటూ గుంతకల్లు పట్టణం తెలుగుదేశం పార్టీ కార్యాలయం నుండి పొట్టి శ్రీరాములు విగ్రహం ర్యాలీ నిర్వహించి నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా అనిల్ గౌడ్ మాట్లాడుతూ జగన్ అధికారంలోకి వచ్చినప్పుడు నుండి రాష్ట్రంలో మందు డ్రగ్స్ వాడకం విచ్చలవిడిగా ఉంది, యువతకు ఉద్యోగాలు లేక నిరుద్యోగ సమస్య తీవ్రంగా ఉందన్నారు. మళ్ళీ జగన్‌ని సిఎంగా గెలిపిస్తే రాష్ట్ర పరిస్థితి మరో ముప్పై సంవత్సరాలు వెనక్కి వెళ్తుందని కాబట్టి ఈసారి చంద్రబాబుని ముఖ్యమంత్రిగా గెలిపిస్తే నిరుద్యోగ సమస్య తీరుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మధు రాయల్, నందీశ్వర్, వాల్మీకి రాము, తలారి శివ, కురుబ సురేష్, అర్జున్, పునీత్ తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి అక్రమ గుట్కా రవాణాపై బైక్ ర్యాలీ



సత్యవేడు నియోజకవర్గం ఇంచార్జి హెలన్ హేమలత మాజీ ఎమ్మెల్యే హేమలత తిరుపతి జిల్లా సత్యవేడులో గంజాయి అక్రమ గుట్కా రవాణాను అడ్డుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సంధర్భంగా టీడీపీ ఇంచార్జి హెలన్ హేమలత మాట్లాడుతూ గంజాయి వలన యువత జీవితాలు నాశనం అవుతున్నాయని అన్నారు. పట్టణలో నుండి గ్రామలో గంజాయికి బానిసలవుతున్నారని, చదువుకునే చిన్నపిల్లలు కూడా గంజాయి సేవిస్తుండటం భాధకరమన్నారు. ఈ అధికార ప్రభుత్వ హయాంలోనే మత్తు పదార్థాలు, నిషేధిత పదార్థాల విక్రయాలు జోరుగా సాగుతున్నాయన్న ఆమె జగన్ ప్రభుత్వం అక్రమ కార్యకలాపాలను అడ్డుకోవడంలో పూర్తిగా విఫలమైందని పేర్కొన్నారు. యువతలో అవగాహన కల్పించే దిశగా తమ నిరసనను వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రైతులను ఆదుకోవాలంటూ డిమాండ్: కేశవరెడ్డి

శింగనమల నియోజకవర్గం గార్లదిన్నె మండలంలోని కల్లూరు గ్రామంలో నివాసం ఉంటున్న నష్టపోయిన రైతుల్ని పరామర్శించిన మన ద్విసభ్య కమిటీ సభ్యులు ముంటిమడుగు కేశవరెడ్డి, రైతులు ఎదుర్కొంటున్న కష్టాలను చూసి పంట పొలాలను పరిశీలించిన ద్విసభ్య కమిటీ సభ్యులు ముంటి మడుగు కేశవరెడ్డి మాట్లాడుతూ 6నెలల కష్టం ఒక రాత్రి వర్షం నేల పాలు చేసి వర్షం పడుతుంటే అన్ని కుటుంబాలు హాయిగా నిద్రపోతుంటే, ఒక్క రైతు కుటుంబం మాత్రమే నిద్ర పట్టక గుండె దడతో ఉంటారు. అలాంటి కుటుంబాన్ని ఆదుకోవాల్సిన ప్రభుత్వం మొద్దు నిద్రపోతుంది నీట మునిగిన వరి రైతులకు వెంటనే ఆర్థిక సాయం అందజేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్



చేస్తున్న కేశవరెడ్డి. ఈ కార్యక్రమంలో గార్లదిన్నె మండల తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

చైతన్యరథం

# కర్నూలు దుమ్మురేపిన యువగళం పాదయాత్ర

◆ యాత్రను అడ్డుకునేందుకు వైసిపి లాయర్ల విఫలయత్నం

◆ లోకేష్ ను చూసేందుకు రోడ్లవెంట బారులు తీరిన జనం





యువనేత నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర కర్నూలు నగరంలో హోరెత్తింది. యువనేత పాదయాత్రతో నగరంలోని వీధులన్నీ కిక్కిరిసిపోయి, జనసంద్రంగా మారాయి. లోకేష్ ని చూసేందుకు మహిళలు, యువత, వృద్ధులు భారీగా రోడ్లపైకి వచ్చారు. కాలనీల్లో పేరుకుపోయిన సమస్యలను నగరవాసులు లోకేష్ దృష్టికి తెచ్చారు. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే కర్నూలులో తాగునీటి సమస్యను శాశ్వతంగా పరిష్కరిస్తామని, మౌలిక సదుపాయాలు మెరుగుపరుస్తామని హామీ ఇచ్చారు. జిల్లా కోర్టు భవనం ముందు న్యాయవాదులు లోకేష్ ను కలిసి సంఘీభావం



తెలిపారు. టీడిపి ప్రభుత్వం ఏర్పడిన వెంటనే కర్నూలులో హైకోర్టు బెంచ్ ఏర్పాటు చేస్తామని చెప్పడంతో న్యాయవాదులు ధన్యావాదాలు తెలిపారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ...కర్నూలుకు కేటాయించిన జ్యుడిషియల్ అకాడమీ ని జగన్ తరలించారు. హైకోర్టు ఏర్పాటు చేస్తామని నాలుగేళ్లుగా మోసం చేశారు. అమరావతి లోనే హైకోర్టు ఉంటుందని సుప్రీం కోర్టు లో వైసిపి ప్రభుత్వం తెలిపింది. విశాఖ లో



హైకోర్టు అని మంత్రి బుగ్గన చెప్పిన విషయాన్ని గుర్తుచేశారు. జగన్ మాయ మాటలు విని మోసపోయామని న్యాయవాదులు పేర్కొన్నారు. యువనేత లోకేష్ మాట్లాడుతూ... జగన్ లా మాట మార్చి, మడమ తిప్పే బ్యాచ్ మాది కాదు. కర్నూలులోడ హైకోర్టు బెంచ్ ఖచ్చితంగా ఏర్పాటు చేసి తీరుతామని స్పష్టం చేశారు.



యువనేత కర్నూలు పర్యటనలో వినతులు వెల్లువెత్తాయి. ఎస్సీలు, యాదవులు, వీరశైవులు, బిసిలు, నగర ప్రజలు, ఎలక్ట్రికల్ వర్కర్లు తదితరులు యువనేతను కలిసి సమస్యలు చెప్పుకున్నారు.

**యాత్రను అడ్డుకునేందుకు బ్లూ మీడియా పాట్లు!**

యువగళం పాదయాత్ర ను అడ్డుకోవడానికి బ్లూ మీడియా సాక్షి నానా పాట్లు పడుతోంది. 10 మందిని పోగేసి పాదయాత్రలో నిరసన అంటూ హై డ్రామా మొదలెట్టింది. పోలీసులు ప్రేక్షక పాత్ర వహించగా,



యువనేత లోకేష్ వైసిపి లాయర్లకు గట్టిగా కౌంటరించారు. హైకోర్టు తెస్తానంటూ మాటిచ్చి మోసం చేసిన జగన్ ఇంటి ముందు నిరసన తెలపాలని అన్నారు. బుగ్గన బెంగుళూరు వెళ్లి విశాఖ లో హై కోర్టు అన్నారు. సుప్రీం కోర్టులో అమరావతి లోనే హైకోర్టు అని అఫిడవిట్ వేశారని చెప్పారు. వైసిపీ న్యాయవాదులు, సాక్షి, బ్లూ మీడియా నిరసన చెయ్యాల్సింది జగన్ ఇంటి ముందు, నా ముందు కాదని ఘాటుగా బదులిచ్చారు.

**యువనేత ఎదుట వ్యక్తమైన సమస్యలు:**

**చాలీచాలని జీతంతో ఇబ్బంది పడుతున్నాం.**



**-అచ్చెమ్మ, మున్సిపల్ కార్మికురాలు**

మున్సిపాలిటీలో నేను పారిశుధ్య కార్మికురాలిగా పనిచేస్తున్నాను. ఎటువంటి సెలవులేకుండా నెలంతా పనిచేస్తే రూ.7వేలు ఇస్తున్నారు. ఒకరోజు సెలవుపెట్టినా రూ.250 కట్ చేస్తారు. నా భర్త అపార్ట్ మెంట్ వద్ద వాచ్ మెన్ గా పనిచేస్తుండగా, రూ.6వేలు ఇస్తున్నారు. 5గురు పిల్లలు ఉన్నారు. అందరినీ ప్రభుత్వ స్కూళ్లలోనే చదివిస్తున్నారు. ఇంటి అద్దె రూ.2,500 చెల్లిస్తున్నాను. రేషన్ తప్ప ఏమీ రావడంలేదు. చాలీచాలని ఆదాయంతో బతుకుబండి లాగడం కష్టంగా ఉంది.

**పనులు దొరకడమే కష్టంగా ఉంది**

**-కృష్ణయ్య, బేలుదారి కార్మికుడు**

తాండ్రపాడు నుంచి కర్నూలు వచ్చి కూలీ పని చేస్తున్నా. గడియారం హాస్పటల్ సెంటర్ లో నిలబడితే పని ఉన్నరోజున మేస్త్రీలు వచ్చి తీసుకెళతారు. లేనిరోజు ఇంటికి వెళ్లాల్సిందే. వారంలో 4రోజులు మాత్రమే



పనిదొరుకుతుంది. పని దొరకని రోజు ట్యాంకర్లు శుభ్రం చేసే పనికి వెళ్తుంటాను. గతంలో పనిలేని రోజున రూ.5రూపాయలు పెట్టి అన్న క్యాంటీన్ లో ఆకలితీర్చుకునే వాళ్లం. ఇప్పుడు ఇంటివద్ద నుంచే తెచ్చుకుంటున్నాం. మళ్లీ అన్నా క్యాంటీన్ పెడితే మాలాంటి వారికి ఆసరాగా ఉంటుంది.

**అన్యాయంగా ఉద్యోగాల నుంచి పీకేశారు**

**-వరుణ్, సర్వేష్, కర్నూలు**

అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ లో ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు పనిచేసే మమ్మల్ని 2021 ఆగస్టులో ఉద్యోగాల నుంచి తొలగించారు. 2016లో పబ్లిక్, ప్రైవేట్ పార్టనర్ షిప్ విధానంలో మా నియామకాలు జరిగాయి. మరికొందరు 2004 నుండి కూడా ఉద్యోగాలు చేస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా 1,545 మంది, కర్నూల్ జిల్లాలో 160 మందిని తొలగించారు. మీరు ఔట్ సోర్సింగ్ వాళ్లు అందుకే తొలగించాము అని సమాధానం చెప్తున్నారు..కానీ 104 ఉద్యోగులను మాత్రం కొనసాగిస్తున్నారు. కోవిడ్ సమయంలో మారుమూల ప్రాంతాలకు కూడా వెళ్లి సేవలందించాం. మాకు న్యాయం చేయాలి.



# దటీజ్ చంద్రబాబు ..!



(మొదటి పేజీ తరువాయి)

వర్ణించ నలవికాని హృదయవిదారక స్థితిలో రైతాంగం వుంది. ఈ స్థితిలో ప్రధాన ప్రతిపక్ష నాయకుడుగా వున్న తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు ఒక్కరే వారికి ఆశాదీపంగా మారారు. ఉభయగోదావరి జిల్లాల్లో మూడురోజుల పాటు 8 నియోజకవర్గాలలో పర్యటించి రైతుల మధ్యనే వుండి. వారి సాధకబాధకాలు కళ్లారా చూసారు. కష్టాలలో వున్న రైతులను దళారులు పీక్కుతింటున్న తీరుపై చంద్రబాబు అగ్రహొదగ్రులయ్యారు. ప్రభుత్వ యంత్రాంగాన్ని రైతుల పక్షాన గొంతెత్తి ప్రశ్నించారు. చంద్రబాబు ఇచ్చిన భరోసా తో రైతులకు కొండంత ధైర్యం వచ్చింది. ప్రభుత్వం ఇచ్చిన హామీలకు అనుగుణంగా తమను ఆదుకోవాలని డిమాండ్ చేస్తూ పోరుబాట సిద్ధమయ్యారు. ఒక నాయకుడు ప్రజల కోసం పాలకులపై ఏవిధంగా పోరాడాలి అన్న దానికి చంద్రబాబు కార్యాచరణే నిదర్శనం. ఇదంతా నాణేనికి ఒక వైపు మాత్రమే.ఒక పాలకుడు ఏవిధంగా ఉండాలనే దానికి సైతం చంద్రబాబు నిదర్శనం గా నిలిచారు. ప్రకృతి వైపరీత్యాలు. వరదలు సంభవించినప్పుడు ఆఘమేఘాల మీద ప్రభుత్వ యంత్రాంగాన్ని పరుగులు పెట్టించి. ప్రజలకు అండగా వున్న తీరు నేటి పాలకుల్లో మచ్చుకైనా కానరావడం లేదు. ప్రజలను ఆదుకోవడంలో చంద్రబాబు ఆలోచనలు. వాటిని అమలు పరిచే తీరు అన్నీ వినూత్నంగా వుంటాయి. చంద్రబాబు వేగాన్ని అందుకునేందుకు అధికార యంత్రాంగం సైతం నానా ప్రయాస పడాల్సిందే.

**ప్రామాణికం గా తీసుకోవాలి**

ఒక ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు పనితీరు ఏ విధంగా వుంటుంది అంతానికి 1996 లో జరిగిన ఒక సంఘటనను ప్రస్తావించుకోవాలి. 1996 లో కోనసీమ ను పెను తుఫాను చుట్టుముట్టింది. ఎప్పుడూ సుందర మనోహరంగా, సస్యశ్యామలంగా వుండే కోనసీమ ఎండుటాకులా మాడిపోయింది. సముద్రం నుంచి ఎగసి పడిన ఉప్పెన ధాటికి ఊళ్లు, పల్లెలు తుడిచిపెట్టుకు పోయాయి. వేలాది ప్రాణాలు గాలిలో కలిసిపోయాయి. పశుసంపద నిర్జీవంగా మారింది. కోనసీమలో కనుచూపు మేర ఎటుచూసినా నీరే. తూర్పుగోదావరి జిల్లాలో రహదారులపై సైతం భారీ వృక్షాలు నేలకొరిగి రాకపోకలు పూర్తిగా స్తంభించి పోయాయి. ఇదంతా ఒక్క రాత్రిలో చోటుచేసుకున్న విధ్వంసం. కోనసీమకు బాహ్య ప్రపంచంతో సంబంధాలు తెగిపోయాయి. సమాచార వ్యవస్థ సైతం లేకపోవటంతో అసలు అక్కడ ఏం జరుగుతుందో బయటి ప్రపంచానికి తెలియకుండా పోయింది. ఆ సమయంలో చంద్రబాబు రాష్ట్ర ముఖ్యమంత్రిగా వున్నారు. సహజంగా ఈ విధమైన ఘోర విపత్తులు జరులిగినప్పుడు సంబంధిత జిల్లా ఉన్నతాధికారులు ముందుగా అక్కడికి వెళ్లి పరిస్థితిని అంచనా వేసి ప్రభుత్వానికి నివేదిక పంపిస్తారు. ఆ నివేదిక ఆధారంగా ముఖ్యమంత్రి లేదా మంత్రులు ఆ ప్రాంతానికి వెళ్లి ప్రజల్ని పరామర్శించి, వారికి అవసరమైన సహాయ సహకారాలు అందించాల్సిందిగా అధికార యంత్రాంగానికి ఆదేశాలు ఇస్తారు. ఒక్కోసారి ఏరియల్ సర్వే చేసి పరిస్థితి అంచనా వేస్తారు. అయితే కోనసీమ విపత్తు సమయంలో జిల్లా అధికారులు ఎవ్వరికీ ఆ ప్రాంతానికి వెళ్ళే అవకాశం కలగలేదు. రహదారులు అన్నీ నేలకొరిగిన భారీ వృక్షాలతో నిండి వుండటం, కోనసీమ అంతా జలదిగ్బంధంలో వుండటంతో అధికార యంత్రాంగం ఆ ప్రాంతానికి వెళ్ళటం లో నిస్సహాయంగా మారింది.

అయితే క్రింది స్థాయిలో అధికారుల సమాచారం, నివేదికల తో నిమిత్తం లేకుండా ముఖ్యమంత్రిగా వున్న చంద్రబాబు సత్వర నిర్ణయాలు తీసుకున్నారు. హైదరాబాద్ నుంచి కొద్దిమంది ఉన్నతాధికారులను తీసుకొని హెలికాప్టర్ లో నేరుగా కోనసీమలో దిగారు. అంటే జిల్లా అధికారుల కంటే ముందు ఒక రాష్ట్ర ముఖ్యమంత్రి ఆ ప్రాంతానికి వెళ్లారన్న మాట. కోనసీమలో పరిస్థితి పై ఏవిధమైన అందనా లేకుండా నేరుగా హెలికాప్టర్ లో అక్కడకు వెళ్ళటం అంటే సాహసమే చెప్పాలి. అసలు ఆ ప్రాంతంలో హెలికాప్టర్ దిగే పరిస్థితి వుందో లేదో తెలియని స్థితి లో అక్కడకు వెళ్ళటం సాధారణ విషయం కాదు. కానీ కష్టాలలో వున్న ప్రజలను ఆదుకోవాలనే సంకల్పం ముందు చంద్రబాబు అవేమీ ఆలోచించలేదు. ప్రజాశ్రేయస్సు కోరే పాలకులు ఏవిధంగా వ్యవహరించాలి అనేందుకు ఇది ఒక ప్రామాణికం. కోనసీమకు హెలికాప్టర్ లో వెళ్లిన అక్కడి పరిస్తితి తీవ్రతను కళ్లారా చూసారు. వారిని ఆదుకోవాలనే ఎక్కడో హైదరాబాద్ లో సచివాలయంలో కూర్చొని ఉత్తర్వులు ఇస్తే ప్రయోజనం వుండదు అని తెలుసుకున్నారు. వెంటనే అక్కడనుంచి రాజమండ్రీ వెళ్లారు. రాజమండ్రీ లోని సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఎప్పటికప్పుడు మినీ సచివాలయాన్ని ఏర్పాటు చేశారు. సీనియర్ ఐ ఏ ఎస్ అధికారి రమాకాంత రెడ్డి కి ఆ సచివాలయం బాధ్యతలు అప్పగించారు. తాను సైతం అక్కడే కొద్దిరోజులు మకాం వేసి సహాయక చర్యలను పర్యవేక్షించారు. ఆ ఘోర విపత్తు లో చివరి బాధితునికి ప్రభుత్వ పరంగా సహాయం అందే వరకూ రాజమండ్రీ లో మినీ సచివాలయాన్ని కొనసాగించారు. ప్రజలను ఆదుకోవాలన్న తపన, చిత్తశుద్ధి వున్న పాలకులు ఏ విధంగా వ్యవహరిస్తారు అనేందుకు చంద్రబాబు వ్యవహార శైలే ప్రామాణికం అని చెప్పవచ్చు.

# రోశయ్య సేవలు, ఆనవాళ్లతో మ్యూజియం ఏర్పాటు



(మొదటి పేజీ తరువాయి)

ఉండేది టీడీపీనే. చంద్రబాబు, రాజశేఖర్ రెడ్డి మధ్య పెద్దవాదనలు జరిగినప్పుడు రోశయ్య సంధాన కర్తగా ఉండేవారు. రోశయ్య సీఎం అయ్యాక చంద్రబాబుకు సెక్యూరిటీ కల్పించారు. రోశయ్య చనిపోవడంతో ఆర్యవైశ్యుల్లో పెద్దదిక్కు లేకుండా పోయిందని లోకేష్ ఆవేదన వ్యక్తం చేశారు. ఆర్యవైశ్యుల్లో పేదరికం ఉందని చెప్పగానే చంద్రబాబు రూ.30 కోట్లతో కార్పొరేషన్ ను ఏర్పాటు చేశారు. కానీ ప్రభుత్వం మారాక కార్పొరేషన్ ను నిర్వీర్యం చేశారు. టీడీపీ వచ్చాక దామాషా ప్రకారం నిధులు కేటాయించి ఖర్చు చేస్తాం. పేదరికానికి కులం, మతం ఉండదు అని లోకేష్ స్పష్టం చేశారు. కొన్ని కులాలతో పాటు ఆర్యవైశ్యులకు వైసీపీ పాలనలో ప్రాధాన్యత లేకుండా పోయింది. ఆ కులాల పట్ల వైసీపీకి ఎంత చిన్నచూపు ఉందో అర్థం చేసుకోవాలి. నాలుగేళ్ల వైసీపీ పాలనలో ఎవర్ని కదిలించినా బాధితులుగా ఉన్నారు. పోలీసులు కూడా బయటకు వచ్చి మేము కూడా ఈ ప్రభుత్వంలో బాధితులమే అని వాపోతున్నారు. పక్కరాష్ట్రాల అభివృద్ధిని చూసి అసూయ పడాల్సి వస్తోందన్నారు. సమర్థవంతమైన పాలన లేక రాష్ట్రం వెనకబడుతోంది. అందరిలో చైతన్యం రావాలి. ఒక్కరిపై కేసు పెడతారు. వెయ్యి మందిపై పెడతారా.? కర్నూలు ఎందులో తక్కువ. అభివృద్ధికి అన్ని అర్హతలున్నాయి. ఏపీ బ్రాండ్ దెబ్బతింది. అమర్ రాజా ఎక్కువ పన్ను చెల్లిస్తుంది. అలాంటి కంపెనీని తెలంగాణకు తరిమారు అని లోకేష్ చెప్పారు. ఇప్పుడు ఈ కామర్స్ వచ్చింది. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానం కల్పించాలి. బోర్డ్ ట్యాక్స్ లు రద్దు చేయాలి. విద్యుత్ బిల్లు, వంటి ట్యాక్స్ తగ్గించాలి. టీడీపీ వచ్చాక పన్నుల ప్రక్షాళన చేస్తామని లోకేష్ వెల్లడించారు. కర్నూలులో 1000 మెగావాట్లతో సోలార్ విద్యుత్ ప్లాంట్ ఏర్పాటు చేశాం. నాలుగేళ్లుగా సోలార్ ప్లాంట్ పై ఈ ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందన్నారు. కార్పొరేషన్ ఏర్పాటు నేను చూసుకుంటా. అధికారంలోకి వచ్చాక జీఎస్టీ పోర్టల్ సమస్య కూడా పరిష్కరిస్తామని చెప్పారు. ప్రభుత్వం పెద్దన్న పాత్ర పోషించి. షాపుల ఏర్పాటుకు అవసరమైన ఖర్చు తగ్గించాలి. చెత్తపన్ను కట్టకపోతే చెత్త తెచ్చి షాపు ముందు పోస్తున్నారు. కాస్ట్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ తగ్గించాలి. అని అభిప్రాయపడ్డారు. ఆర్యవైశ్యులను రాజ్యసభకు పంపింది టీడీపీనే. శిద్ధా రాఘవరావుకు ఒంగోలు ఎంపీ సీటు ఇచ్చాం. 2014 నుండి 2019 వరకు మంత్రిగా ఉన్నారు. అంతకు ముందు ఎమ్మెల్సీగా అవకాశం ఇచ్చాం. తప్పకుండా వైశ్యులను రాజకీయంగా పైకి తీసుకొచ్చే బాద్యత తీసుకుంటాం అని చెప్పారు. ఇద్దరు ఎంపీలు, 14 ఎమ్మెల్యేలను గెలిపించండి కర్నూలును మేము అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. ఆర్యవైశ్య మహాసభ ఏర్పాటు చేసింది టీడీపీనే. కానీ ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక న్యూట్రల్ గా ఉన్నవాటిల్లోకి రాజకీయాలు తెచ్చారు. అధికారంలోకి వచ్చాక ప్రక్షాళన చేస్తాం..మీ సమక్షంలో మార్పులు జరగాలి. వాటికి మేము సహకరిస్తాం. విదేశాలకు వెళ్లి చదవాలన్న ఆశ చాలా మందిలో ఉంది. ఏపీకి మంచి వనరులు ఉన్నాయి. హైదరాబాద్, బెంగళూరు, చెన్నైలోనూ ఆంధ్రులు ఉన్నారు. వారికి మంచి అవకాశాలు కల్పిస్తే సొంత రాష్ట్రానికి వచ్చి పనులు చేసుకుంటారు. ఆర్థికంగా వెనకబడిన ఓసీలకు కేంద్రం 10 రిజర్వేషన్ అమలు చేసింది. కానీ ఈ ప్రభుత్వం అమలు చేయలేదు..మేము వచ్చాక అమలు చేస్తామని వెల్లడించారు. టీడీపీ అధికారంలోకి ఉన్నప్పుడు ఎప్పుడైనా ఆర్యవైశ్యులపై దాడులు జరిగాయా? కానీ వైసీపీ నేతలు మాత్రం వారి పార్టీకి చెందిన సుబ్బారావు గుప్తాపై దాడి చేసి గంజాయి కేసు పెట్టారు. యర్రగొండపాలెంలో ఆదినారాయణ అనే వ్యక్తిని చంపారు. తెనాలిలో కార్పొరేటర్ ను కొట్టారు. వైశ్యులపై ఈ ప్రభుత్వంలో ఎక్కువగా దాడులు జరుగుతున్నాయి. దాడులకు పాల్పడిన వారిని చంద్రబాబు వదిలిపెట్టరు. రౌడీషీటర్లనందరినీ జైల్లో పెడతాం. దాడులు చేసిన వారిని కఠినంగా శిక్షిస్తాం. వైశ్యులకి రక్షణ కల్పిస్తామని నారా లోకేష్ హామీ ఇచ్చారు.

# త్రాగునీరు, డ్రెయినేజి, విద్యుత్ సమస్యలకు పరిష్కారం

## నారా లోకేష్ వెల్లడి

టిడిపి అధికారంలోకి వచ్చాక కర్నూలు 50వ డివిజన్ లో తాగునీరు, డ్రైనేజి, విద్యుత్ వంటి సమస్యలను పరిష్కరిస్తామని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ హామీ ఇచ్చారు. యువగళం పాదయాత్రలో భాగంగా సోమవారం కర్నూలు కర్నూలు 50వ డివిజన్ టిడ్కో బాధితులు యువనేత లోకేష్ ను కలిసి వినతిపత్రం సమర్పించారు. మా డివిజన్ లో 1200మంది గత ప్రభుత్వంలో టిడ్కో ఇళ్లకోసం రూ.లక్ష చొప్పున చెల్లించాం. ఇంతవరకు ఇళ్లను పూర్తిచేసి ఇవ్వలేదు. వార్డుల్లో మంచినీరు సరిగా రావడంలేదు. నీటి సమస్య ఇబ్బందిగా ఉంది. బిసి కార్పొరేషన్ లో లోన్లు తీసుకున్న 18మంది రజకులు లోన్లు క్లియర్ చేస్తామని



చెప్పినా పట్టించుకోవడం లేదు. 50వవార్డులో పార్కు లైబ్రరీ ఏర్పాటుచేయాలి. మా వార్డులో విద్యుత్ స్తంభాలు, విద్యుత్, డ్రైనేజి సమస్యలు ఉన్నాయి. మా సమస్యల పరిష్కారానికి చొరవచూపండి అని వారు విజ్ఞప్తి చేశారు. వారి సమస్యలపై నారా లోకేష్ సానుకూలంగా స్పందించారు. టిడిపి ప్రభుత్వ హయాంలో 90శాతానికి పైగా పూర్తిచేసిన టిడ్కో ఇళ్లను మిగిలిన పనులు పూర్తిచేసి ఇవ్వకుండా సైకో ప్రభుత్వం ఇబ్బంది పెడుతోంది. పట్టణాలు, నగరాల్లో పన్నుల బాదుడుపై ఉన్న శ్రద్ధ, ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించడంపై లేదు.

50వ డివిజన్ లో ఖాళీస్థలాన్ని గుర్తించి పార్కు లైబ్రరీ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని లోకేష్ వారికి హామీ ఇచ్చారు.

## దామాషా ప్రకారం ఎస్సీ ఉపకులాలకు సంక్షేమఫలాలు

### నారా లోకేష్ వెల్లడి



టిడిపి అధికారంలోకి రాగానే దామాషా ప్రకారం ఎస్సీ ఉప కులాలకు సంక్షేమ ఫలాలు అందిస్తామని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ వెల్లడించారు. యువగళం పాదయాత్రలో భాగంగా సోమవారం మహాజన సోషల్ సమైక్యతా సంఘం ప్రతినిధులు  లోకేష్ ను కలిసి వారి సమస్యలు వివరించారు. ఎస్సీ వర్గీకరణ అమలుచేసి, మాదిగలకు న్యాయం చేయాలి. గత ప్రభుత్వంలో అమలుచేసిన రైతులకు భూమి కొనుగోలు పథకం, బోర్లు, ఉచిత విద్యుత్, ఎన్ఎస్ఎఫ్ డిసి బ్యాంకు లికేజి పునరుద్ధరించాలి. ప్రస్తుత ప్రభుత్వం 1998 డిఎస్సీ టీచర్ పోస్టుల భర్తీలో రోస్టర్ పాయింట్ అమలుచేయలేదు. దీంతో ఎస్సీ, ఎస్టీలకు తీవ్ర అన్యాయం జరిగింది. కర్నూలు 23వవార్డు శ్రీరామ్ నగర్ సుద్దవంక వరద నీరు కాలనీలోకి ప్రవహిస్తోంది. ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనారిటీలు ఈ కాలనీలో అత్యధికంగా ఉన్నందున ఫ్లడ్ వాల్ నిర్మించాలి అని వారు విజ్ఞప్తి చేశారు. వారి సమస్యలపై నారా లోకేష్ సానుకూలంగా స్పందించారు. గత ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీలకు అమలుచేసిన 27సంక్షేమ పథకాలను రద్దుచేసిన దళిత ద్రోహి జగన్ రెడ్డి. ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు రూ.33,504 కోట్లను జగన్ దారి మళ్లించారు. టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే గత ప్రభుత్వంలో అమలుచేసిన సంక్షేమ పథకాలన్నింటినీ పునరుద్ధరిస్తాం. సుద్దవంక వద్ద రక్షణగోడ నిర్మించి శ్రీరామ్ నగర్ కాలనీవాసులకు ముంపు బారినుంచి విముక్తి కల్పిస్తామని లోకేష్ వారికి హామీ ఇచ్చారు.

## స్థానికంగానే ఉపాధికి చర్యలు

### కూలీలకు నారా లోకేష్ హామీ

టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే స్థానికంగా పనులు దొరికేలా చేస్తామని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ హామీ ఇచ్చారు. యువగళం పాదయాత్రలో భాగంగా సోమవారం కర్నూలు గడియారం హాస్పటల్ సెంటర్ లో ఆటో కూలీలతో నారా లోకేష్ మాట్లాడారు. ఈ సందర్భంగా కర్నూలు శివారు ప్రాంతాలు అయిన గిందిపర్ల, తాండ్రపాడు, దొడ్డిపాడు, సుందరయ్య నగర్ కి చెందిన కూలీలు నారా లోకేష్ తో వారి సమస్యలు విన్నవించారు. ప్రతి రోజు భవన నిర్మాణ పనుల కోసం 20 కిలోమీటర్లు ప్రయాణం చేసి కర్నూలు కి వస్తున్నాం. ప్రతి రోజూ రూ.100 ఖర్చు వస్తుంది. వారంలో 3 రోజులు పని దొరకడమే కష్టం గా మారింది.పని దొరికితే రూ.600 కూలీ వస్తుంది లేక పోతే మధ్యాహ్నం 12 వరకూ చూసి తెచ్చుకున్న భోజనం ఇక్కడే చేసి ఇంటికి వెళ్ళిపోతాం అంటూ తాము పడుతున్న బాధలు లోకేష్ కి చెప్పుకున్న కూలీలు. స్థానికంగా పనులు లేక ఇంత దూరం రావాల్సి వస్తుంది. పిల్లల్ని ఇళ్లలో వదిలి పనులకు వస్తున్నాం అంటూ బాధపడిన కూలీలు. తాము తెచ్చుకున్న భోజనం బాక్సులు కూలీలు లోకేష్ కి చూపించారు. వారి సమస్యలపై నారా లోకేష్ సానుకూలంగా స్పందించారు. ఆయా గ్రామాలకు అవసరమైన బ్రిడ్జి ఏర్పాటు చేస్తామని వారికి లోకేష్ హామీ ఇచ్చారు.

## రేషన్ సరఫరా విధానం సమీక్షిస్తాం

### నారా లోకేష్ వెల్లడి



టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రస్తుత రేషన్ సరఫరా విధానాన్ని సమీక్షిస్తామని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ వెల్లడించారు. యువగళం పాదయాత్ర సందర్భంగా సోమవారం కర్నూలు బండిమిట్ట వాసులు లోకేష్ ను కలిసి వారి సమస్యలపై విన్నవించారు. మా ప్రాంతంలో కరెంటు స్తంభాల వైర్లు అస్తవ్యస్తంగా ఉన్నాయి. డ్రైనేజి, వాటర్ పైపులు కలిసి ఉండటంతో తాగునీరు కలుషితమవుతోంది. మున్సిపల్ అధికారులకు చెప్పినా పట్టించుకోవడం లేదు. రేషన్ బళ్ల కోసం గంటలతరబడి ఎదురుచూడాల్సి వస్తోంది. డీలర్ల వద్ద రేషన్ ఇచ్చే విధానాన్ని పునరుద్ధరించాలి.పెట్రోలు, గ్యాస్ ధరలు తగ్గించాలి. తమ ప్రాంతంలో చాలామందికి పింఛన్లు తీసేశారు. అర్హులందరికీ ఇచ్చేలా చర్యలు తీసుకోవాలి. అర్హులందరికీ టిడ్కో ఇళ్లు ఇవ్వాలి. నిరుద్యోగులకు ఉద్యోగావకాశాలు కల్పించాలి అని వారు విజ్ఞప్తి చేశారు. వారి సమస్యలపై నారా లోకేష్ సానుకూలంగా స్పందించారు. జగన్ ప్రభుత్వం పన్నులు పెంచడంలో చూపిన చొరవ సౌకర్యాల కల్పనలో చూపడం లేదు. కమీషన్ల కోసం రేషన్ బళ్లను కొనుగోలు చేసి జనానికి చుక్కలు చూపిస్తున్నారు. పెట్రోలు, డీజిల్ ధరలను తగ్గించి, ధరలను అదుపులోకి తెస్తాం. అర్హులైన వారందరికీ పెన్షన్లు, ఇళ్లు మంజూరు చేస్తామని లోకేష్ వారికి హామీ ఇచ్చారు.

## ఓబీసీ లో చేర్చే అంశాన్ని పరిశీలిస్తాం

### వీరశైవులకు నారా లోకేష్ హామీ

టిడిపి అధికారంలోకి రానే వీరశైవులను ఓబిసి జాబితాలో చేర్చే అంశాన్ని సానుకూలంగా పరిశీలిస్తామని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ హామీ ఇచ్చారు. యువగళం పాదయాత్రలో భాగంగా సోమవారం కర్నూలు వీరశైవ ఐక్యవేదిక ప్రతినిధులు యువనేత లోకేష్ ను కలిసి వినతిపత్రం సమర్పించారు. వీరశైవులకు అర్చకత్వం, పాలకమండళ్లలో సముచిత స్థానం కల్పించాలి.

ఉమ్మడి కర్నూలు, అనంతపురం జిల్లాల్లో మా సామాజికవర్గీయులు అత్యధికంగా ఉన్నందున చట్టసభల్లో అవకాశం కల్పించాలి. వీరశైవ లింగాయత్ ల ఓబిసిల్లో చేర్చేలా కేంద్రంపై వత్తిడి తేవాలి. ప్రస్తుత ప్రభుత్వం వీరశైవ లింగాయత్ కార్పొరేషన్ ఏర్పాటుచేసినా ఎటువంటి నిధులు కేటాయించలేదు. మా కార్పొరేషన్ కు నిధులు కేటాయించాలని వారు విజ్ఞప్తి చేశారు. వారి సమస్యలపై నారా లోకేష్ సానుకూలంగా స్పందించారు. రాష్ట్రంలో కనీసం కుర్చీలు కూడా లేకుండా కార్పొరేషన్లు ఏర్పాటుచేసి వివిధ సామాజికవర్గాలను దారుణంగా మోసగించింది. వీరశైవ లింగాయత్ కార్పొరేషన్ కు దామాషా పద్ధతిన నిధులు కేటాయిస్తాం. శివాలయాల్లో వీరశైవ అర్చకులకు అవకాశాం కల్పిస్తామని వారికి లోకేష్ హామీ ఇచ్చారు.



# చట్టసభల్లో బీసీలకు ప్రాతినిధ్యం పెంపునకు చర్యలు

## నారా లోకేష్ హామీ

రాబోయేరోజుల్లో బిసిలకు చట్టసభల్లో ప్రాతినిధ్యం పెంచేలా చర్యలు తీసుకుంటామని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ వెల్లడించారు. యువగళం పాదయాత్ర సందర్భంగా సోమవారం ఉమ్మడి కర్నూలు జిల్లా బిసి సంఘ ప్రతినిధులు యువనేత నారా లోకేష్ ను కలిసి వినతిపత్రం సమర్పించారు .పార్లమెంటులో బిల్లు పెట్టి చట్టసభల్లో బిసిలకు 50శాతం సీట్లు కేటాయించాలి. బిసిలకు కేంద్రంలో ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటుచేసేలా వత్తిడితేవాలి. బిసి ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు అమలుచేయాలి. ఇప్పటివరకు అసెంబ్లీ, పార్లమెంటు గడప తొక్కని బిసి కులాలకు ఆంగ్లో ఇండియన్ ప్రతినిధుల మాదిరిగా నామినేట్ చేయాలి. బిసిల సామాజికరక్షణకు ప్రత్యేక చట్టాన్ని తీసుకురావాలి. కేంద్ర, రాష్ట్రాల్లో బిసిల జనాభా ప్రాతిపదికన విద్య, ఉద్యోగాల్లో 56శాతం రిజర్వేషన్ కల్పించాలి. ఎస్సీ, ఎస్టీ, బిసిలకు ప్రైవేటు రంగంలో రిజర్వేషన్ కల్పించాలి.



జాతీయస్థాయిలో బిసిల అభివృద్ధికి రూ.లక్షకోట్లతో సబ్ ప్లాన్ ఏర్పాటుచేయాలి. పాతపద్ధతిలో పోస్టు మెట్రిక్ స్కాలర్ షిప్, ఫీజు రీఎంబర్స్ మెంట్ విధానాన్ని అమలుచేయాలి. జాతీయ బిసి ఫైనాన్స్ కార్పొరేషన్ రుణాలకు విధించిన షరతులను ఎత్తివేయాలి. పంచాయితీరాజ్ సంస్థల్లో రిజర్వేషన్ ను 50శాతానికి పెంచి, చట్టబద్ధత కల్పించాలి అని వారు విజ్ఞప్తి చేశారు. వారి సమస్యలపై నారా లోకేష్ సానుకూలంగా స్పందించారు. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన గత నాలుగేళ్లలో రూ.75,760 కోట్ల సబ్ ప్లాన్ నిధులను దారమళ్లించిన బిసిద్రోహి జగన్మోహన్ రెడ్డి. వైసిపి అధికారంలోకి వచ్చాక గత ప్రభుత్వంలో అమలుచేసిన 100 సంక్షేమ పథకాలను రద్దుచేశారు. గతంలో ఎన్నడూలేని విధంగా బిసిలపై అణచివేత చర్యలకు పాల్పడుతున్నారు. వైసిపి అధికారంలోకి వచ్చాక బిసిలపై 26వేల తప్పుడు కేసులు నమోదు చేసి వేధించారు. టిడిపి అధికారంలోకి వచ్చాక బిసిల రక్షణకు ప్రత్యేక చట్టం తెస్తాం. గత ప్రభుత్వం అమలుచేసిన సంక్షేమ పథకాలన్నీ పునరుద్ధరిస్తాం. బిసిలకు చట్టసభల్లో అత్యధిక ప్రాధాన్యత నిచ్చిన పార్టీ తెలుగుదేశం. గతంలో ఉప ముఖ్యమంత్రి పదవితోపాటు ఆర్థికమంత్రి వంటి కీలకపదవులను బిసిలకు కేటాయించాం. బిసిల సంక్షేమం కోసం పాటుపడే చంద్రన్నను ముఖ్యమంత్రి చేసేందుకు మీవంతు సహకారం అందించండి అని లోకేష్ విజ్ఞప్తి చేశారు.

## మునిసిపాలిటీలు, కార్పొరేషన్‌లలో మౌలిక సదుపాయాలు

### నారా లోకేష్ హామీ

టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే మున్సిపాలిటీలు, కార్పొరేషన్లలోని మౌలిక సదుపాయాలను మెరుగుపరుస్తామని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ వెల్లడించారు. యువగళం పాదయాత్ర సందర్భంగా సోమవారం కర్నూలు 13వవార్డు బంగారుపేట వాసులు యువనేత లోకేష్ ను కలిసి తాము ఎదుర్కొంటున్న సమస్యలపై వినతిపత్రం సమర్పించారు. కర్నూలు 13వవార్డు ఆర్టీసి బస్టాండు, రైల్వేస్టేషన్ లకు కూతవేటు దూరంలో ఉంది. వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మా కాలనీ అభివృద్ధికి ఎటువంటి చర్యలు చేపట్టలేదు. మా వార్డులో అత్యధికంగా నివసిస్తున్న నీలిషికారి తెగవారికి ఎటువంటి సంక్షేమ పథకాలు అందడం లేదు. ఇతర రాష్ట్రాల్లో మాదిరిగా నీలిషికారి తెగవారిని ఎస్టీ జాబితాలో చేర్చాలి. నీలిషికారి తెగవారికి ఉపాధి కల్పించేలా చర్యలు తీసుకోవాలి. 13వవార్డులో డ్రైనేజి సమస్య అధికంగా ఉంది. వర్షం వస్తే వీధులు మోకాటిలోతు నీటితో నిండిపోతున్నాయి. మీరు అధికారంలోకి వచ్చాక మా వార్డు సమస్యలు పరిష్కరించండని వారు విజ్ఞప్తి చేశారు. వారి సమస్యలపై నారా లోకేష్ సానుకూలంగా స్పందించారు. వైసిపి నాయకులకు దోచుకోవడంపై ఉన్న శ్రద్ధ అభివృద్ధిపై లేదు. రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పట్టణాల్లో పేదలు నివసించే బస్తీలను మురికికూపాలుగా మార్చేసింది. పేదలు నివసించే ప్రాంతాల్లో కనీసం తాగునీరు, డ్రైనేజి వంటి సౌకర్యాలను కల్పించడం లేదు. నీలిషికారి తెగవారి ఉపాధికి చర్యలు తీసుతీసుకుంటామని లోకేష్ హామీ ఇచ్చారు.

## వడ్డెర్ల సామాజిక, ఆర్థికాభివృద్ధికి చర్యలు

### నారా లోకేష్ వెల్లడి

టీడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే వడ్డెర్లకు సామాజిక, ఆర్థికాభివృద్ధికి చర్యలు తీసుకుంటామని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ హామీ ఇచ్చారు. యువగళం పాదయాత్రలో భాగంగా సోమవారం కర్నూలు దర్వేష్ ఖాద్రి దర్గా వద్ద వడ్డెర సామాజిక వర్గీయులు యువనేత లోకేష్ ను కలిసి వినతిపత్రం సమర్పించారు. రాష్ట్రంలో 35లక్షలమంది వడ్డెర కులస్తులం ఉన్నాం. తీవ్ర పేదరికంలో ఉన్న మమ్మల్ని ఎస్టీ జాబితాలో చేర్చాలి. కొండ ప్రాంతాల్లో క్వారీ పనిచేసే వడ్డెర్లు ప్రమాదంలో మరణిస్తే రూ.10లక్షల బీమా కల్పించాలి. వడ్డెర్లకు కటింగ్ మిషన్లు, జెసిబి, టిప్పర్లు, ట్రాక్టర్లు సబ్సిడీపై అందించాలి. బేలుదారి, మట్టిపనిచేసే వడ్డెర్లకు బీమా సౌకర్యం కల్పించాలి. వడ్డెర కులస్తులకు బ్యాంకు లింకేజి ద్వారా కాకుండా బిసి కార్పొరేషన్ ద్వారా రుణాలు ఇప్పించాలి అని వారు విజ్ఞప్తి చేశారు. వారి సమస్యలపై నారా లోకేష్ సానుకూలంగా స్పందించారు. వడ్డెర్లకు గతంలో ప్రభుత్వం కేటాయించిన క్వారీలను వైసిపి నేతలు లాక్కుని తీవ్ర అన్యాయం చేశారు. అధికారంలోకి వచ్చిన వెంటనే వైసిపి నేతలు ఆక్రమించిన క్వారీలను వడ్డెర్లకు అప్పగిస్తాం. వడ్డెర్లకు యంత్రపరికరాలు, పనిముట్ల కొనుగోలుకు కార్పొరేషన్ ద్వారా సబ్సిడీ రుణాలు అందజేస్తాం. ప్రమాదంలో మృతిచెందిన వడ్డెర సోదరులకు చంద్రన్న బీమాను వర్తింపజేస్తామని లోకేష్ హామీ ఇచ్చారు.

## విద్యతో వికాసం..వైద్యంతో ఆరోగ్యం అందరికీ అందించిందే తెలుగుదేశం

తెలుగుదేశం ప్రభుత్వం అందించిన విదేశీ విద్య అవకాశాలు వేలకుటుంబాల్లో వెలుగులు నింపాయి. వైద్యానికి సీఎంఆర్ఎఫ్ ద్వారా అందించిన సాయంతో వేలాది ప్రాణాలు నిలిచాయి. టిడిపి ప్రభుత్వ హయాంలో ప్రయోజనం పొందిన వారు, పాద యాత్రగా తమ ప్రాంతానికి వచ్చిన తెలుగుదేశం తేజం యువనేత నారా లోకేష్‌ని కలిసి టిడిపి చేసిన మేలు మరవలేమని చెబుతున్నారు. విదేశీ విద్య పథకం కింద సాయం అందుకుని జర్మనీలో చదువుకున్న తనయుడు అక్కడే ఉన్నతోద్యోగంలో సెటిలయ్యాడని, మా కుటుంబం సంతోషంగా ఉండటానికి తెలుగుదేశం ప్రభుత్వమే కారణమని బాలగంగాధర్ తిలక్ పేర్కొన్నారు. లోకేష్‌కి స్వీట్లు అందజేసి థ్యాంక్స్ చెప్పారు. పాపకి వైద్యచికిత్సల కోసం సీఎంఆర్ఎఫ్ కింద రూ.10 లక్షలు మంజూరు చేసిన చంద్రబాబు తన కంటిదీపాన్ని కాపాడారని ఓ తల్లి లోకేష్‌ని కలిసి కృతజ్ఞతలు తెలియజేసింది.

## కర్నూలులో హైకోర్టు బెంచ్

### నారా లోకేష్ హామీ

టిడిపి అధికారంలోకి రాగానే కర్నూలు లో హై కోర్టు బెంచ్ ఖచ్చితంగా ఏర్పాటు చేసి తీరుతామని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ వెల్లడించారు. తాము జగన్ లా మాట తప్పి, మడమ తిప్పమని చెప్పారు. యువగళం పాదయాత్ర సందర్భంగా సోమవారం కర్నూలు జిల్లా కోర్టు భవనం ముందు జిల్లా న్యాయవాదులు లోకేష్ ను కలిసి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా వారు లోకేష్ తో మాట్లాడుతూ కర్నూలుకు కేటాయించిన జ్యూడిషియల్ అకాడమీని జగన్ తరలించారు. హై కోర్టు ఏర్పాటు చేస్తామని నాలుగేళ్లుగా మోసం చేశారు. అమరావతి లోనే హైకోర్టు ఉంటుందని సుప్రీంకోర్టులో వైసిపి ప్రభుత్వం తెలిపింది. విశాఖలో హైకోర్టు అని మంత్రి బుగ్గన చెప్పారు. జగన్ మాయమాటలు విని మోసపోయామని ఆవేదన వ్యక్తం చేశారు.



## వృత్తి పనివారందరికి ఉపాధి

టిడిపి అధికారంలోకి వచ్చాక పెద్దఎత్తున నిర్మాణాలు చేపట్టి వృత్తిపని వారందరికీ చేతినిండా పని కల్పిస్తామని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ వెల్లడించారు. యువగళం పాదయాత్ర సందర్భంగా కర్నూలు కొండారెడ్డి బురుజు వద్ద ఆంధ్రప్రదేశ్ ప్రైవేట్ ఎలక్ట్రికల్ వర్కర్స్ అసోసియేషన్ ప్రతినిధులు యువనేత లోకేష్ ను కలిసి వినతిపత్రం సమర్పించారు. ఏపిలో 5లక్షలమంది ప్రైవేటు ఎలక్ట్రికల్ వర్కర్లు ఉన్నారు. ఎలక్ట్రికల్ వర్కర్లకు సంవత్సరానికి ఆరునెలల మాత్రమే పని దొరుకుతోంది. అత్యంత ప్రమాదకరమైన ఈ వృత్తిలోకి రావడానికి కొత్తవారు మొగ్గుచూపడం లేదు. ప్రభుత్వం నుంచి ఎటువంటి సంక్షేమ కార్యక్రమాలు, వృత్తిభద్రత లేకపోవడంతో ఇతర వృత్తుల్లోకి వెళున్నారు. ప్రైవేట్ ఎలక్ట్రికల్ వర్కర్లకు ప్రభుత్వం నుంచి సబ్సిడీ రుణాలు ఇచ్చి ఆదుకోవాలి. ప్రమాదాల్లో చనిపోయిన వారికి రూ.10లక్షల బీమా సౌకర్యం కల్పించాలి అని వారు విజ్ఞప్తి చేశారు. వారి సమస్యలపై నారా లోకేష్ సానుకూలంగా స్పందించారు. రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక వృత్తిపని చేసేవారు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇసుక అందుబాటులో లేకపోవడంతో నిర్మాణపనులు ఆగిపోవడంతో ఎలక్ట్రికల్ వర్కర్లు ఉపాధి కోల్పోయారు. ఎలక్ట్రికల్ వర్కర్లకు చంద్రన్న బీమా పథకాన్ని వర్తింపజేస్తాం. ఎలక్ట్రికల్ వర్కర్లకు సబ్సిడీపై పరికరాలు అందజేస్తామని లోకేష్ హామీ ఇచ్చారు.

చైతన్యరథం

# సిట్ ఏర్పాటు చేసి ఆక్రమిత భూములు స్వాధీనం చేసుకుంటాం

## నారా లోకేష్ వెల్లడి

టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే సిట్ ఏర్పాటుచేసి హఫీజ్ ఖాన్ ఆక్రమించిన భూములను సొంతదారులకు అప్పగిస్తామని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ వెల్లడించారు. యువగళం పాదయాత్రలో భాగంగా సోమవారం కర్నూలు కాళికామాత గుడి వద్ద నగర ప్రముఖులు యువనేత లోకేష్ ను కలిసి సమస్యలను విన్నవించారు. కర్నూలు నగరంలో ఇదివరకెన్నడూ లేనివిధంగా పన్నులు పెంచారు. దీంతో కర్నూలులో సామాన్యుడు బతకాలంటే కష్టతరంగా మారింది. పట్టణంలో ఇంటిపన్నులు 15 శాతం పెంచారు. ట్యాక్సులు పెంచడం తప్ప గత నాలుగేళ్లలో ఒక్క అభివృద్ధి కార్యక్రమం కూడా చేపట్టలేదు. వర్షం వస్తే కర్నూలు నగర వీధులు తటాకాలను తలపిస్తున్నాయి. డ్రైన్లలో మురుగునీరంతా రోడ్డుపైనే ప్రవహిస్తోంది. కర్నూలు నగరప్రజల సంక్షేమాన్ని ఎమ్మెల్యే హఫీజ్ ఖాన్ గాలికొదిలేశారు. మీరు వస్తున్నారని తెలిసి హడావిడిగా రూ.3.50 కోట్ల



అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. టిడిపి అధికారంలోకి వచ్చాక కర్నూలులో మౌలిక సదుపాయాలు మెరుగుపర్చండి అని వారు విజ్ఞప్తి చేశారు. వారి సమస్యలపై నారా లోకేష్ సానుకూలంగా స్పందించారు. స్థానిక ఎమ్మెల్యే హఫీజ్ ఖాన్ కు కబ్జాలపై ఉన్న శ్రద్ధ నగరాభివృద్ధిపై లేదు. లోకేష్ వచ్చే వరకూ ఇక్కడ ఇన్ని సమస్యలు ఉన్నాయని ఆయనకు తెలియకపోవడం విచారకరం. భూముల కబ్జా చేసే పనిలో బిజీగా ఉండి ఎమ్మెల్యే గారు ప్రజల్ని గాలికొదిలేశారు. కర్నూలు నగరం బుధవారపేట లోని సర్వే నంబర్ 209/1 పరిధిలో 1.50 ఎకరాల సుల్తానియా మసీద్ వక్ఫ్ భూమిని ఎమ్మెల్యే హఫీజ్ ఖాన్ కబ్జా చేసారు. దిన్నెదేవరపాడు గ్రామంలో సర్వే నెంబర్.19 లో దాదాపు 600 కోట్ల విలువ గల కొట్టాల మసీదు ఆస్థి (వక్ఫ్ బోర్డు) 59.19 ఎకరాలు వెంచర్లు వేసి అమ్ముకున్నారు. ఓల్డ్ బస్టాండ్ సమీపంలో అజంతా హొటల్ వద్ద ఉన్న భూమిని యజమానులను బెదిరించి ఎమ్మెల్యే కొట్టేశారు. సెయింట్ జోసెఫ్ జూనియర్ కాలేజ్ ఎదురుగా ఉన్న సర్వే నెంబర్.62 సుమారు 10 కోట్లు విలువ గల 5.36 ఎకరాల భూమిని ఎమ్మెల్యే అనుచరులు కబ్జా చేశారు. వందిపాడులోని సర్వే నెంబర్: 7ఎ/22-12 ఎమ్మెల్యే హఫీజ్ ఖాన్ 12 ఎకరాల భూమిని ఆక్రమించుకున్నాడు అని ఆరోపించారు.

# పెట్రోలు, డీజీలు, నిత్యవసరాల ధరలు తగ్గిస్తాం

## నారా లోకేష్ వెల్లడి

టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే పెట్రోలు, డీజిల్, నిత్యవసరాల ధరలను తగ్గిస్తామని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ హామీ ఇచ్చారు. యువగళం పాదయాత్ర సందర్భంగా సోమవారం కర్నూలు జమ్మిచెట్టు బజారులో యువనేత లోకేష్ ఓ టీస్టాల్ వద్ద టీతాగి, నిర్వాహకుడితో కొద్దిసేపు ముచ్చటించారు. వ్యాపారం ఎలాఉందని యువనేత వాకబు చేశారు. టీస్టాల్ నిర్వాహకుడు అబ్దుల్లా మాట్లాడుతూ కరెంటు, గ్యాస్ ధరలు విపరీతంగా పెరిగాయి. కరోనా తర్వాత వ్యాపారం కూడా అంతంతమాత్రంగానే ఉంది. పన్నులు, పెట్రోలు, డీజిల్, నిత్యావసరాలు పెరగడంతో భారంగా జీవితాన్ని లాగాల్సి వస్తోంది. ధరలు తగ్గిస్తే మాలాంటి వారికి వెసలుబాటుగా ఉంటుంది అని లోకేష్ కు చెప్పారు. దానిపై లోకేష్ సానుకూలంగా స్పందించారు. రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చాక సామాన్యుడు బతకడమే కష్టంగా మారింది. గత నాలుగేళ్లలో ఒక్కో కుటుంబంపై రూ.2.5లక్షల భారం మోపారు. 10రూపాయల ఇచ్చి వందలాగేస్తూ ప్రజలను జలగలా పీడిస్తున్నారు. రాష్ట్రంలో అడ్డగోలుగా పెంచిన పన్నుల విధానాన్ని సమీక్షించి ప్రజలపై భారాన్ని తగ్గిస్తాం అని లోకేష్ హామీ ఇచ్చారు.

# అధికారంలోకి రాగానే ఇళ్ల పట్టాలు

## బుధవారపు పేట వాసులకు నారా లోకేష్ హామీ



టిడిపి అధికారంలోకి వచ్చాక బుధవారపుపేట వాసులకు పట్టాలు అందజేస్తామని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ వెల్లడించారు. యువగళం పాదయాత్ర సందర్భంగా సోమవారం కర్నూలు 14వవార్డు బుధవారపుపేట వాసులు యువనేత లోకేష్ ను కలిసి తాము ఎదుర్కొంటున్న సమస్యలపై వినతిపత్రం సమర్పించారు. గత 40సంవత్సరాలుగా బుధవారపుపేట జయశ్రీ పెట్రోలు బంకు వెనుకవైపు దాదాపు 86కుటుంబాలు ఇళ్లు కట్టుకొని జీవనం సాగిస్తున్నాయి. ఇందులో చాలావరకు ముస్లిం మైనారిటీ కుటుంబాలు జీవనం సాగిస్తున్నారు. ఇప్పటివరకు ప్రభుత్వం పట్టాలు ఇవ్వలేదు. హంద్రీనది ఒడ్డున నివసించేవారికి గతంలో రక్షణ గోడ నిర్మించాలని శంకుస్థాపన కూడా చేశారు. వైసిపి ప్రభుత్వం వచ్చాక దానిని నిలిపివేశారు. దీనివల్ల హంద్రీనదికి వరదలు వచ్చినపుడు, తుంగభద్రనదిలో బాక్ వాటర్ సమయంలో నీళ్లు ఇళ్లలోకి వస్తున్నాయి. బుధవారపుపేటలో రోడ్లు, కల్వర్టులు, కరెంటు పోల్స్ ఏర్పాటుచేయాలి. 14వవార్డులో హిందూ, ముస్లిం శ్మశాన వాటికలను అభివృద్ధి చేయాలి అని వారు విజ్ఞప్తి చేశారు. వారి సమస్యలపై నారా లోకేష్ సానుకూలంగా స్పందించారు. వైసిపి ప్రభుత్వానికి పన్నుల వసూలుపై ఉన్న శ్రద్ధ, నగరవాసులకు సౌకర్యాలు కల్పించడంలో లేదు. హంద్రీనదికి రక్షణ గోడ నిర్మించి ముంపు సమస్యను పరిష్కరిస్తాం. తాగునీరు, రోడ్లు, విద్యుత్ సమస్యలను ప్రణాళికాబద్ధంగా పరిష్కరిస్తాం. బుధవారపుపేటలో హిందూ, ముస్లిం శ్మశాన వాటికల అభివృద్ధికి నిధులు కేటాయిస్తాం అని లోకేష్ వారికి హామీ ఇచ్చారు.

# రాజధానిలో యాదవ సంఘ భవనానికి స్థలం

## నారా లోకేష్ వెల్లడి

టిడిపి అధికారంలోకి రాగానే రాజధానిలో యాదవ సంఘ భవనానికి స్థలం కేటాయిస్తామని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ వెల్లడించారు. యువగళం పాదయాత్రలో భాగంగా సోమవారం కర్నూలు కుమ్మరిగేటు వద్ద యాదవ హక్కుల పోరాటసమితి ప్రతినిధులు యువనేత నారా లోకేష్ ను కలిసి వినతిపత్రం సమర్పించారు. ప్రతి నియోజకవర్గంలో యాదవ కమ్యూనిటీ హాళ్లు ఏర్పాటుచేయాలి. జి.ఓ.నెం.559, 1016 ప్రకారం ప్రతి గ్రామ సొసైటీకి 5ఎకరాల భూమి కేటాయించాలి. 50సంవత్సరాలు దాటిన గోవులు, గొర్రెల కాపరులకు రూ.3వేల పెన్షన్ ఇవ్వాలి. రాజధానిలో యాదవ సంఘ భవనాన్ని నిర్మించాలి. పాల డెయిరీ చైర్మన్ పదవులు యాదవులకు కేటాయించాలి. యాదవ కార్పొరేషన్ కు నిధులు విడుదల చేయాలి. ప్రమాదవశాత్తు చనిపోయిన గొర్రెల కాపరులకు రూ.10లక్షల ఎక్స్ గ్రేషియా ఇవ్వాలి. అడవులపై యాదవులకు హక్కు కల్పించాలి. యాదవ కార్పొరేషన్ కు నిధులు కేటాయించాలి. జనాభా ప్రాతిపదికన యాదవులకు నామినేటెడ్ పదవులు కేటాయించాలి అని వారు విజ్ఞప్తి చేశారు. వారి విజ్ఞప్తులపై నారా లోకేష్ సానుకూలంగా స్పందించారు. యాదవులకు అత్యధిక ప్రాధాన్యత నిచ్చిన పార్టీ తెలుగుదేశం. గత ప్రభుత్వంలో అత్యంత కీలకమైన ఆర్థికమంత్రి, టిటిడి బోర్డు చైర్మన్ పదవులను యాదవులకు కేటాయించాం. జనాభా ప్రాతిపదికన యాదవ కార్పొరేషన్ కు నిధులు కేటాయిస్తాం. గోవులు, గొర్రెల కాపరులకు ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పిస్తాం. జనాభాను బట్టి నియోజకవర్గ కేంద్రాల్లో యాదవ కమ్యూనిటీ హాళ్లు నిర్మిస్తాం అని వారికి హామీ ఇచ్చారు.

# అధికారంలోకి రాగానే పెన్షన్ అందజేస్తాం

## దివ్యాంగునికి నారా లోకేష్ హామీ

టిడిపి అధికారంలోకి రాగానే నరేష్ గౌడ్ కు పెన్షన్ అందజేస్తామని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ హామీ ఇచ్చారు. యువగళం పాదయాత్రలో భాగంగా సోమవారం కర్నూలు 17వవార్డులోని శివాలయం వీధి నీలకంఠేశ్వరస్వామి దేవస్థానం వద్ద ఓ దివ్యాంగుడి ఇంటిలోకి వెళ్లిన యువనేత లోకేష్ అతని కష్టాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా దివ్యాంగుడు నరేష్ గౌడ్ తల్లి భాగ్యలక్ష్మి మాట్లాడుతూ 35సంవత్సరాలుగా వచ్చే పెన్షన్ ను వైసిపి ప్రభుత్వం వచ్చిన తొలి ఏడాదిలోనే నిష్కారణంగా తొలగించారు. ప్రభుత్వాసుపత్రి రేడియాలజీ విభాగంలో పనిచేస్తున్న మరో కుమారుడి ఉద్యోగాన్ని కూడా అన్యాయంగా తీసేశారు. ఇంత దారుణమైన ప్రభుత్వాన్ని గతంలో ఎన్నడూ చూడలేదు. మీరు అధికారంలోకి వచ్చాక మాకు న్యాయం చేయండి అని విజ్ఞప్తి చేశారు. వారి సమస్యపై నారా లోకేష్ సానుకూలంగా స్పందించారు. అధికారంలోకి వచ్చాక 6లక్షల పెన్షన్లు



తొలగించిన దుర్మార్గుడు జగన్మోహన్ రెడ్డి. టిడిపి అధికారంలోకి ఉన్నపుడు దివ్యాంగుల సంక్షేమానికి రూ.6,500 కోట్లు ఖర్చుచేశాం. మరో ఏడాది ఓపిక పట్టండి. చంద్రన్న ప్రభుత్వం మీ అందరికీ అండగా నిలుస్తుంది అని వారికి హామీ ఇచ్చారు.

# టిడ్కో ఇళ్లు గాలికొదిలి సెంటు పట్టాతో జగన్నాటకం

(మొదటి పేజి తరువాయి)



పూనుకుంటోంది. సీఆర్డీయే చట్టం 2014 సెక్షన్ - 53(డి) ప్రకారం ల్యాండ్ పూలింగ్ కింద సమీకరించిన మొత్తం విస్తీర్ణంలో కనీసం 5 శాతం గృహ నిర్మాణాలకు ఆర్-3 జోన్ లో కేటాయించవచ్చు అనే అంశాన్ని రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విస్మరించింది. సీఆర్డీయే ఒప్పందం ప్రకారం ఎవరైతే ఇళ్లు లేని పేదలు ఉంటారో వారి కోసం ఆర్ -3 జోన్‌లో దాదాపు 3800 ఎకరాల భూమిని కేటాయించింది. దానిని వదిలేసి రైతులు సీఆర్డీయే ఒప్పందానికి విరుద్ధంగా ఎలక్ట్రానిక్ సిటీ కోసం కేటాయించిన భూముల్లో సెంటు పట్టాలు ఇవ్వడం జగన్ రెడ్డి కుట్ర కాదా? ఏపీ మున్సిపల్ శాఖ 2023 మార్చి 21న జారీ చేసిన గెజిట్ నోటిఫికేషన్ నెం.337 ద్వారా మాస్టర్ ప్లాన్ ను మార్చడం హైకోర్టు త్రీ సభ్య ధర్మాసనం తీర్పుకు విరుద్ధం. మొదటి మాస్టర్ ప్లాన్ ప్రకారం రాజధానిని అభివృద్ధి చేస్తామన్న ఒప్పందం ప్రకారమే రైతులు భూములిచ్చారు. అమరావతి నిర్మాణాన్ని మాస్టర్ ప్లాన్ అనుగుణంగా చేపట్టాలని 2022 మార్చి 23న హైకోర్టు త్రీసభ్య ధర్మాసనంలోని గౌరవ ప్రధాన న్యాయమూర్తులైన ప్రశాంత్ కుమార్, సత్యానారాయణ మూర్తి, డి.వి.ఎస్.ఎస్. సోమయాజులు తీర్పును వెలువరించారు. త్రీసభ్య ధర్మాసనం తీర్పును సవాల్ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం దాఖలు చేసిన కేసు... సుప్రీం కోర్టులో పెండింగ్‌లో ఉన్న సమయంలోనే మాస్టర్ ప్లాన్ స్వరూపం మార్చడం న్యాయ సూత్రాలకు విరుద్ధం. ఆర్ %--% 5 జోన్ కు వ్యతిరేకంగా మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వకపోవడం హైకోర్టు ఫుల్ బెంచ్ ఇచ్చిన తీర్పు నిరర్థకమౌతుంది. ప్రభుత్వం స్పెషల్ లీవ్



పిటిషన్ పై సుప్రీంకోర్టు రాజధాని నిర్మాణం కోసం విధించిన గడువుపై స్టే విధించింది తప్ప... భూములను అన్యాక్రాంతం చేయరాదని. మూడో పార్టీ ప్రయోజనాల్ని సృష్టించరాదని ఇచ్చిన హైకోర్టు తీర్పుపై స్టే ఇవ్వడానికి సుప్రీం కోర్టు నిరాకరించింది. ప్రభుత్వం గతంలో ఇలాగే ఇళ్ల స్థలాలు ఇవ్వాలని కోరగా హైకోర్టు 2020 మార్చి 23న ఇచ్చిన తీర్పులో ఆ విజ్ఞప్తిని తోసి పుచ్చింది. ఇప్పుడు అందుకు విరుద్ధంగా జీవో 45 గెజిట్ నోటిఫికేషన్ ఇచ్చింది. ఇది రైతులు సీఆర్డీయే ఒప్పందాన్ని ఉల్లంఘించడమే అవుతుంది. సుప్రీం కోర్టు ముందున్న కేసు సైతం వృదా అవుతుంది. హైకోర్టు త్రి సభ్య ధర్మాసనం (ఫుల్ బెంచ్) ఇచ్చిన తీర్పు ఉల్లంఘన అవుతుంది. 5-5-2023న హైకోర్టు ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వులపై సుప్రీంకోర్టు స్టే కోరుతూ రైతలు 6-5-2023న న రైతులు కేసు వేశారు.

**రాజకీయ లబ్ది కోసమే ఆర్ 5 జోన్ లో ఇళ్ల పట్టాలు**

ఎలక్ట్రానిక్ సిటీ కోసం రిజర్వు చేసిన భూమిలో జగన్మోహన్ రెడ్డి చట్టవిరుద్ధంగా పేదల పేరుతో వైసీపీ కార్యకర్తలకు ఇళ్లు ఇచ్చే కార్యక్రమానికి శ్రీకారం చుట్టాడు. పేదల పేరుతో వైసీపీ సానుభూతిపరులకు - అమరావతి రైతులకు మధ్య చిచ్చు పెట్టి ఆ మంటల్లో చలికాచుకోవాలని చూస్తున్నాడు. జగన్మోహన్‌రెడ్డికి నిజంగా పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలంటే వివాదం లేని స్థలాలు కేటాయించడంతో పాటు టిడ్కో ఇళ్ల కంటే మెరుగైన ఇళ్లు కట్టించి ఇచ్చేవాడు. స్థానికంగా ఉన్నచోట ఇళ్ల స్థలాలు కేటాయించకుండా.. 30,40 కిలోమీటర్ల దూరంలోని వాళ్లకు ఇక్కడ కేటాయించడాన్ని బట్టి చూస్తే తన రాజకీయ ప్రయోజనం కోసం పేదల్ని సమిదలుగా వాడుకుంటున్నారనే విషయం అర్థమౌతుంది. దళిత, బలహీన వర్గాల కోసం 5,024 మంచి టిడ్కో ఇళ్లను చంద్రన్న నిర్మిస్తే... వాటిని జగన్‌రెడ్డి లబ్ధిదారులకు కేటాయించకుండా నాలుగేళ్లుగా పాడుబెడుతున్నాడు. పేదలకు కట్టించిన ఇళ్లు ఇవ్వకుండా ఇళ్ల స్థలాలు అంటూ కపట ప్రేమ చూపిస్తున్నాడు. రాజధాని రైతులకు పెన్షన్లు అని ఆశపెట్టి ఇప్పుడు వాళ్లకు పెన్షన్లు ఇవ్వకుండా బకాయిలు పెట్టి రాజధాని పేదల పట్ల కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నాడు. ముఖ్యంగా అమరావతి రైతులకు ఒక కులాన్ని అంటగట్టి వారిపై విషం కక్కుతున్నాడు. అవకాశం దక్కినప్పుడల్లా వారిపై దాడులు, బెదిరింపులు, అరెస్టులు, అక్రమ కేసులతో పగసాధిస్తున్నాడు. ఇళ్లు లేని పేదలపై జగన్ రెడ్డికి అంత ప్రేమ ఉంటే ముందు చంద్రబాబు నిర్మించిన 5,024 టిడ్కో ఇళ్లు అందించాలి. ఆ ఇళ్లు నాలుగేళ్లుగా పేదలకు అందించకుండా ఎందుకు పాడుపెడుతున్నారో ప్రజలకు చెప్పాలి. ఎలక్ట్రానిక్ సిటీ అని ఆశ చూపించి అక్కడ భూముల్ని కేటాయించి ప్రజల్ని ఊరించి మోసం చేస్తుంది తన రాజకీయ లబ్ధి కోసమేనని విషయాన్ని ప్రజలు గ్రహించాలి.

**లబ్ధిదారుల్ని రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్న జగన్ రెడ్డి**

ఆర్ 5 జోన్ లోని స్థలాలు సాఫ్ట్ వేర్, హార్డ్ వేర్ కంపెనీలు నెలకొల్పేందుకు మాస్టర్ ప్లాన్ రూపొందించడం జరిగింది. అవి వస్తే రాష్ట్రంలోని యువతకు సుమారు 3.80 లక్షల ఉద్యోగాలు వస్తాయి. కానీ యువత నోట్లో మట్టికొట్టే విధంగా. పరిశ్రమలు రాకుండా చేసేందుకు పరిశ్రమలకు అనుకూలమైన స్థలాలను పేదలకు ఇంటి పట్టా పేరుతో అక్కడ కేటాయిస్తూ.. మాస్టర్ ప్లాన్ ను చెడగొట్టే ప్రయత్నం చేస్తున్నారు. రాజధాని అంశం ప్రస్తుతం సుప్రీంకోర్టులో ఉంది. రాజధాని రైతులకు సుప్రీంకోర్టులో అనుకూలంగా తీర్పు వస్తే.. ఈ ప్రభుత్వం కేటాయించిన ఇళ్ల స్థలాలు కూడా రద్దు అవుతాయి. అప్పుడు మేము మీకు స్థలాలు ఇవ్వదలచకుంటే రైతులు అడ్డుకున్నారని లబ్ధిదారులను రెచ్చగొట్టే కుట్రకు పాల్పడుతారు. రాజధానిలో పేదలు ఉండటానికి చంద్రబాబుకు ఇష్టం లేదని తప్పుడు మాటలు మాట్లాడుతున్నారు. దళితులు అధికంగా ఉన్న అమరావతిలో రాజధాని పెట్టింది చంద్రబాబు కాదా? తాడేపల్లి ఫ్యాలెస్ కు చుట్టూ ఉన్న పేదలు, దళితుల ఇళ్లను రాత్రికి రాత్రి కూల్చివేసి ఎక్కడో 40 కి.మీ దూరంలో ఇళ్ల స్థలాలు ఎందుకు ఇచ్చారో జగన్మోహన్‌రెడ్డి సమాధానం చెప్పాలి.

**అమరావతిపై అడ్డగోలు ఆరోపణలు**

జగన్‌రెడ్డి ప్రతిపక్షంలో ఉన్నప్పుడు 04.09.2014న అసెంబ్లీలో అమరావతికి మద్ధతు తెలిపారు. తీరా అధికారంలోకి వచ్చాక మాట తప్పి మడమ తిప్పారు. రాజధానిలో టీడీపీ నాయకులు ఇన్‌సైడ్ ట్రేడింగ్ పేరుతో లక్ష కోట్ల అవినీతికి పాల్పడ్డారంటూ తప్పుడు ప్రచారం చేశారు. అధికారంలోకి వచ్చి నాలుగేళ్లు అయినా ఒక్క రూపాయి అవినీతి జరిగిందని నిరూపించలేకపో యారు. అమరావతిలో ఇన్ సైడింగ్ ట్రేడింగ్ జరగలేదని జనవరి 19, 2021న హైకోర్టు తెలిపినా జగన్‌రెడ్డి కావాలనే అబద్ధపు ప్రచారాలు చేస్తున్నారు. మూడు ముక్కల రాజధాని ఏర్పాటు అధికారం శాసనసభకు లేదని హైకోర్టు స్పష్టం చేసిన విషయం జగన్‌కి తెలిసినా ప్రజలను మభ్యపెట్టేందుకు సెంటు పట్టా పేరుతో నాటకం ఆడుతున్నారు. మన రాష్ట్రానికి విభజన చట్టం ద్వారా ఒకే రాజధాని ఏర్పాటుకు అవకాశం ఉందన్న విషయాన్ని03.03.2022న హైకోర్టు చారిత్రత్మకమైన తీర్పునిచ్చింది. సిఆర్‌డిఏ చట్టం ప్రకారం ఏపీ ప్రభుత్వం అమరావతి రైతులతో ఒప్పందం చేసుకుంది. దీని ప్రకారం రాజధానిలో ఏ మార్పు చేయాలన్నా రైతులకు రెండు లక్షల కోట్లు నష్టపరిహారం చెల్లించాలి. ఇది సాధ్యమా? రాజధానికి 33 వేల ఎకరాలు భూములిచ్చిన రైతులు 1200 రోజుల పైబడి దీక్షలు చేస్తుంటే వారిపై జగన్ రెడ్డి దాడులు చేయిస్తున్నాడు. రైతులకు అభివృద్ధి చేసిన ప్లాట్లు ఇవ్వాలని హైకోర్టు ఆదేశించిన ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదు. రాజధాని మాస్టర్ ప్లాన్ కొనసాగించి ఉంటే 139 సంస్థలు మరియు సింగపూర్ సంస్థలు పెట్టుబడి పెట్టుంటే 10 లక్షల ఉద్యోగాలు వచ్చేవి. 175 నియోజకవర్గాల యువతకు ఉపాధి వచ్చి ఉండేది. జగన్ రెడ్డి తీసుకున్న మూడు రాజధానుల విధానంతో రూ.2 లక్షల కోట్ల ఆస్తి నిరర్థకంగా మిగిలిపోయింది. టీడీపీ హయాంలో అమరావతి, గుంటూరు, తెనాలి చుట్టూ 189 కి.మీ ఔటర్ రింగ్ రోడ్ నిర్మాణానికి డిజైన్ చేశారు. ఇంకా పనులే ప్రారంభించని ఓఆర్ఆర్ లో అవినీతి జరిగిందంటూ తప్పుడు ప్రచారం చేశారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రజలు వాస్తవాలు గ్రహించి జగన్ రెడ్డి కుట్రను తిప్పికొట్టాలి.



# 'ఫేక్' ను నమ్ముకున్న జగన్ : కొల్లు రవీంద్ర

తండ్రి అధికారంలో ఉన్నప్పుడు ఫేక్ కంపెనీలుసృష్టించి, వేలకోట్లు కొల్లగొట్టిన జగన్మోహన్ రెడ్డి, 2019కి ముందు అధికారం దక్కించుకోవడానికి ఫేక్ హామీలతో ప్రజల్ని వంచించాడని, ముఖ్యమంత్రి అయ్యాక ఫేక్ పథకాలతో ఫేక్ పాలన చేస్తూ, ఫేక్ బటన్లు నొక్కుతున్నాడని టీడీపీ సీనియర్ నేత, మాజీ మంత్రి కొల్లు రవీంద్ర స్పష్టం చేశారు. మంగళగిరిలోని పార్టీ జాతీయకార్యాలయంలో సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ "సాక్షిమీడియా, తనకు బాకాఊదే బ్లూమీడియా సాయంతో జగన్ ఫేక్ ప్రచారంచేస్తూ, ప్రజల్ని మోసగిస్తూ, పబ్బం గడుపుకునే ప్రయత్నాలు చేస్తున్నాడు. షాదీతోఫా, కల్యాణమస్తు పేరుతో ప్రభుత్వం పత్రికలకు, ఇతర సమాచార సాధనాలకు ఇచ్చిన ప్రకటనలే అందుకే నిదర్శనం. షాదీ తోఫా పేరుతో ముఖ్యమంత్రి నొక్కిన బటన్ తాలూకా సొమ్ము ఒక్క లబ్ధిదారుకి కూడా చేరలేదు. గతంలో టీడీపీప్రభుత్వం అమలుచేసిన పెళ్లికానుక పథకం తాలూకా ఫోటోలతో జగన్ తనమీడియాలో భారీఎత్తున ప్రచారంచేసుకోవడం సిగ్గుచేటన్నారు. షాదీతోఫా పథకంపేరుతో జగన్ బటన్ నొక్కడమేగానీ ఎవరికీ డబ్బులు అంద లేదు. ఉత్తుత్తి బటన్ నొక్కిన తన అసమర్థతను కప్పిపుచ్చుకోవడానికి టీడీపీహయాంలో లబ్ధిదారుల ఫొటోల్ని తనప్రచారానికి వాడుకున్నాడు. నవీన్ కుమార్ (సన్ ఆఫ్ నర్రాపుల్లయ్య) కు గతంలో టీడీపీప్రభుత్వం పెళ్లికానుక కింద ఆర్థిక సాయం చేసింది. అప్పుడు వారు దిగిన ఫొటోల్ని జగన్ ఇప్పుడు తనప్రభుత్వ ప్రచారానికి వినియోగించు కోవడం నిజంగా నీచాతినీచం. అలానే విదేశీవిద్య పథకం లబ్ధిదారుల విషయం లో కూడా జగన్ అతని బ్లూమీడియా విషప్రచారమే చేస్తోంది. లబ్ధిదారుల జాబితాలో చూపిన వారి పేర్లే మరలా చూపుతూ, ఒక్కరే వివిధదేశాల్లోని వివిధయూనివర్శిటీల్లో చదువుతున్న ట్లు ఫేక్ ప్రచారం చేస్తున్నారు. ఇలా ఫేక్ పబ్లిసిటీతో ఫేక్ పాలన చేయడం జగన్ కు మొదటి నుంచీ ఉన్న అలవాటే. అదేవిధంగా టీడీపీ రాష్ట్రఅధ్యక్షులు అచ్చెన్నాయుడు అననిమాటల్ని అన్నట్టుగా దుష్ప్రచారానికి తెరలేపారు. ప్రభుత్వం అమరావతిప్రాంతంలో ఇళ్లస్థలాలు ఇవ్వడాన్ని తాముగానీ, తమపార్టీగానీ ఎప్పుడూ వ్యతిరేకించలేదు. రాజధానికి భూములి చ్చినరైతులతో గతప్రభుత్వం చేసుకున్న ఒప్పందాలను గౌరవించి, వాటిప్రకారం రైతులకు, ఆప్రాంతప్రజలకు ఇబ్బంది లేకుండా చూడాలని మాత్రమే కోరుతున్నాం. తాము ప్రజల గురించి ఆలోచించి మాట్లాడుతుంటే, జగన్ అతని నీలిమీడియా తమమాటల్ని, ఆలోచనల్ని వక్రీకరిస్తూ విషప్రచారంచేస్తోందన్నారు. తన, పరబేధాల్లేకుండా జగన్ అందరినీ తన ఫేక్ ప్రచారంలో పావులుగా వాడుకుం టున్నాడు. బాబాయ్ హత్యకేసునుంచి బయటపడేందుకు, వివేకా కుమార్తె డాక్టర్ సునీతపై విషప్రచారం చేయిస్తున్నాడు. అమ్మఒడి పథకాన్ని ఆపేస్తామని లోకేశ్ గారుఅన్నట్టు, మాజీమంత్రి జవహర్ చెప్పినట్టు, మాజీ ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు మాట్లాడినట్టు ఎంతకాలంఇలా ఫేక్ ప్రచారంతో పబ్బం గడుపుకుంటారని జగన్ ను, అతని నీలిమీడియాను, వైసీపీపేటీఎం బ్యాచ్ ని ప్రశ్ని స్తున్నాం. చంద్రబాబు, లోకేశ్ గార్లే లక్ష్యంగా గతంలో కూడా ఇదేవిధమైన నిందారోపణలతో జగన్, అతని మీడియా, పేటీఎంబ్యాచ్ విషప్రచారంచేసి, ప్రజల్ని నమ్మించి వారిఓట్లు దండు కొని అధికారంలోకి రావడం జరిగింది. ముఖ్యమంత్రి అయ్యి 4ఏళ్లుగా అసమర్థపాలనతో రా ష్ట్రాన్ని, ప్రజల్ని నాశనంచేసిన జగన్మోహన్ రెడ్డి, తన చేతగానితనాన్ని కప్పిపుచ్చు కోవడాని కి తన, పరబేధాల్లేకుండా అందరినీ తన విషప్రచారంలో పావులుగా వాడుకుంటున్నాడు. దివంగత వై.ఎస్.వివేకానంద రెడ్డి కూతురు డాక్టర్ సునీత తెలుగుదేశంపార్టీలో చేరబోతోంది అంటూ ఆమెపై దుష్ప్రచారానికి తెరలేపారు. తనతండ్రిని చంపినవారిని శిక్షించడంకోసం ఆమె పోరాడుతుంటే, దాన్ని జీర్ణించుకోలేకనే ఆమెను లక్ష్యంగా చేసుకున్నారు. తప్పుడు ప్రచారం , తప్పుడు కార్యక్రమాలతో జగన్మోహన్ రెడ్డిఇలా ఎన్నాళ్లు పబ్బంగడుపుకుంటాడు అని ప్రశ్నిస్తున్నామన్నారు. వైసీపీవీరాభిమాని, జగన్మోహన్ రెడ్డి అభిమాని అయిన వ్యక్తి మెడలో పసుపుకండువా వేసి, వెనక చంద్రబాబు బొమ్మలుపెట్టి, అతనితో బీసీలు, ఎస్సీఎస్టీలను కించపరిచేలా మాట్లా డించి, టీడీపీవాళ్లు ఆయావర్గాలను ఇలా అన్నారు..అలా అన్నారు అంటూ విషప్రచారం మొదలెట్టారు. అతనిపై తాము డీజీపీకిఫిర్యాదుచేస్తే ఇంతవరకు చర్యలుతీసుకోలేదు. టీడీపీలో ఎవరైనా అలామాట్లాడతారా, అసలు అలాంటివారిని మాపార్టీ దగ్గరకు రానిస్తుందా అని ప్రశ్నించారు. తన అసమర్థపాలన, వైఫల్యాలు, అవినీతి, దుర్మార్గాలు కప్పి పుచ్చుకోవడానికే జగన్ ఫేక్ ప్రచారానికి తెరలేపాడు. తన వైఫల్యాలు, తననేరాలు,ఘోరాలు, తప్పులు, అవినీతిని కప్పిపుచ్చుకోవడానికే జగన్మో హన్ రెడ్డి తెలుగుదేశంపార్టీ లక్ష్యంగా ఫేక్ వార్తలతో ఫేక్ ప్రచారంచేయిస్తున్నాడు. జగన్మోహన్ రెడ్డికి నారాబ్రాహ్మణి మద్ధతుఇస్తున్నట్లుగా ఫేక్ వార్తలు సృష్టించడం, టీడీపీమహిళానేత వం గలపూడి అనిత జగన్మోహన్ రెడ్డిని మరలాముఖ్యమంత్రిని చేయాలన్నట్టు దుష్ప్రచారం చేయడం, చంద్రబాబుగారు సచివాలయాన్ని రూ.180కోట్లతో నిర్మిస్తే, రూ.970కోట్లతో నిర్మిం చారని నీతిమాలినప్రచారం చేయడం, దివంగతనేత జయలలిత ఫామ్ హౌస్ ను నారా బ్రాహ్మణి గారుకొన్నట్లు విషప్రచారం చేయడం.. ఇవీ జగన్మోహన్ రెడ్డి ఘనతలు. ఇలాంటి చేయడంలో మాత్రమే జగన్, అతని నీలిమీడియా, పేటీఎం బ్యాచ్ సిద్ధహ స్తులు. ప్రజలకు, రాష్ట్రానికి పనికొచ్చే పనులు చేయడంలో వీళ్లు చేతగాని దద్దమ్మలన్నారు. లోకేశ్ సెల్ఫీ ఛాలెంజ్ కు సమాధానం చెప్పలేక ఆయన ఫొటోల్ని కూడా మార్ఫింగ్ చేస్తున్నారు. నారాలోకేశ్ యువగళంపాదయాత్రలో గతంలో తెలుగుదేశంపార్టీ చేసిన అభివృద్ధిని చూపిస్తూ, సెల్ఫీ ఛాలెంజ్ విసురుతుంటే, ఆయనకు సమాధానంచెప్పలేక ఆఫొటోల ను కూడా జగన్ మార్ఫింగ్ చేసి, తన రాజకీయానికి వాడుకుంటున్నాడు. ఆఖరికి సొంత బాబాయ్ ని దారుణంగా చంపించి, ఆయన ఫొటోల్ని కూడా తనస్వార్థరాజకీయానికి వాడు కుంటు న్నాడు. ప్రచారపిచ్చితో ఇంతగా దిగ జారిన ముఖ్యమంత్రిని ఇప్పుడే చూస్తున్నాం. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు చేసిన విషప్రచారాన్నే జగన్ మరలా తన అధికారాంతంలో నమ్ముకున్నాడు. గతంలో తానుతప్పుపట్టిన పనులకే మరలా శంఖుస్థాపనలు చేస్తూ, తాను వద్దన్నవారికే మరలా పనులు అప్పగిస్తూప్రజల్ని ఏమారుస్తున్నాడు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడుకూడా జగన్ టీటీడీకి చెందినపింక్ డైమండ్ చంద్రబాబు ఇంట్లో ఉందని, డీఎస్పీ పోస్టింగ్ ల్లో కమ్మవారికే చంద్ర బాబు ప్రాధాన్యతఇచ్చాడని విషప్రచారం చేయిం చాడు. ఇలాతనకు ఏదిఅనిపిస్తే దాన్ని దుష్ప్రచారంచేసి, తనచుట్టూవారితో



ప్రజల్ని నమ్మించి అధికారంలోకి వచ్చాడు. జగన్ నడత, నడక, చేతలుఅన్నీ ఫేక్. అధికారంలోకి వస్తే జాబ్ క్యాలండర్ అని, సీపీఎస్ రద్దు అని, విద్యుత్ ఛార్జీలు పెంచనని, మద్యాన్ని పూర్తిగా నిషేధిస్తాన నిచెప్పిన జగన్ ఇప్పుడు ఏంచేస్తున్నాడు? జగన్ చెప్పేదొకటి...చేసేదొకటని ప్రజలకు అర్థమైంది. ప్రజలు ఎక్కడతనను నిలదీ స్తారో అన్నభయంతో వారికి ముఖం చూపిం చలేక చంద్రబాబు నాయుడు గతంలో అభివృద్ధికి సంబంధించి చేసిన పనుల్నే మళ్లాచేసుకుంటూ తన మీడియా లో తనగురించి డబ్బా కొట్టించుకుంటు న్నాడు. కడపస్టీల్ ప్లాంట్ ఏర్పాటుకు చంద్రబాబుగారు గతంలో శంఖుస్థాపన చేస్తే, జగన్ మరలా శంఖుస్థాపనచేశాడు. అలానే భోగాపురం విమానాశ్రయ నిర్మాణానికి నిలబడే కొబ్బరికాయకొట్టి, మమ అనిపించాడు. భావనపాడు పోర్ట్ నిర్మాణానికి మరలా శిలాఫలకం వేయ డం లాంటి పనులతో బతుకుతు న్న జగన్ బతుకుఫేక్ బతుకు కాదా? గతంలో జీ.ఎం.ఆర్ సంస్థను తప్పుపట్టిన జగన్, మరలా దానికే భోగాపురం విమానాశ్రయ నిర్మాణ బాధ్యతలు అప్పగించడంలోని ఆంతర్యం ఏమిటి? అలానే మెగా సంస్థను తప్పుపట్టి, మరలా పోలవరం నిర్మాణాన్ని మెగా కృష్ణారెడ్డికే అప్పగించలేదా? బందర్ పోర్ట్ నిర్మాణాన్నికూడా మెగా కృష్ణారెడ్డికే కట్టబెట్టాడు. ఇప్పటికే పోర్ట్ డిజైన్ పూర్తిగా మార్చేశారు. నిర్మాణం పేరుతో బ్యాంకులనుంచి లోన్లుతీసుకొని చివరకు పనులు ఆపేసి జారుకుంటారు. ఇలాఎక్కడికక్కడ ఫేక్ పనులతో, ఫేక్ పాలనతో బతుకుతు న్న ఫేక్ ముఖ్యమంత్రి పెద్దచిన్నా తేడాలేకుండా రామోజీరావు లాంటి వారిపై విమర్శలు చేస్తున్నాడు. పోలీసుల్ని, ప్రైవేట్ సైన్యాన్ని అడ్డం పెట్టుకొని బతుకుతున్న ముఖ్యమంత్రికి బుద్ధిచెప్పడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారు." అని రవీంద్ర తేల్చిచెప్పారు.

# తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం తక్షణమే కొనుగోలు చేయాలి : పాతర్ల రమేష్

రాష్ట్రంలో అకాల వర్షాల వల్ల నష్టపోయిన రైతులను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని, తడిసిన ధాన్యా న్ని ప్రభుత్వం రైతుల నుంచి కొనుగోలు చేయకపోతే, "మా పంట మునిగింది పరిహారం ఇవ్వండి" అంటూ తెలుగుదేశం పార్టీ ఆందోళనకు పిలుపునిచ్చిందని టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి పాతర్ల రమేష్ తెలిపారు. శని వారం సాయంత్రం ఆయన అమరావతిలో విలేకరులతో మాట్లాడుతూ రైతులు పండించిన పంట వర్షాల కార ణంగా దెబ్బతిందని, రైతులను ఆదుకోవడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. రైతులకు అండగా ప్రతిపక్ష నేత చంద్రబాబు నాయుడు గత మూడు రోజులుగా పశ్చిమ తూర్పుగోదావరి జిల్లాలో నష్టపోయిన రైతులను పరామర్శించి, భరోసా కల్పిస్తున్నారని అన్నారు. రాష్ట్రంలో అకాల వర్షాలతో రైతాంగం అల్లాడిపోతుంటే ముఖ్యమ ంత్రి కాని, వ్యవసాయ శాఖ మంత్రి గాని మంత్రులు ఎవరు కనీసం స్పందించకపోవడం సిగ్గుచేటు. పంటలు నష్టపోయిన రైతులను ప్రభుత్వం అసలు పట్టించుకోవడం లేదన్నారు. పంటలు నష్టపోయిన రైతులను జగన్ ప్రభుత్వం ఆదుకుంటున్నట్టు సజ్జల చెప్పటం సిగ్గుచేటు అని, రైతుల పండించిన పంట అకాల వర్షాలకు నాశ నమైతే నేనేం చేస్తానని మంత్రి నాగేశ్వరరావు వ్యాఖ్యానిం చడం దుర్మార్గమన్నారు. రైతులకు మంత్రి నాగేశ్వరావు క్షమాపణ చెప్పాలని పాతర్ల రమేష్ డిమాండ్ చేశారు. రాజధాని ప్రాంతంలో టీడీపీ నిర్మించిన టిడ్కో ఇళ్లు పేదలకు ఇవ్వాలి. అమరావతిలో పేదలకు సెంటు భూమి ఇచ్చే విష యంలో టిడిపి వ్యతి రేకమని వైసిపి మం



త్రులు ప్రచారం చేయడాని పాతర్ల రమేష్ ఖండించారు. అమరావతిలో రాజధాని కోసం రైతులు 34వేల ఎకరాల భూమిని ఆనా టి ప్రభుత్వానికి ఇచ్చారని, ఆ భూమిలో 11,771 ఎకరా ల్లో 51 వేలమంది పేదలకు ఇళ్లస్థలాలకోసం సెంటు భూమిని ఇచ్చేందుకు ప్రభుత్వం సిద్ధపడటం దుర్మార్గమన్నారు.

# రాణించేందుకు నాలుగు నైపుణ్యాలు అవసరం !

మాజీ ప్రధాని పి వి నరసింహారావుతో మూడు గంటల సేపు గడిపే అవకాశం వచ్చింది. ఐదేళ్లు పదవిలో ఉన్న ఆయన 1996లో ఎన్నికల ప్రచారం ముగిసిన తరువాత తిరుమల వచ్చారు. ఆ సందర్భంగా ఆయనను కలిసిన మాకు రాజకీయ మార్గదర్శనం చేశారు. కుల బలం, ఆర్థిక స్తోమత లేని తాను దేశ ప్రధానిగా ఐదేళ్లు పూర్తి చేయడం పట్ల ఆత్మ సంతృప్తిని వ్యక్తం చేశారు. నెహ్రూ కుటుంబ తప్ప అప్పటికి ఎవరూ ఐదేళ్లు ప్రధాని పదవిలో లేరు. దక్షిణ భారత దేశం నుంచి తొలి సారిగా ప్రధాని అయ్యారు. అలాగే ఇప్పటికీ ఏకైక తెలుగు ప్రధాని ఆయనే. ఇన్ని రికార్డులు సాధించడానికి గల కారణాలపై చాలా అంశాలు చెప్పారు. న్యాయవాది, బహుభాషా కోవిదుడు, రచయిత అయిన ఆయన ఎదగడాని తోడ్పడిన నాలుగు నైపుణ్యాలను అందులో గ్రహించాను. రాజకీయాలలో రాణించడానికి పలు నాయకత్వ లక్షణాలు అవసరం. అలాగే ప్రజల సమస్యలు, పరిష్కాల మార్గాలు తెలుసుకోవాలి. అవసరమైతే ప్రజలను కూడకట్టుకుని పోరాటం చేయాలి. మన సిద్ధాంతాలు, విధానాలకు అనుకూలంగా భావ నిర్మాణం చేయాలి. దీనికి మాటలు, రాతలు, చేతలు, సామాజిక సంబంధాలు పునాదులుగా మారుతాయి. కాబట్టి ఈ నాలుగు అంశాలలో నైపుణ్యాలను పెంపొందించుకోవాలి. ఇందులో మొదటిది అయిన మాటల్లో నైపుణ్యం సాధించాలి. దీనినే భావ వ్యక్తీకరణ నైపుణ్యం అంటారు. చెప్పే విషయం అర్థవంతంగా, సామాన్యులకు అర్థమయ్యేలా ఉండాలి. స్పష్టంగా, సంధిప్తంగా చెప్పాలి. దీనికి అవసరమైన భాష మీద పట్టు సాధించాలి. విసుగు, చిరాకు కనపడకుండా చిరునవ్వు చిందించ గలగాలి. సహానుభూతి వ్యక్తీకరిస్తూ ప్రతిస్పందనలు తెలుసుకోవాలి. సమయం, సందర్భాన్ని బట్టి నొచ్చుకోకుండా, మెప్పించేలా మాట్లాడాలి. అలాగే ప్రభావితం కలిగించేలా, అనర్గళంగా ఉపన్యాసాలు ఇవ్వడం సాధన చేయాలి.

ఇక రాయడం కూడా ఒక శాస్త్రీయ కళ అంటే అతిశయోక్తి కాదు. దీనికి భాష మీద పట్టు, రాయడంలో నైపుణ్యం చాలా అవసరం. ఆకట్టుకునే పద ప్రయోగం, వాక్యనిర్మాణం ద్వారా విషయం చెప్పగలగాలి. సరళమైన సంక్షిప్తమైన రాతలు ఎక్కువగా ఆకర్షణ కలిగిస్తాయి. ఒక విధంగా చెప్పాలంటే మాట్లాడినట్టు రాయడాన్ని, చదివే వారు ఎక్కువ ఇష్టపడుతారు. రాజకీయాలలో మీడియా, సోషియల్ మీడియాలో రాయడం వల్లనే విస్తృత ప్రచారం కలుగుతుంది. పత్రికా ప్రకటనలు చేసే సమయంలో సరైన సమాచారం, విషయ పరిజ్ఞానం అందించాలి. పరిశోధనాత్మక అంశాలు, విజయగాధలు, ఉదాహరణలు, ఉపమానాలు పొందు పరచాలి. అన్ని విషయాలు సుత్తి లేకుండా సూటిగా రాయాలి. వ్యాసాలు రాయడం వల్ల కూడా ఎక్కువ ప్రయోజనాలు ఉంటాయి. రాతల్లో విశ్వసనీయత ఉట్టిపడేలా తార్కిక వివరణ, వివరాలు అందించాలి. ఇక చేతలు అంటే పనితీరు, ప్రవర్తన ఆకట్టుకునేలా ఉండాలి. దీనినే స్వీవ నైపుణ్యంగా చెప్పవచ్చు. ప్రజలు, కార్యకర్తలతో కలుపుగోలుతనం ప్రదర్శించాలి. అహం, ఆర్భాటాలకు తావు లేకుండా నిరాడంబరంగా కనిపించాలి. సహాయం చేయడం, సహకారం అందించడం ద్వారా అందరి అభిమానం చూరగొనాలి. సమస్యలకు స్పందించి పరిష్కార మార్గాలు వెదకాలి. జాలి, దయ, కరుణ,సానుభూతి ప్రదర్శించాలి. నమ్ముకొన్న వారి కోసం త్యాగం, పోరాటం చేయడం అలవర్చు కోవాలి. ఇక ఆఖరిది సామాజిక నైపుణ్యం. ఇందులో ఎన్నో మెళుకువలు పాటించవలసి ఉంటుంది. ప్రజలు, కార్యకర్తలు, ఓటర్లు, వర్గాలు, గ్రూపులను కలుపుకుని పోవాలి. అప్పుడు మాత్రమే మనల్ని అనుసరించే వారి సంఖ్య పెరుగుతుంది. ఎదుటి వారి పట్ల సహానుభూతి ప్రదర్శించి, అర్థం చేసుకుని ఆదరించారు. గౌరవం, గుర్తింపు, ప్రశంస, పొగడ్త ద్వారా వారి మనసును గెలవాలి. చట్టాలు, సామాజిక పద్ధతులు, విలువలు పాటించి విశ్వసనీయత పెంచుకోవాలి.సమాజంలో స్వీయ ప్రతిష్ట అంటే వ్యక్తిగా బ్రాండ్ ఇమేజ్ పెంపొందించుకోవాలి. ప్రపంచ వ్యాప్తంగా అత్యంత ప్రభావిత నాయకుల జీవితాలను పరిశీలిస్తే కూడా ఈ నాలుగు నైపుణ్యాలు కనిపిస్తాయి. వ్యక్తి నిర్మాణం, వికాసం, నైపుణ్యాలు, రాజకీయ పరిజ్ఞానం ఉన్నప్పుడే విజయ సాధన సులభం అవుతుంది.



డాక్టర్ ఎన్ బి సుధాకర్ రెడ్డి
టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి

## శక పురుషుని శత జయంతి ఉత్సవాలు






శక పురుషుని శత జయంతి" ఉత్సవాలలో భాగం గా రాజకీయాలకు అతీతంగా సౌతాఫ్రికా ఎన్టీఆర్ ఫ్యాన్స్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. పారా రామకృష్ణ , కొమ్మినేని మురళికృష్ణ, లీలా లక్ష్మి మొదలగు వారు రామారావు జీవిత విశేషాలు పంచుకుని సభికుల్లో స్ఫూర్తి నింపారు. రామారావు తెలుగు ప్రజలందరి కీ చిరఃస్మర నీయుడని , అటువంటి నేతని దేశం ఎప్పటికీ చూడబోదని పారా రామకృష్ణ కొనియాడారు. కొమ్మినేని మురళికృష్ణ మాట్లాడుతూ రామారావు తనకి ఎలా ఆదర్శమో ఆయన స్ఫూర్తి భావితరాలకు ఎందుకు ఆదర్శమో వివరించారు. లీలా లక్ష్మి తెలుగు ప్రజల్లో రామారావు నింపిన ఆత్మగౌరవ నినాదాన్ని ప్రస్తావిస్తూ నివాళులు అర్పించారు. రామారావు జీవిత ప్రస్థానంలో ఉన్న మైలు రాళ్ళను వివరిస్తూ పలు వీడియోలను ప్రదర్శించారు. శారద మ్యూజిక్ అకాడమి వారి ఆధ్వర్యంలో పిల్లలు ఎన్టీఆర్ చిత్రాల్లోని పలు గీతాలను పాడి అలరించారు. జగదీష్ మరియు నందిని జంట చేసిన డ్యాన్స్ మెడ్లీ విశేషంగా ఆకట్టుకుంది. సభికులకు ధన్యవాదాలు విందుతో కార్యక్రమం విజయవంతంగా ముగిసింది.

## హౌరాలో ఎన్టీఆర్ శతజయంతి వేడుకలు





కలకత్తా నగరంలోని హౌరా ప్రాంతంలో ఎన్టీఆర్ శత జయంతి ఉత్సవాలు టిడిపి ఆధ్వర్యంలో నడుస్తున్న తెలుగు ప్రొఫెషనల్ వింగ్ ఘనంగా నిర్వహించింది.ఈ కార్యక్రమం ముఖ్య అతిధులుగా మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరావు , తెలుగు ప్రొఫెషనల్ వింగ్ అధ్యక్షురాలు తేజస్విని పొడపాటి, పి. సౌజన్య హాజరయ్యారు. ఎన్టీఆర్ జీవిత చరిత్ర ను ప్రదర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలుగు సినీ ప్రముఖులు రాఘవేంద్రరావు,చలసాని అశ్వని దత్ దృశ్య మాధ్యమం ద్వారా హాజరై అన్నతో ఉన్న సాన్నిహిత్యాన్ని పంచుకున్నారు. అలాగే తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు టీ.డి.జనార్ధన్ అన్న గొప్పతనాన్ని వివరించారు. ఎగు విద్యార్థి చాళుక్య అధ్వర్యంలో కలకత్తాలో నివసిస్తున్న తెలుగు విద్యార్థులు, ఎన్టీఆర్ అభిమానులు 250 మందికి పైన హాజరైయ్యారు.

## మహానీయుల మధురస్మృతిలో టిడిపి యూరప్ - ఐర్లాండ్ విభాగం

### ముఖ్య అతిథులుగా పాల్గొన్న కోడెల శివరామ్



విశ్వవిఖ్యాత నటసార్వభౌమ పద్మశ్రీ డా. నందమూరి తారక రామారావు శతజయంతి మరియు పలనాటి పులి డా. కోడెల శివప్రసాదరావు 75వ జయంతిని పురస్కరించుకొని తెలుగుదేశం పార్టీ యూరప్ - ఐర్లాండ్ విభాగం సభ్యుల ఆధ్వర్యంలో డబ్లిన్ నగరంలో జరిగిన కార్యక్రమంలో డా. కోడెల శివరాం ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆ సంధర్బంగా సభ్యులు ఎన్టీఆర్ మరియు కోడెల మధుర స్మృతులు, వారు జన్మభూమికి అందించిన సేవలు జ్ఞప్తి చేసుకొని పుష్పాంజలి ఘటించి ఘన నివాళి అర్పించారు. అనంతరం ముఖ్య అతిథితో సభ్యులు ఇష్టా గోష్ఠి నిర్వహించి వారి తండ్రి వలే డా.శివరాం కూడా ప్రజాసేవ చేసి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. తదనంతరం కోడెల కలల పంట కోటప్పకొండ మరియు ప్రభ యొక్క ప్రతిమను బహుకరించారు. కార్యక్రమం చివర్లో పసందైన విందుతో విజయవంతంగా ముగించారు. ఈ సమావేశానికి ఎన్నారై టీడీపీ రీజనల్ కోఆర్డినేటర్ డా.కిషోర్ బాబు చలసాని, ప్రెసిడెంట్ భాష్యం భరత్ ఆధ్వర్యంలో తెలుగు మహిళా నాయకురాలు దీప్తి, హిమజ, జ్యోతి జ్యోతిర్మయి జ్యోతి ప్రజ్వలన చేయుగా వెంకట కృష్ణ ప్రసాద్ కాట్రగడ్డ, శివ వేములపల్లి సభాధ్యక్షత వహించారు. ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులు రంగ గల్లా, బి. రాజేష్ పల్లేటి,జగన్ ముత్తుముల, ప్రసాద్ కొణిదల, నరేంద్ర ముప్పాళ్ల, అరుణ్, కృష్ణ మండల, కిషోర్ కొత్తపల్లి, కోటెప్ప, రామ్ వంగవోలు తదితర సభ్యులు పాల్గొన్నారు.

రాష్ట్రీయం

చైతన్యరథం

https://www.telugudesam.org/



రకరకాల పన్నులతో జలగలా పీల్చేస్తున్న ముఖ్యమంత్రి నిజస్వరూపం రాష్ట్ర ప్రజలకు అర్థమైంది. వచ్చే ఎన్నికల్లో సైకో ప్రభుత్వాన్ని తరిమికొట్టేందుకు సిద్ధంగా ఉన్నారు. ఇదే ఏకైక పరిష్కార మార్గం.
- నారా లోకేశ్, టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి

# రైతుల సమస్యలు పరిష్కరించేంత వరకు తగ్గేది లేదు



అవనిగడ్డ నియోజకవర్గంలోని రైతులు ఎదుర్కొన్న సమస్యలను పరిష్కరించే అంతవరకు తగ్గేది లేదని మాజీ ఉపసభాపతి బుద్ధ ప్రసాద్ పేర్కొన్నారు. మండలి బుద్ధప్రసాద్ ఆధ్వర్యంలో రైతులు, టీడీపీ శ్రేణులు సోమవారం ఆందోళన చేపట్టారు. రైతు సమస్యల పరిష్కారం కోరుతూ సోమవారం మోపిదేవిలో జరిగిన మహాధర్నా కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఆర్. బి. కే ద్వారా ధాన్యం కొనుగోలు చేపడతామని చెప్పిన ప్రభుత్వం ఆఫ్ లైన్ లో తోలిన ధాన్యాన్ని ఆన్ లైన్ చేయకుండా రైతులను ఇబ్బందులు పెడుతుందని అన్నారు. ఇటీవల కురిసిన వర్షాలకు పసుపు, మొక్కజొన్న రైతులు తీవ్రంగా నష్టపోయారని ప్రభుత్వం మద్దతు ధరకు వాటిని కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం నుంచి స్పష్టమైన ప్రకటన వచ్చే వరకు ఆందోళన విరమించేదిలేదని బైటాయించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నేతలు, రైతులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే చినరాజప్ప ఆధ్వర్యంలో ఆందోళన

వర్షం కారణంగా తడిచిన ధాన్యాన్ని, కల్లాల్లో ఉన్న ధాన్యాన్ని తక్షణమే ప్రభుత్వం కొనుగోలు చెయ్యాలని డిమాండ్ చేస్తూ పెద్దాపురం ఆర్డీవో కార్యాలయంలో వద్ద సోమవారం ఉదయం నుండి ఎమ్మెల్యే చినరాజప్ప ఆధ్వర్యంలో ఆందోళన చేపట్టింది. అనంతరం ఆర్డీవోకు వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రబాబు జిల్లాల పర్యటనలో అనేక వాస్తవ పరిస్థితులను తెలుసుకున్నారన్నారు. రైతులకు అండగా ఉండాలని టీడీపీ శ్రేణులకు అదేశాలిచ్చారు. ధాన్యంలో తేమ శాతం ఎక్కువగా ఉందని రేటు తగ్గిస్తున్నారని విమర్శించారు. ఇది సరైన పద్ధతి కాదని హెచ్చరించారు. తడిచిన ధాన్యాన్ని అరబెట్టేందుకు ప్రభుత్వం టార్పన్లు కూడా అందుబాటులో ఉంచలేదని ఆవేదన వ్యక్తం చేశారు.



ప్రభుత్వం దిగివచ్చి రైతులను ఆదుకుని ధాన్యానికి మంచి ధర ఇవ్వాలి. న్యాయం జరిగే వరకు టీడీపీ రైతులకు అండగా ఉంటామని రాజప్ప తెలిపారు.

# రైతాంగాన్ని ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలి

అకాల వర్షాలకు నిండా మునిగిన రైతాంగాన్ని ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని తెలుగుదేశం పార్టీ నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం ఉదయం చల్లపల్లిలోని తహసిల్దార్ కార్యాలయం ఎదుట చల్లపల్లి మండల టీడీపీ ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించి తహసీల్దార్ కె. గోపాలకృష్ణకు వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నేతలు, ప్రజాప్రతినిధులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## రైతులకు వెంటనే పంట నష్టపరిహారం ఇవ్వాలి



పి. గన్నవరం మండలంలో అకాల వర్షాలు వలన పంట నష్టపోయిన రైతులకు వెంటనే నష్టపరిహారం చెల్లించాలని డా. బి. ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా టీడీపీ ఎస్సి సెల్ కార్యదర్శి గోగి రమేష్ డిమాండ్ చేశారు. సోమవారం మండలంలోని మానేపల్లి గ్రామంలో మానేపల్లి తెలుగుదేశం పార్టీ గ్రామశాఖ ఆధ్వర్యంలో అకాల వర్షం వల్ల నష్ట పోయిన రైతులను పరామర్శించారు. పంట నష్టం గురించి అడిగి తెలుసుకుని, వెంటనే రైతులను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో పి. గన్నవరం మండల టీడీపీ ప్రధాన కార్యదర్శి పెచ్చెట్టి పెద్ద, మానేపల్లి గ్రామశాఖ అధ్యక్షులు యల్లమెల్లి రామ్మోహన్, కుడుపూడి సత్యనారాయణ, బోళ్ల కుమారస్వామి . మర్రెడ్డి వెంకటేశ్వరరావు, మోకా వసంతరావు, గోగి గిరిబాబు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్డీవో కార్యాలయం ఎదుట టీడీపీ నిరసన



జంగారెడ్డిగూడెం రెవిన్యూ డివిజన్ కార్యాలయం ఎదుట తెదేపా నాయకులు సోమవారం నిరసన వ్యక్తం చేశారు.
జంగారెడ్డిగూడెం బైపాస్ నందు శ్రీనివాసపురం, మైసన్నగూడెం, పుల్లేపూడి రహదారులను నిర్మించాలని అధికారులకు వినతి పత్రం అందించారు. ఎన్నో ఏళ్లుగా ఈ రహదారి పూర్తిగా ధ్వంసమైందని అన్నారు. పాలకులు నాయకులు స్పందించి రహదారులను బాగు చేయాలని తెలిపారు. జగన్ పాలనలో రాష్ట్ర రహదారులు దారుణంగా ఉన్నాయన్నారు.

## మాతమ్మ తిరునాళ్లకు పులివర్తి నాని పట్టు వస్త్రాల సమర్పణ



రామచంద్రాపురం మండలం, మిట్ట కండ్రిగ, పరమాల హరిజనవాడ నందు జరిగే మాతమ్మ తిరుణాళ్లకు చిత్తూరు పార్లమెంటరీ అధ్యక్షులు పులివర్తి నాని పట్టు వస్త్రాలను సమర్పించారు. చంద్రగిరి నియోజకవర్గ ప్రజలు ఆయురారోగ్య, ఐశ్వర్యాలతో, ఆనందంగా ఉండాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## టిడిపి నేతను పరామర్శించిన బత్యాల



అన్నమయ్య జిల్లా రాజంపేట నియోజకవర్గం నందలూరు మండలం మదన్మోహనపురం గ్రామ నివాసి టిడిపి నేత చుక్కా వెంకటయ్య అనారోగ్యంతో ఇంటి వద్ద బెడ్ రెస్ట్‌లో ఉండగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాజంపేట నియోజకవర్గ అభ్యర్థి(ఇంచార్జ్) బత్యాల చంగల్ రాయుడు వారి ఇంటికి వెళ్లి ఆయనను పరామర్శించారు. తగు జాగ్రత్తలు తీసుకొని త్వరగా కోలుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండలంలోని పార్టీ నాయకులు, కార్యకర్తలు భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# సంపాదకీయం

పార్టీ పాటలు

## నిధులున్నా లేకున్నా పథకాలు మాత్రం రెడీ

రాష్ట్రంలో జగన్ సర్కార్ పని తీరు పిట్ట కొంచెంబ కూత ఘనం అన్నట్టుగా తయారైంది. వస్తున్న రాబడి ఎటు పోతుందో అన్న విషయం పక్కన పెడితే నిధులున్నా లేకపోయినా ప్రచారం కోసం ఏదో ఒక పథకం ప్రారంభించడం. దానికి పైసా కూడా ఇవ్వకుండా ఆయా మాతృ సంస్థల నుంచి లాగేసుకొని అమలు చేయడం వైసిపి రివాజుగా మార్చుకుంది. ఇప్పుడు ఈ ఖాతాలోకి ఇంటర్ బోర్డు చేరింది. ప్రభుత్వం ప్రతిష్టాకరమని ప్రకటించుకున్న నాడు నేడు పథకం అమలుకు పిల్లల ఫీజు లే ఆధారమయ్యాయి. వారు కట్టిన ఫీజులను ఇంటర్ బోర్డు రూపాయి ,రూపాయి పేర్చుకుంటూ రాగా జగన్ ప్రభుత్వం ఒక దెబ్బతో మొత్తం నిధులను లాగేస్తోంది. ఎవరు అడగకపోయినా గొప్పల కోసం పోయి చేపట్టిన ఇంటర్ కాలేజీల్లో నాడు నేడు పథకానికి రాష్ట్ర సర్కార్ నిధులు మళ్ళించింది. ఇప్పటికే రెండు విడతల్లో రూ.110 కోట్లు నాడునేడుకు చెల్లించగా మరో రూ. 180 కోట్లు ఇవ్వాలని నిర్ణయించినట్లు విశ్వసనీయ సమాచారం. ఈ డబ్బులు కూడా ఇచ్చేస్తే ఇంటర్ బోర్డుకి మిగిలేది రూ. 20 కోట్లు మాత్రమే నన్న విషయం తెలిస్తే భవిష్యత్తులో ఇంటర్ బోర్డు పరిస్థితి ఎలా ఉండబోతుందో ఇట్టే ఊహించుకోవచ్చు. ఎన్నో దశాబ్దాలుగా పైసా, పైసా కూడా పెట్టుకుంటూ వస్తున్న ఫీజు డబ్బులను నాడుబి నేడు పథకం పేరుతో లాగేసుకావడం తో విద్యా శాఖ వర్గాల నుంచి కూడా తీవ్ర అభ్యంతరాలు వ్యక్తమవుతున్నాయి. ఇదే పరిస్థితి కొనసాగితే భవిష్యత్తులో టీలు, పేపర్లకు కూడా ప్రభుత్వం వైపు దీనంగా చూడాల్సిన పరిస్థితి వస్తుందేమోనన్న ఆందోళన విద్యాశాఖలో కనిపిస్తోంది. వచ్చే సంవత్సరం పుస్తకాల కొనడానికి డబ్బులు ఉన్నాయా లేదా అని చూసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఇలా ఉంటే ప్రభుత్వం పెద్దల ఆదేశాలతో అబ్బే అటువంటి పరిస్థితి ఏమీ లేదంటూ అధికారులు బింకం ప్రదర్శిస్తున్నారు. రాష్ట్రంలో 470 ప్రభుత్వం ఇంటర్ కాలేజీలు ఉన్నాయి. వాటిలో 430 కాలేజీలలో నాడునేడు పథకం కింద అభివృద్ధి చేయాలని వైసిపి సర్కార్ నిర్ణయించింది. ఇందుకోసం రూ. 288 కోట్లు అవసరమని అంచనా వేశారు. ముందు చూపు లేకుండా హడావిడిగా ప్రారంభించిన ఈ ఈ పథకానికి ప్రభుత్వం ఒక పైసా కూడా విడుదల చేయకపోవడం గమనార్హం. ప్రభుత్వం 100 డబ్బులు లేవు కాబట్టి ఇంటర్ బోర్డు నిధులను అందుకోసం వినియోగించాలని ప్రభుత్వం ఏకపక్షంగా నిర్ణయం తీసుకుంది, దీని కోసం ప్రభుత్వం కొంత నిమిత్తం ఇస్తుందని, కొంత బోర్డు నుంచి తీసుకుంటుందని తొలుత భావించారు. కానీ ఇప్పుడు 100% నిధులు ఇంటర్ బోర్డువేనని ప్రభుత్వం తేల్చేసింది. మొదట రూ. 90 కోట్లు ఇంటర్ బోర్డు నాడు నేడు కు ఇచ్చింది. ఇటీవల మరో రూ. 20 కోట్లు బదిలీ చేసింది. ప్రభుత్వం అంచనాల ప్రకారం మరో రూ180 కోట్లు కావాలి. ఇంటర్మీడియట్ ఉద్యోగుల జీతాలకు తప్ప ప్రభుత్వం ఇతర ఇతర నిధులు ఇవ్వదు. అలాగే ఇంటర్ బోర్డులో అన్ని నిధులను ఎప్పుడు తీసుకోదు. కానీ జగన్ ప్రభుత్వం మాత్రం నాడు నేడు కోసం ఇంటర్ బోర్డు నిధులు తీసుకుని ఖర్చు చేస్తూ ఇది తమ ఘనతగా చాటుకోవటం విచిత్రంగా ఉంది. వైసీపీ నాడు నేడు పథకాన్ని ప్రభుత్వం ప్రతిష్టాకరమైనదిగాప్రభుత్వం ప్రతిష్టాకరమైంది గా చెప్పుకుంటుంది గాని పైసా మాత్రం విదిల్చిన పాపానికి పోవడం విడ్డూరంగా ఉంది. డిగ్రీ కాలేజీల్లోనూ నాడుబనేడు అమలు చేయాలని సర్కార్ ఆలోచన చేస్తున్నది. దీనితో తమ నిధులను కూడా ప్రభుత్వం లాగేస్తుందేమోనని యూనివర్సిటీలు, కాలేజీలు భయపడే పరిస్థితులు ప్రస్తుతం నెలకొన్నాయి.

# జోరు తగ్గని భారతీయ స్టాక్ మార్కెట్లు

విదేశీ మదుపరులు తమ పెట్టుబడులను తరలించడం ద్వారా నెలల తరబడి జోరు మీద ఉన్న స్టాక్ మార్కెట్లో ఎంఎస్సీఐ, హెచ్ డి ఎఫ సి సర్దుబాట్లతో అమెరికా ఫెడరల్ బ్యాంకు బ్యాంకు వడ్డీ రేట్లు పెంపు, అంతర్జాతీయ మార్కెట్లకు బలహీనంగా ఉన్నప్పటికీ వారాంతంలో స్టార్ట్ మార్కెట్లో ఒక మాస్టర్ లాభాలతో ముగిశాయి. స్వదేశీ మధుపరుల పెట్టుబడులు నిరంతరాయంగా తరలించడం. క్రూడ్ ఆయిల్ ధరలు తగ్గడం వంటి కారణాలతో వచ్చే వారాలలో భారతీయ షేర్ మార్కెట్లో దూసుకుపోతాయని ఎన్నడూ లేనంతగా స్టాక్ మార్కెట్లలో బుల్ పరుగులు తీస్తుందని భావిస్తున్నారు. పరిస్థితులు ఇలా ఉన్నప్పటికీ నిఫ్టీ కేవలం 0.02 శాతం మాత్రమే పెరిగి వారాంతంలో 18,069 పాయింట్లు వద్ద ముగిసింది. సెన్సెక్స్ 0.10 శాతం దిగ జారింది. పరిస్థితులు ఎలా ఉన్నప్పటికీ మిడ్ క్యాప్ సూచీలు మాత్రం ఆశించిన ఆ దానికంటే ఎక్కువ లాభాలనే అర్జించాయి. మిడ్ క్యాప్, స్మాల్ క్యాప్ సూచీలు కూడా 1.1. 0.6% పురోగతిలో పయనించాయి. మే నెలలో ఇప్పటి వరకు విదేశీ మదుపరులు రూ.5, 527 కోట్లు విలువైన షేర్లుకొనుగోలు చేశారు. విదేశీ మదుపరులు మార్చి నెలలో రూ. 1997.70 కోట్లు, ఏప్రిల్ లో రూ.5.711.80 కోట్ల రూపాయల విలువైన షేర్లను కొనుగోలు చేయుటం విశేషం. తయారీ రంగంలో ఏప్రిల్ లో జీఎస్టీ వసూళ్లు భారీగా ఉండటం విదేశీ మదుపరుల ఉత్సాహానికి కారణంగా చెప్పుకోవచ్చు. 2023 సంవత్సరంలో సాధారణ వర్షపాతం నమోదు అవుతుందని భారతీయ వాతావరణ శాఖ అంచనాలు, వర్షాకాలంలో మొత్తంలో సాదారణ వర్షపాతం నమోదైతే వర్షాకాల సమయంలో ఏర్పడి తుపానుల వల్ల కరువు పరిస్థితులు ఏర్పడవచ్చునని దాని వల్ల వ్యవసాయ ఉత్పత్తి తగ్గవచ్చునని భావిస్తున్నారు. దీనితో ధరలు బాగా పెరగవచ్చనని కూడా అంచనా వేస్తున్నారు. నినో వంటి పరిస్థితులు గత ఏడాది ఆఖరులో సంభవించినప్పటికీ నాలుగేళ్లతో పోల్చుకుంటే మంచి వర్షాలు కురవ వచ్చునని వాతావరణ శాఖ అంచనా వేస్తున్నారు. అయితే ఈ అంచనాలు నిర్దిష్టం కాకపోవచ్చు కూడా. భారతదేశం విషయానికి వస్తే నినో సంవత్సరంలో సైతం మంచి వర్షాలే కురిసాయి. అలాగే నినో ప్రభావం లేనప్పుడు కూడా వర్షపాతం అంతగా లేకపోవడం కూడా గమనించదగ్గ విషయం. వరుసగా మూడు వారాలపాటు క్రూడ్ ఆయిల్ ధరలు పడిపోవడం, అమెరికా ఫెడరల్ బ్యాంకు వడ్డీ రేట్లు పెంచడం, అమెరికాలో బ్యాంకింగ్ రంగ సంక్షోభం నెలకొన్న సంక్షోభం వంటి కారణాలు ఆర్థిక స్థితిగతులను మందగింప చేస్తాయని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు కూడా. అలాగే క్రూడ్ ఆయిల్ ధరలు తగ్గుతాయని భావిస్తున్నారు. క్రూడ్ ఆయిల్ ధరలు తగ్గుతాయి అన్నది భారతదేశానికి శుభవార్తగానే చెప్పుకోవాలి. ఎందుకంటే భారతదేశంలో 80% చమురు దిగుమతులపైనే ఆధారపడి ఉంది. ఇటీవల బాగా తగ్గిన ఆయిల్ ధరల పరిస్థితి అలాగే కొనసాగవచ్చునని కూడా ఆర్థిక నిపుణులు భావిస్తున్నారు. ఈ పరిస్థితుల అన్నింటిని గమనంలోకి తీసుకుంటే రానున్న రోజులు భారతదేశ మార్కెట్లకు శుభ సూచకంగానే ఉంటాయని భావించాలి.




చెరుకూరి కుటుంబరావు

# యజ్ఞం అనే పవిత్ర కార్యక్రమం అభాసుపాలు

### టిడిపి బ్రాహ్మణ సాధికార సమితి రాష్ట్ర కన్వీనర్ బుచ్చి రాంప్రసాద్

యజ్ఞం అనే పవిత్ర కార్యక్రమాన్ని కూడా జగన్మోహన్ రెడ్డి అభాసుపాలు చేస్తున్నారని టీడీపీ బ్రాహ్మణ సాధికార సమితి రాష్ట్ర కన్వీనర్ బుచ్చి రాంప్రసాద్ ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ హిందూ సాంప్రదాయాల్లో భార్య పక్కన లేకుండా ఎవరూ శుభకార్యాలు చేయరు. హిందూ మతంపై కనీస గౌరవం, మర్యాదలు లేకుండా జగన్ వ్యవహరిస్తున్నారు. సర్వప్రాణకోటికి ఉపకారం చేయాలనే ఉద్దేశంతో యజ్ఞ, యాగాలు చేస్తారు. యజ్ఞాన్ని కూడా వైసీపీ నాయకులు రాజకీయం చేస్తున్నారు. తిరుమల పుణ్యక్షేత్రంలో శ్రీవారికి పట్టువస్త్రాలు సమర్పించడానికి చంద్రబాబునాయుడు సతీసమేతంగా వెళితే... జగన్ ఒక్కరే వెళ్లారు. హిందువుల పద్ధతులకు తిలోదకాలు పలికారు. భార్యాసమేతంగా చేస్తేనే దానికి ఫలితం. ఈ నాలుగు సంవత్సరాల్లో 4 సార్లు పట్టు వస్త్రాలు ఇవ్వడానికి సతీ సమేతంగా వెళితే ఒక్కసారికూడా సతీసమేతంగా వెళ్లలేదు. ఒంటిమిట్టలో రాములవారి కల్యాణోత్సవంలో ఒక్కసారి కూడా జగన్ తన భార్యాసమేతంగా వెళ్లలేదు. ఛార్జ్ షీట్ లో జగన్ తన మతం క్రిస్టియన్ అని రాశాడు. అన్యమతస్థులు ఎవరైనా తిరుమలకు వెళితే పుస్తకంలో తనకు హిందూ మతంపై నమ్మకం, గౌరవం ఉందని సంతకం పెట్టాల్సివుంటుంది. ఆ ఆచారానికి తిలోదకాలిచ్చారు. ముఖ్యమంత్రి మామ చనిపోయినప్పుడు క్రిస్టియన్ మతాచారం ప్రకారం కొవ్వొత్తులు పెట్టడం జరిగింది. సీతమ్మవారు అడవులకు వెళ్లే సమయంలో రాముడు



అశ్వమేథయాగం చేసినప్పడు బంగారు సీతమ్మ విగ్రహాన్ని ఏర్పాటు చేసి యజ్ఞం చేశారు. హిందూ సాంప్రదాయం ప్రకారం యజ్ఞాల్లో భార్యకుండే విలువ అటువంటిది. నేడు విజయవాడలో నిర్వహిస్తున్న యజ్ఞానికి భారతిరెడ్డి పాల్గొనడానికి సుముఖత చూపకపోతే హిందూ సాంప్రదాయాన్ని కాపాడటం కోసం ఆమె బంగారు విగ్రహం చేయించి ఆ విగ్రహంతో పాల్గొంటారా? ధనిక సీఎం అని చెప్పుకుంటున్న జగన్ రెడ్డి భారతీ బంగారు విగ్రహంతో యజ్ఞంలో పాల్గొంటారా? లేక ఫొటోతో పాల్గొంటారా?

# ప్రజావాణి

చైతన్యరథం
https://www.telugudesam.org/

ప్రభుత్వానికి రైతులను ఆదుకోవాలని చిత్తశుద్ధి లేదు. జొన్న, మొక్కజొన్న పంటలు తడిసి మొలకెత్తాయి. సీఎం జగన్ కేవలం ధాన్యం కొనుగోలు గురించి మాత్రమే మాట్లాడారు. మిగతా పంటలు వేసి నష్టపోయిన రైతుల గురించి ఏం చెబుతారు. మంత్రులు, ఎమ్మెల్యేలు క్షేత్రస్థాయిలో పరిశీలన చేయలేదు. - ఆలపాటి రాజా



## అల్లూరి సీతారామరాజు విగ్రహా ప్రతిష్ట



కొమరాడ మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటుచేసిన విగ్రహాన్ని కురుపాం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ జగదీశ్వరి, మాజీ మంత్రి విజయరామరాజు పూలమాల వేసి ఆవిష్కరించారు. మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు 99వ వర్ధంతి సందర్భంగా విగ్రహ ఆవిష్కరణ చేయడం ఆనందించ తగ్గ విషయమని ఇంచార్జ్ జగదీశ్వరి అన్నారు. అల్లూరిని ఆదర్శంగా తీసుకుని యువత ముందుకు సాగాలని ఆమె పిలుపునిచ్చారు.

## అల్లూరికి ఘన నివాళి

మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు వర్ధంతి సందర్భంగా గరుగుబిల్లి మండల తెలుగుదేశం పార్టీ కన్వీనర్ అక్కేన మధుసూదన రావు ఘన నివాళులు అర్పించారు. నాగూరు గ్రామంలో అల్లూరి సీతారామరాజు విగ్రహానికి మధుసూదన్ రావు పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్రిటీష్ వారి దోపిడీ నుంచి విముక్తి కలిగించేందుకు ఆయన చేసిన పోరాటం స్ఫూర్తిదాయకం అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

## జగన్‌ను ఇంటికి సాగనంపాలి



రాష్ట్రంలో అరాచక పాలన సాగిస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని ఇంటికి సాగనంపాలని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యవర్గ కార్యదర్శి కరణం శివరామకృష్ణ పిలుపునిచ్చారు. గజపతినగరం మండలంలోని బంగారమ్మపేట గ్రామంలో ఇదేం కర్మ మన రాష్ట్రానికి అనే కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న శివరామకృష్ణ మాట్లాడుతూ గత నాలుగేళ్లుగా రాష్ట్రంలో అభివృద్ధి శూన్యమైందన్నారు. రాష్ట్రంలో ఉన్న ప్రతి ఒక్కరి పైన సగటున రెండు లక్షల రూపాయలు ఆర్థిక భారం ఉందన్నారు. రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని కండ మెజార్టీతో గెలిపించాలని కోరారు. అంతకుముందు శివరామకృష్ణకు ప్రజలు ఘన స్వాగతం పలికారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్ భీమవరంలో 'ఇదేం ఖర్మ'



బుచ్చయ్య పేటమండలం ఆర్ భీమవరం గ్రామంలో జాతీయ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు శ్రీ నారా చంద్రబాబునాయుడు రాష్ట్రవ్యాప్తంగా ప్రతి నియోజకవర్గంలో ప్రజల వద్దకు వెళ్లి వాళ్ళ సమస్యలను తెలుసుకోవాలని అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన ఇదేం కర్మ - మా రాష్ట్రానికి కార్యక్రమం నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో భాగంగా నియోజకవర్గ ఇందార్జ్ బత్తుల తాతయ్య బాబుగారు, బుచ్చయ్యపేట మండల పార్టీ అధ్యక్షులు గోకివాడ కోటేశ్వరరావు గారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయడం జరిగింది.

## వైసీపీ ప్రభుత్వంలో దగాపడింది దళితులే: ఆనందబాబు



దళితులకు జరుగుతున్న అన్యాయాలపై ప్రతిపక్ష టీడీపీ గత నాలుగేళ్లుగా పోరాటం చేస్తోందని మాజీ మంత్రి నక్కా ఆనందబాబు అన్నారు. సోమవారం ప్రజా గాయకుడు పీ.వి రమణ రచించిన దళిత ద్రోహి జగన్ రెడ్డి అనే పాటను నక్కా ఆనందబాబు విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... టీడీపీ పోరాటాలకు ప్రజా సంఘాలు, దళిత సంఘాలు మద్దతు ఇస్తున్నాయన్నారు. దళితులకు టీడీపీ తీసుకువచ్చిన 27 పథకాలు తీసేశారని మండిపడ్డారు. వైసీపీ ఎంతో మంది దళితులను పొట్టనబెట్టుకున్నారని మండిపడ్డారు. నూటికి 80 శాతం మంది దళితులు జగన్‌కు ఓటు వేశారని.. అయితే వైసీపీ ప్రభుత్వంలో దగాపడింది దళితులే అని అన్నారు. అంబేద్కర్ పేరు తీయడాన్ని వైసీపీలో ఉన్న దళిత మంత్రులు, ఎమ్మెల్యేలు సమర్థిస్తున్నారన్నారు. సబ్ ప్లాన్ నిధులతో దళిత వాడల్లో టీడీపీ వేల కిలోమీటర్లు రోడ్లు వేసిందని చెప్పుకొచ్చారు. వైసీపీ కనీసం 8 మీటర్లు రోడ్డు వేసిందా అని ప్రశ్నించారు. అమ్మఒడి పేరుతో ఇంట్లో ఒకరికి ఇస్తే మిగతా పిల్లలు పనులకు వెళ్లాలా అని నిలదీశారు. అచ్చెన్న, సుధాకర్ ఇలా ఎంతో మంది దళితుల చావుకు వైసీపీ కారణం అయిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. రమణ రచించిన ఈ పాట ద్వారా దళితుల్లో చైతన్యం రావాలని నక్కా ఆనందబాబు పేర్కొన్నారు.



సత్య సాయి జిల్లా, సోమవారం కలెక్టరేట్ లో బుక్కపట్నం మండలం లో రోడ్డు వైండింగ్ లో భాగంగా పలు గ్రామాలలో భూములు ఇళ్లు ఉద్యానవన పంటలను కోల్పోయిన వారికి తగిన ఆర్థిక సాయం అందించాలని జాయింట్ కలెక్టర్ కు వినతి పత్రం అందించిన మాజీ మంత్రి పల్లె రఘునాథ రెడ్డి

## పేదలకు కడుపు నింపడమే టీడీపీ సిద్ధాంతం

పేదలకు కూడు, గూడు, గుడ్డ కల్పించడమే టీడీపీ సిద్ధాంతమని, అందులో భాగంగా అన్నాక్యాంటీను ఏర్పాటు చేసి పేదల ఆకలి తీరుస్తామని టిడిపి నియోజకవర్గ యువ నాయకులు, సర్పంచ్ ల సంఘ జిల్లా అధ్యక్షులు గొండు శంకర్ అన్నారు. టీడీపీ యువ నాయకులు, సర్పంచ్ ల సంఘ జిల్లా అధ్యక్షులు గొండు శంకర్ ఆధ్వర్యంలో నడుస్తున్న అన్నా క్యాంటీన్ శనివారం 19వ రోజు కొనసాగించారు. అలాగే పాత బస్టాండ్ లో ఐదో రోజు కూడా అన్న క్యాంటీన్ ను నిర్వహించారు.

## జగన్ చేతకాని పాలనతో అమాయకులు బలి: ధూళిపాళ్ల



ఆర్థిక ఇబ్బందులతో పంచాయతీ మహిళా సర్పంచ్ ఆత్మహత్య విషయమై టిడిపి నాయకులు ధూళిపాళ్ల నరేంద్ర సోషల్‌మీడియా ద్వారా స్పందించారు. పంచాయతీ ఎన్నికల్లో డబ్బు ఖర్చు, చేసిన పనులకు బిల్లులకు డబ్బు రాకపోగా తీవ్ర ఆర్థిక ఇబ్బందులతో మహిళా సర్పంచ్ ఆత్మహత్య చేసుకోవడం దారుణమన్నారు. ప్రభుత్వమే నైతిక బాధ్యత వహించాలన్నారు. " పంచాయితీ ఎన్నికల్లో అడ్డగోలుగా గ్రామ పంచాయితీలు కైవసం చేసుకొని పంచాయితీ భవనాలకు, వాటర్ ట్యాంకులకు జగన్ ఫోటోలు పెట్టి వైసిపి రంగులు వేసి మళ్ళీ కోర్టు మొట్టికాయలతో మళ్ళీ రంగులు మార్చటం మినహా గ్రామాల్లో ఒక్క అభివృద్ధి కార్యక్రమము చేపట్టక 14,15 ఫైనాన్స్ నిధులు, గ్రామ సంఘాల నిధులతో సహా అన్నీ ప్రక్కదారిన మళ్లించి గ్రామ పంచాయితీ వ్యవస్థలను నిర్వీర్యం చేయటమే కాక నిన్ను నమ్ముకొని ఎన్నికల్లో పోటీ చేసిన వార్డు సభ్యులు, పంచాయితీ ప్రెసిడెంట్‌లను గ్రామాల్లో ప్రజల ముందు చేతకాని వాళ్ళని చేసి పాము తన పిల్లలను తానే తిన్నట్లు చేసి వారి ఆత్మాభిమానాన్ని వారి ప్రాణాలను బలిచేశావ్ జగన్" అని సోషల్ మీడియా ద్వారా విమర్శించారు.



రాజమండ్రి సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి భవానీని సోమవారం అనపర్తి మాజీ ఎమ్మెల్యే టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి టిడిపి నేత ఎంపీ రామ్మోహన్ నాయుడుతో కలిసి పరామర్శించారు. ఎమ్మెల్యే భవాని భర్త, మావయ్యా ఆదిరెడ్డి వాసు, ఆదిరెడ్డి అప్పారావు లను అరెస్టు చేయడాన్ని వారు తీవ్రంగా తప్పుపట్టారు. ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు పాల్గొన్నారు



తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలకు ఎన్నికలు కమిషన్ పూర్తిగా సన్నద్ధం అయ్యింది. ఈ సారి ఎన్నికల్లో అత్యాధునిక ఎం-3 యంత్రాలను పూర్తిస్థాయిలో వినియోగిస్తాం. ప్రతి 1500 ఓటర్లకు ఒక పోలింగ్ బూత్ ఏర్పాటు చేస్తాం. -వికాస్ రాజ్, ఎన్నికల అధికారి

# సంక్షోభంలో వసుంధర రాజె సహకారం

## మరో ఇద్దరు ఎమ్మెల్యేలు కూడా!

## రాజస్థాన్ ముఖ్యమంత్రి అశోక్ గెహ్లాట్ వెల్లడి

కాంగ్రెస్ ప్రభుత్వానికి ముగ్గురు ఎమ్మెల్యేలు అండగా ఉండి కాపాడిన అంశం బయటపడింది. ఈ విషయాన్ని రాజస్థాన్ ముఖ్యమంత్రి అశోక్ గెహ్లాట్ స్వయంగా చెప్పారు. 2020లో కాంగ్రెస్ పార్టీలో తిరుగుబాటు వచ్చిన సమయంలో తన ప్రభుత్వాన్ని మాజీ ముఖ్యమంత్రి వసుంధర రాజే సహా మరో ఇద్దరు బీజేపీ శాసనసభ్యులు నిలబడడానికి సహకరించారని ఆయన వెల్లడించారు. 2020 జూలై 18న అశోక్ గెహ్లాట్‌పై అప్పటి డిప్యూటీ సచిన్ పైలట్, మరో 18 మంది కాంగ్రెస్ ఎమ్మెల్యేలు తిరుగుబాటు చేశారు. పార్టీ హైకమాండ్ జోక్యంతో నెల రోజుల పాటు కొనసాగిన సంక్షోభానికి అప్పట్లో తెరపడింది.

రాజస్థాన్ ముఖ్యమంత్రి అశోక్ గెహ్లాట్ ఆదివారం ఆశ్చర్యకరమైన ఒప్పుకున్నారు. మాజీ సీఎం వసుంధర రాజే, మరో ఇద్దరు భారతీయ జనతా పార్టీ (బిజెపి) నాయకులు 2020లో కాంగ్రెస్ ఎమ్మెల్యేల తిరుగుబాటు సమయంలో



తన ప్రభుత్వాన్ని రక్షించడంలో సహాయపడ్డారని అన్నారు.ఎలాంటి ఒత్తిళ్లు లేకుండా తమ బాధ్యతను నిర్వర్తించాలంటే బీజేపీ నుంచి తీసుకున్న డబ్బును తిరిగి ఇవ్వాలని కాంగ్రెస్ రెబల్ ఎమ్మెల్యేలపై ఆయన మండిపడ్డారు. ఆ తర్వాత పైలట్‌ను ఉప ముఖ్యమంత్రి, రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్ష పదవి నుంచి తొలగించారు. ధోల్‌పూర్‌లో జరిగిన ఓ కార్యక్రమంలో గెహ్లాట్ మాట్లాడుతూ, మాజీ ముఖ్యమంత్రి వసుంధర రాజే, మాజీ అసెంబ్లీ స్పీకర్ కైలాష్ మేఘువాల్, ఎమ్మెల్యే శోభారాణి కుష్వా మద్దతు వల్లే తన ప్రభుత్వం కాపాడుకోగలిగామని చెప్పారు. అమిత్ షా, గజేంద్ర సింగ్ షెకావత్, ధర్మేంద్ర ప్రధాన్ కలిసి తన ప్రభుత్వాన్ని పడగొట్టడానికి కుట్ర పన్నారని, వారు రాజస్థాన్‌లో డబ్బు పంపిణీ చేశారని, వారిప్పుడు డబ్బును తిరిగి తీసుకోవడం లేదని ఆరోపించారు. అయితే గెహ్లాట్‌తో కుమ్మక్కయ్యారనే ఆరోపణలను రాజే తోసిపుచ్చారు. ఇంకా ఆమె అవినీతి ఆరోపణలపై సచిన్ పైలట్‌ను తప్పు పట్టారు. కొంతమంది తప్పుడు ప్రకటనలు చేయకుండా శాంతిని పొందలేరని అన్నారు.

# బోటు ఫుల్, లైఫ్ జాకెట్లు నిల్!

## బోటు యజమానిపై నిర్దయ కేసు

## తనూర్‌లో పడవ బోల్తా: 22 మంది జలసమాధి



కేరళ రాష్ట్రంలో ఆదివారం పర్యాటక పడవ బోల్తా పడటంతో కనీసం 22 మంది జలసమాధి అయ్యారు. ఈ సంఘటన మలప్పురం జిల్లాలోని తీరప్రాంత పట్టణమైన తనూర్‌లో జరిగింది. సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. దాదాపు 40 మంది ప్రయాణికులతో ప్రయాణిస్తున్న పడవ స్థానిక కాలమానం ప్రకారం ఆదివారం సాయంత్రం 7 గంటలకు కిక్కిరిసిపోయి బోల్తా పడిందని మలప్పురం జిల్లా జూనియర్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ అబ్దుల్ నాజర్ తెలిపారు. 22 మృతదేహాలు లభ్యమయ్యాయని, అందులో మహిళలు, పిల్లలున్నారని. రెస్క్యూ ఆపరేషన్ ఇంకా కొనసాగుతున్నాయని మలప్పురం సీనియర్ అగ్నిమాపక అధికారి మూసా వడకేతిల్ సోమవారం తెలిపారు. తానూర్‌లోని తూవల్ తీరం బీచ్ దగ్గర టూరిస్ట్ బోట్ బోల్తా పడటానికి కారణం ఏమిటనేది స్పష్టంగా తెలియరాలేదు. రెస్క్యూ ప్రయత్నాలను సమన్వయం చేయడంలో సహాయం చేస్తున్న రాష్ట్ర క్రీడలు, మత్స్య శాఖ మంత్రి వి అబ్దురహిమాన్ మాట్లాడుతూ, బాధితుల్లో ఎక్కువ మంది పాఠశాల సెలవుల్లో ఉన్న పిల్లలేనని చెప్పారు. బోటు బురద నీటిలో దిక్కుకోవడంతో మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉందని, లోపల చిక్కుకున్న వారిని రక్షించేందుకు బయటకు తీస్తున్నామని అబ్దురహిమాన్ ఆదివారం రాత్రి విలేకరులకు తెలిపారు. ఈ ప్రమాదం పట్ల ప్రధాని నరేంద్ర మోదీ దిగ్భ్రాంతి వ్యక్తంచేశారు. సోమవారం ఈ ప్రాంతాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి సందర్శించారు. సోమవారం అధికారిక సంతాప దినంగా ప్రకటించినట్లు ప్రెస్ ట్రస్ట్ ఆఫ్ ఇండియా వార్తా సంస్థ నివేదించింది. చాలామంది ప్రయాణికులకు సేఫ్టీ లైఫ్ జాకెట్లు లేవని, బోటులో రద్దీ ఎక్కువగా ఉందని ప్రాణాలతో బయటపడిన వారు ఆరోపించారు. పడవకు భద్రతా ప్రమాణపత్రం కూడా లేదని ఎన్‌డీటీవీ వెబ్‌సైట్ తన నివేదికలో పేర్కొంది. పడవ యజమానిపై పోలీసులు నిర్భయ హత్యానేరం కింద కేసు నమోదు చేశారు.

## రెజ్లర్లకు రైతుల సంఘీభావం



డబ్ల్యూఎఫ్ఐ చీఫ్ బ్రిజ్ భూషణ్ శరణ్‌సింగ్‌పై లైంగిక వేధింపులకు పాల్పడ్డారని ఆరోపిస్తూ ఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద నిరసనలు తెలుపుతున్న రెజ్లర్లకు మద్దతుగా ఆదివారం రైతులు ర్యాలీ నిర్వహించారు. ఖాప్ పంచాయతీ నాయకులు ఈ విషయాన్ని పరిశీలించాలని ప్రభుత్వానికి 15 రోజుల గడువు ఇచ్చారు. జంతర్ మంతర్ వద్ద నిరసన తెలిపిన రెజ్లర్లు క్యాండిల్‌లైట్ మార్చ్ నిర్వహించారు. డబ్ల్యూఎఫ్ఐ చీఫ్, బిజెపి ఎంపి బ్రిజ్ భూషణ్ శరణ్ సింగ్‌పై లైంగిక వేధింపుల ఆరోపణలపై ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద భారత అగ్రశ్రేణి రెజ్లర్లు కొందరు నిరసనలు చేస్తున్నారు. రైతులు, సంయుక్త కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో ఆందోళన చేస్తున్న వారికి మద్దతుగా దేశవ్యాప్త నిరసనల నేపథ్యంలో ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద భద్రతను పెంచారు. పంజాబ్, హర్యానా, ఢిల్లీ, ఉత్తరప్రదేశ్ నుంచి పలువురు రైతు నాయకులు జంతర్ మంతర్ వద్ద నిరసన ప్రదేశాన్ని సందర్శించారు. ఉత్తరప్రదేశ్, రాజస్థాన్, హర్యానాకు చెందిన ఖాప్ పంచాయితీ నాయకులు నిరసన చేస్తున్న మల్లయోధులకు మద్దతుగా జంతర్ మంతర్ వద్దకు పాదయాత్రగా వచ్చారు. రెండు రోజుల్లో రెజ్లర్ల డిమాండ్లకు ప్రభుత్వం స్పందించకపోతే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని రైతు కార్యవరణ బృందం హెచ్చరించింది.

## వలస బాటలో మణిపూర్

హింసాకాండతో అట్టుడుకుతున్న మణిపూర్ నుంచి జనం ఇతర సురక్షిత ప్రాంతాలకు వలస పోతున్నారు. ఇదే అదనుగా తీసుకుని సందట్లో సడేమియా అన్నట్లు విమాన చార్జీలకు ఎక్కడలేని రెక్కలు వచ్చాయి. ఇంఫాల్-కోల్‌కతా, ఇంఫాల్-గౌహతి మార్గాల్లో విమాన టిక్కెట్ల ధరలు విపరీతంగా పెరిగాయి.2,500 రూపాయలున్న విమాన టికెట్ ధర 25వేల రూపాయలకు పెరిగింది. మే 3 నుంచి జాతి ఉద్రిక్తతలతో దెబ్బతిన్న మణిపూర్ నుంచి వలసపోయే వారి సంఖ్య పెరిగింది. హింసాత్మక మణిపూర్‌లో 23,000 మందికి పైగా పౌరులను రక్షించినట్లు రక్షణ మంత్రిత్వ శాఖ ప్రతినిధి ఒక ప్రకటనలో తెలిపారు. ఇండిగో,ఎయిర్ ఏషియా సహా అనేక విమానయాన సంస్థలు ప్రయాణీకుల డిమాండ్‌తో తమ విమాన ప్రయాణ ఛార్జీలను పెంచాయి. సాధారణంగా ఇంఫాల్, కోల్‌కతా మధ్య విమాన ఛార్జీ వన్ వేలో ప్రయాణించే వ్యక్తికి రూ. 2,500 నుంచి రూ. 5,000 వరకు ఉండేది. ఇంఫాల్ నుంచి గౌహతి వెళ్లే విమానానికి కూడా ఇదే ఛార్జీ వర్తిస్తుంది. ఈ మార్గంలో వన్‌వే ప్రయాణానికి ప్రస్తుత ఛార్జీ రూ.12,000 నుంచి రూ.25,000 వరకు పెరిగింది. అదే సమయంలో ఇంఫాల్ నుంచి గౌహతి వెళ్లేందుకు వన్‌వే టికెట్ ధర రూ.15,000కి పెరిగింది.

## వలస కార్మికులపై పిటిషన్ కొట్టివేత

తమిళనాడులో బిహార్ వలసదారులపై దాడికి గురవుతున్నట్లు 'నకిలీ' వీడియోలను ప్రచారం చేశారని ఆరోపిస్తూ ఎఫ్ఐఆర్‌లను పాట్నాకు బదిలీ చేయాలని యూట్యూబర్ మనీష్ కశ్యప్ దాఖలు చేసిన పిటిషన్‌పై జోక్యం చేసుకోవడానికి సోమవారం సుప్రీంకోర్టు నిరాకరించింది. 'మాకు ఇక్కడ తీవ్రమైన రిజర్వేషన్లు ఉన్నాయి. ఇవి స్థిరమైన రాష్ట్రాలు. తమిళనాడు లాంటి రాష్ట్రం. మీరు ఏదైనా సృష్టించి, ఆ రాష్ట్రంలో అశాంతిని కలిగించే యత్నాలు చేస్తారు.

## కూలిన మిగ్: ఇద్దరు పౌరుల మృతి

భారత వైమానిక దళానికి చెందిన మిగ్-21 యుద్ధ విమానం సోమవారం రాజస్థాన్‌లోని హనుమాన్‌గఢ్ జిల్లాలో కుప్పకూలిందని, కనీసం ఇద్దరు పౌరులు మరణించారని, అనేక మంది గాయపడ్డారని పోలీసులు తెలిపారు. విమానం పైలట్ సురక్షితంగా ఉన్నట్లు జిల్లా కలెక్టర్ రుక్మణి రియార్ తెలిపారు. హనుమాన్‌ఘర్ జిల్లాలోని పిలిబంగా ప్రాంతంలో జరిగిన విమాన ప్రమాదంలో ఇద్దరు మరణించారని, చాలా మంది గాయపడ్డారని బికనీర్ ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ ఓం ప్రకాష్ తెలిపారు. పైలట్ మానవ ప్రాణనష్టాన్ని నివారించడానికి అన్ని ప్రయత్నాలు చేశాడు .గ్రామ శివార్లలో విమానాన్ని క్రాష్-ల్యాండ్ చేశాడు. పౌర మరణాల సంఖ్య పెరిగే అవకాశం ఉందని అదనపు పోలీసు సూపరింటెండెంట్ జస్సరామ్ బోస్ తెలిపారు.

ప్రపంచం

చైతన్యరథం

https://www.telugudesam.org/

"బ్రిటన్‌లోని ప్రతిష్ఠాత్మక విశ్వవిద్యాలయాల్లో ప్రవేశాలు పొందిన మీ ప్రతిభ, సాధించిన విజయాలకు భారత్ గర్విస్తోంది. భారతదేశానికి మంచి రాయబారులుగా మీ పాత్ర పోషించండి".

- జగదీప్ ధన్‌ఖడ్ , భారత ఉప రాష్ట్రపతి



# కశ్మీర్‌పై చర్యలే శాంతి విఘాతకాలు

దావూద్‌ను అప్పగిస్తే పరిస్థితులు చక్కబడతాయా?

'ఇండియా టుడే' ఇంటర్వ్యూలో పాక్ విదేశాంగమంత్రి

కశ్మీర్‌లో భారతదేశం అనుసరిస్తున్న విధానం వల్ల భారత్-పాక్ మధ్య శాంతియుత వాతావరణం స్తంభించిందని పాక్ విదేశాంగ మంత్రి బిలావల్ భుట్టో జర్దారీ విమర్శించారు. ఇండియా టుడేకు ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో కరాచీలో నివసిస్తున్న అండర్ వరల్డ్ డాన్ దావూద్ ఇబ్రహీంను అప్పగించడం వల్ల రెండు దేశాల మధ్య ఉద్రిక్తతను తగ్గుతుందో లేదో చెప్పేందుకు నిరాకరించారు. దావూద్ ఇబ్రహీం కరాచీలోని క్లిఫ్టన్‌లో నివసిస్తున్నాడని భావిస్తున్నప్పుడు, ఉగ్రవాదంపై చర్య తీసుకునేలా పాకిస్తాన్‌ను భారత్ ఎలా విశ్వసిస్తుందని బిలావల్ భుట్టో జర్దారీని ప్రశ్నించారు. 2019 ఆగస్టు 5న అంతర్జాతీయ చట్టాలు, ఐక్యరాజ్యసమితి తీర్మానాలు, భారత్-పాక్‌ల మధ్య ద్వైపాక్షిక ఒప్పందాలను ఉల్లంఘించిన నేపథ్యంలో శాంతి స్తంభించిందని బిలావల్ భుట్టో అన్నారు. కరాచీలో ఉండి 1993 ముంబై వరుస పేలుళ్లు సహా భారతదేశంలో అనేక ఉగ్రవాద కార్యకలాపాలకు



పాల్పడుతున్న దావూద్ ఇబ్రహీం తలపై ఇప్పటికే 2003లో ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి ప్రకటించిన 25 మిలియన్ డాలర్ల బహుమతి ఉంది. లష్కరే తోయిబా (ఎల్ఈటీ) చీఫ్ హఫీజ్ సయీద్, జైషే మహ్మద్ (జేఎం) చీఫ్ మౌలానా మసూద్ అజార్, హిజ్బుల్ ముజాహిదీన్ వ్యవస్థాపకుడు సయ్యద్ సలావుద్దీన్, అతని సన్నిహితుడు అబ్దుల్ రవూఫ్ అస్గర్‌లతో పాటు అతను భారతదేశం మోస్ట్ వాంటెడ్ జాబితాలో దావూద్ ఒకడు. 2019 ఆగస్టులో జమ్మూ కశ్మీర్‌కు ప్రత్యేక అధికారాలను ఉపసంహరించుకోవడం, రాష్ట్రాన్ని రెండు కేంద్రపాలిత ప్రాంతాలుగా విభజిస్తున్నట్లు భారతదేశం ప్రకటించిన తర్వాత భారతదేశం, పాకిస్తాన్ మధ్య సంబంధాలు తీవ్ర ఒత్తిడికి గురయ్యాయని చెప్పారు. పాకిస్తాన్‌తో సాధారణ పొరుగు సంబంధాలను కోరుకుంటున్నట్లు భారత్ చెబుతూనే, అటువంటి నిశ్చితార్థానికి ఉగ్రవాదం, శత్రుత్వం లేని వాతావరణాన్ని సృష్టించాల్సిన బాధ్యత ఇస్లామాబాద్‌పై ఉందని నొక్కి చెప్పింది. షాంఘై కోఆపరేషన్ ఆర్గనైజేషన్ సమావేశానికి హాజరయ్యేందుకు గోవాలో ఉన్న భుట్టో, ద్వైపాక్షిక, బహుపాక్షిక ఒప్పందాలకు భారతదేశ నిబద్ధతపై పాకిస్తాన్‌కు ఎటువంటి విశ్వాసం లేదని చెప్పారు.

## పుష్కరం తరువాత అరబ్ లీగ్‌లోకి సిరియా!

12 ఏళ్ల తర్వాత సిరియాను మళ్లీ అరబ్‌లీగ్‌లో సభ్యత్వం పొందింది. ఇరాక్ స్టేట్ మీడియా ప్రకారం, అరబ్ లీగ్ సభ్య దేశాలకు చెందిన విదేశాంగ మంత్రులు సిరియా సభ్యత్వాన్ని 10 సంవత్సరాల క్రితం సస్పెండ్ చేసిన తర్వాత తిరిగి పొందేందుకు అంగీకరించారు. ఆదివారం కైరోలోని అరబ్ లీగ్ ప్రధాన కార్యాలయంలో సిరియా తిరిగి రావడానికి మంత్రులు ఓటు వేశారు. సిరియాలో ఇరాన్ రైసీజీ పర్యటన వ్యూహాత్మక విజయంగా ప్రశంసలు పొందింది. సిరియా, ఇరాన్ నాయకులు దీర్ఘకాలిక చమురు, వాణిజ్య ఒప్పందాలపై సంతకం చేశాయి. సిరియా అసద్‌తో సంబంధాలను సాధారణీకరించబోమని అమెరికా పేర్కొంది. మే 19న సౌదీ అరేబియాలో జరిగే అరబ్ లీగ్ సమ్మిట్‌కు ముందుగానే ఈ నిర్ణయం తీసుకున్నారు. ఇటీవలి వారాల్లో డమాస్కస్‌తో సంబంధాలు ప్రాంతీయంగా సాధారణీకరించబడుతున్న నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. అధ్యక్షుడు బషర్ అల్-అస్సాద్ మార్చి 2011లో నిరసనకారులపై అణిచివేతకు ఆదేశించిన తర్వాత సిరియాకు అరబ్ లీగ్ సభ్యత్వం రద్దు చేశారు. ఇది దేశాన్ని



అంతర్యుద్ధంలోకి నెట్టి, దాదాపు అర మిలియన్ల మంది మరణానికి కారణమైంది. మరో 23 మిలియన్ల మంది నిరాశ్రయుల్ని చేసింది. గత వారం జోర్డాన్‌లో ఈజిప్ట్, ఇరాక్, సౌదీ అరేబియా, సిరియాకు చెందిన అగ్ర ప్రాంతీయ దౌత్యవేత్తల సమావేశం తరువాత, డమాస్కస్‌ను తిరిగి అరబ్ ఫోల్డ్‌లోకి తీసుకువచ్చే ప్రక్రియను ఆమోదించారు. ఈ నెలాఖరులో జరిగే అరబ్ లీగ్ శిఖరాగ్ర సమావేశానికి అల్ అస్సాద్ హాజరుకావచ్చని అరబ్ లీగ్ సెక్రటరీ జనరల్ అహ్మద్ అబౌల్ ఘెయిట్ అన్నారు.

## బంగారుగనిలో అగ్నిప్రమాదం: 27 మంది ఆహుతి



పెరూలోని బంగారు గని అగ్నిప్రమాదంలో కనీసం 27 మంది మరణించారు. దశాబ్దాలలో దేశంలో జరిగిన ఘోర మైనింగ్ ప్రమాదమిది. 175 మంది మైనర్లను రక్షించినట్లు గని కంపెనీ యానాకిహువా తెలిపింది. ఇది దక్షిణాన అరేక్విపా ప్రాంతంలో ఒక చిన్న గని. విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా మంటలు చెలరేగినట్లు భావిస్తున్నారు. మంటలు చెలరేగినప్పుడు కార్మికులు ఉపరితలం నుంచి 100మీ (330 అడుగులు) దిగువన పనిచేస్తున్నారని అధికారులు తెలిపారు. స్థానిక మీడియా నుండి వచ్చిన చిత్రాలలో కొండపై నుండి మంటలు మరియు పొగలు వెలువడుతున్నాయి. లా ఎస్పెరాన్జా గోల్డ్ మైన్ కలప టన్నెల్ సపోర్ట్లు ఈ అగ్గికి ఆజ్యం పోశాయి. వాటిలో చాలా వరకు నూనెలో ముంచినవి కావడంతో అగ్నికీలలు వెంటనే గనిలోకి పాకాయి. మంటలు చెలరేగడంతో కార్మికుల బంధువులు గని ప్రవేశద్వారం వద్ద గుమిగూడారు. పెరూ ప్రపంచంలోని అతిపెద్ద బంగారు ఉత్పత్తిదారుల్లో ఒకటి. సంవత్సరానికి 100 టన్నుల కంటే ఎక్కువ మైనింగ్ లేదా మొత్తం ప్రపంచ వార్షిక సరఫరాలో 4 శాతం పెరూనే ఆక్రమిస్తుంది.

## ఉగ్రవాద నిరోధంపై త్రైపాక్షిక సహకారం

### చైనా, పాక్, ఆఫ్ఘన్ అంగీకారం



మూడు దేశాలకు చెందిన విదేశాంగ మంత్రులు రాజకీయ సంబంధాలు మరింతగా బలపడుతున్నప్పుడు త్రైపాక్షిక సహకార ప్రయత్నాలను కొనసాగిస్తామని చైనా, పాకిస్తాన్, ఆఫ్ఘనిస్తాన్ ఎఫ్ఎంలు హామీ ఇచ్చారు. చైనా విదేశాంగ మంత్రి క్విన్ గ్యాంగ్ (ఎల్), పాకిస్తాన్ విదేశాంగ మంత్రి బిలావల్ భుట్టో జర్దారీ (సి), ఆఫ్ఘనిస్తాన్ విదేశాంగ మంత్రి అమీర్ ఖాన్ ముత్తాకీ ఇస్లామాబాద్‌లో సమావేశమయ్యారు. ఇస్లామాబాద్‌లో జరిగిన మూడు దేశాల విదేశాంగ మంత్రుల సమావేశంలో చైనా, ఆఫ్ఘనిస్తాన్, పాకిస్తాన్ భద్రత, ఉగ్రవాద నిరోధకంపై త్రైపాక్షిక సహకారాన్ని మరింత బలోపేతం చేస్తామని చెప్పారు. సత్సంబంధాలను నిలబెట్టుకోవడం, రాజకీయ పరస్పర విశ్వాసాన్ని పెంపొందించడం, పరస్పర సార్వభౌమాధికారం, ప్రాదేశిక సమగ్రతను గౌరవించడం భిన్నాభిప్రాయాలు, వివాదాలను సరిగ్గా పరిష్కరించడానికి మంత్రులు ఆదివారం అంగీకరించారు.

## భూకంప సాయంతో రహస్య ఆయుధాల రవాణా

ఇరాన్ నుంచి సిరియా ఉగ్రవాదులకు సాయం గత ఫిబ్రవరిలో సిరియా, టర్కీల్లో సంభవించిన వినాశకరమైన భూకంప బాధితులకు మానవతా దృష్టితో అందిన సాయాన్ని ఇరాన్ ఆయుధాలు, ఇరాన్‌లోని అమెరికన్ దళాలపై దాడులకు ఉపయోగిస్తోందనే ఆరోపణలు వినవస్తున్నాయి. వాషింగ్టన్ పోస్ట్ ద్వారా లభించిన లీకైన సమాచారం మేరకు విధ్వంసక భూకంపం తరువాత సిరియాకు సహాయ డెలివరీల్లో రక్షణాత్మక సైనిక పరికరాలను దాచి అక్రమ రవాణా చేసిందని తెలిసింది. సిరియాలోకి ఆయుధాల అక్రమ రవాణాలో చిన్న ఆయుధాలు, మందుగుండు సామాగ్రి, డ్రోన్లున్నాయని యుఎస్ ఇంటెలిజెన్స్ అంచనా వేసింది. స్మగ్లింగ్ చేసిన ఆయుధాల డెలివరీ ఇరాక్ నుంచి వాహన కాన్వాయ్ ద్వారా అక్కడ స్నేహపూర్వక మిలిటెంట్ గ్రూపులు, ఖుద్స్ ఫోర్స్‌కు అందజేసినట్లు లీక్ అయిన సమాచారం తెలుపుతోంది.

## పాక్‌కు భారత్‌లో అవమానం:ఇమ్రాన్

పాకిస్తాన్ విదేశాంగ మంత్రి బిలావల్ భుట్టో భారత పర్యటనపై మాజీ ప్రధాని ఇమ్రాన్ ఖాన్ విరుచుకుపడ్డారు. ఈ పర్యటన సందర్భంగా పాకిస్తాన్‌కు తీవ్ర అవమానం జరిగిందని ఆయన ఆరోపించారు. బిలావల్ భుట్టో ఎస్‌సీఓ కార్యక్రమంలో పాల్గొనడానికి భారతదేశం పర్యటించారు. భుట్టో భారత పర్యటన వల్ల ఏమి ప్రయోజనం పొందారో వివరించాలని ఆదివారం లాహోర్‌లో జరిగిన ర్యాలీలో ఇమ్రాన్ ప్రశ్నించారు.

చైతన్యరథం
https://www.telugudesam.org/

మామిడి పండ్లలో పీచుపదార్థాలు పుష్కలంగా ఉంటాయి. ఇవి కొలెస్ట్రాల్ లెవల్స్‌ను తగ్గించడంలో, గుండె జబ్బుల సంభావ్యతను తగ్గించడంలో సహాయ పడతాయి.



# మామిడితో ఆరోగ్య ప్రయోజనాలు ఇవే!

వేసవిలో ఎక్కువగా లభించే మామిడి పండ్లు అద్భుతమైన రుచితో పాటు సమృద్ధిగా పోషకాలు అందిస్తాయి. మామిడి పండ్లతో కలిగే ప్రయోజనాల గురించి తెలుసుకుందాం. మామిడి పండ్లలో యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి ప్రతిరోజూ శరీరం ఎదుర్కొనే హానికరమైన అంశాల నుంచి శరీరాన్ని రక్షిస్తాయి. మామిడిలో గాలోటానిన్స్, మాంగిఫెరిన్ అనే యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి.



మాంగిఫెరిన్ బలంగా ఉంటుంది. దీన్ని సూపర్ యాంటీఆక్సిడెంట్ అని పేర్కొంటారు. మామిడి పండ్లలో కేలరీలు తక్కువగా ఉంటాయి. ఒక కప్పు తాజా పండ్లలో 100 కంటే తక్కువ కేలరీలు ఉంటాయి. భోజనం తినే ముందు మామిడి పండు తినడం వల్ల తర్వాత ఎక్కువగా భోజనం తీసుకోకుండా ఉంటారు. అతిగా తినడం నివారించడానికి ఉపయోగపడుతుందని ఆరోగ్య నిపుణులు అంటున్నారు. నేచరల్ షుగర్స్ ఉన్నప్పటికీ, మామిడిపండ్లు మధుమేహం రావడానికి కారణం కావు. మధుమేహం రోగులకు కూడా ఎలాంటి ఇబ్బందులను కలిగించవు. వాస్తవానికి 12 వారాల పాటు రోజువారీ ఆహారంలో 10 గ్రాముల ఫ్రీజ్-డ్రైడ్ మామిడిని తీసుకోవడం వల్ల రక్తంలో బ్లడ్ షుగర్ లెవల్స్ పెరిగాయని ఓ అధ్యయనం పేర్కొంది. మామిడి పండ్లలో పాలీఫెనాల్స్ ఉంటాయి. ఇవి ఆక్సిడేటివ్ స్ట్రెస్ నుంచి రక్షిస్తాయి. ఇది అనేక రకాల క్యాన్సర్‌లతో ముడిపడి ఉంటుంది. ఈ పాలీఫెనాల్స్ లుకేమియా, పెద్దపేగు, ఊపిరితిత్తులు, ప్రోస్టేట్, రొమ్ము క్యాన్సర్‌ను కలిగించే వాటిని, క్యాన్సర్ కణాల పెరుగుదలను నిరోధిస్తాయి. మామిడి పండ్లలో సహజ పదార్థాలు ఉన్నాయి. ఇవి ఆహారంలోని ప్రోటీన్‌ను విచ్ఛిన్నం చేయగలవు. దీంతో జీర్ణక్రియ బాగుంటుంది. మామిడి పండ్లలో బీటా-కెరోటిన్, విటమిన్ సి వంటి యాంటీ ఆక్సిడెంట్లు ఉన్నాయి. అవి రోగనిరోధక శక్తిని పెంచడానికి, అనారోగ్యం నుంచి రక్షిస్తాయి.

## ఆరోగ్య చిట్కాలు

**1** టీ తాగే ముందు ఓ గ్లాసు నీరు తాగడం మంచిది. డైరెక్టుగా టీ తీసుకుంటే అజీర్ణం, గుండెల్లో మంట కలుగుతుంది. కెఫీన్ మూత్ర విసర్జన స్వభావం కలిగి ఉంటుంది.



**2** స్వీట్స్, బేకరీ ఫుడ్స్, సాఫ్ట్ డ్రింక్స్ సిఫార్సు చేసిన దానికంటే ఎక్కువ చక్కెర శాతం ఉంటుందని, ఇవి ఎక్కువగా తింటే ఆరోగ్య సమస్యలు వచ్చే ప్రమాదమని డాక్టర్లు హెచ్చరిస్తున్నారు.



**3** మీ టూత్ బ్రష్‌ను సెలెక్ట్ చేసుకునేప్పుడు, రెండు విషయాలు గుర్తుపెట్టుకోండి. ట్రిపుల్-యాక్షన్ బ్రిస్టల్స్, డైమండ్ షేప్ హెడ్స్ ఈ టూత్ బ్రష్‌లు మురికిగా ఉన్న ఏరియాను పూర్తిగా క్లీన్ చేయడానికి స్పెషల్‌గా తయారు చేశారు. మీరు ఎలక్ట్రిక్ టూత్ బ్రష్‌ని కూడా వాడొచ్చు.

# షుగర్ ఉన్నవాళ్లు మామిడి పండ్లు తినొచ్చా?



వేసవిలో మామిడి పండ్ల మీద మనసు పారేసుకోని భారతీయులు ఉండరు. మామిడిపండు సహా ఏ ఫలమైనా మధుమేహం నియంత్రణలో ఉన్నవారికి నిషిద్ధమేం కాదు. చాలా పండ్లలో ఫైబర్ ఉంటుంది. దీంతో వాటిలోని చక్కెర రక్తంలో కలిసే ప్రక్రియ నెమ్మదిగా జరుగుతుంది. అయితే, రక్తంలో చక్కెర స్థాయిల గురించి సమాచారం సరిగ్గా లేకపోయినా, చక్కెర స్థాయిలు ఎక్కువగా ఉన్నా కార్బోహైడ్రేట్లు అధికంగా ఉండే మామిడిపండ్లను దూరం పెట్టడమే మంచిది. ఎప్పుడూ మామిడిపండును భోజనం తర్వాత డెజర్ట్‌గా తీసుకోవద్దు. అప్పటికే కేలరీలు, కార్బోహైడ్రేట్లు శరీరంలో చేరిపోయి ఉంటాయి కాబట్టి.. పొట్టమీద మరింత భారం పడుతుంది. బ్రేక్‌ఫాస్ట్ %--% మధ్యాహ్న భోజనం మధ్యలో కానీ, మధ్యాహ్న భోజనం %--% రాత్రి భోజనం మధ్యలో కానీ తీసుకుంటే మంచిది. అలా మామూలు స్నాక్స్ స్థానాన్ని మామిడిపండుతో భర్తీ చేసుకోవచ్చు. డయాబెటిస్ ఉన్నవారు రోజుకు 150 నుంచి 200 గ్రాముల కార్బోహైడ్రేట్లు తీసుకోవచ్చు. వీటిలో పండ్ల నుంచి గరిష్టంగా 30 గ్రాములే ఉండాలనేది డాక్టర్ల సిఫారసు. 100 గ్రాముల మామిడిపండులో 15 గ్రాముల కార్బోహైడ్రేట్లు మాత్రమే ఉంటాయి. రక్తంలో చక్కెర స్థాయిలను పెంచే ట్కగ్లైసిమిక్ ఇండెక్స్ 50 నుంచి 55 వరకు ఉంటుంది. మామిడిపండు కూడా రక్తంలో చక్కెరను పెంచుతుంది. కానీ, వైట్ బ్రెడ్ అంత వేగంగా మాత్రం కాదు. కాబట్టి ఓ మోస్తరు మామిడిపండ్లను అప్పుడప్పుడూ తీసుకోవచ్చు. ఆ సమయంలో మిగతా ఫలాలను దూరం పెట్టాలి. కార్బోహైడ్రేట్లు కూడా పరిమితి దాటకుండా జాగ్రత్త పడాలి. యోగర్ట్, బాదం, వాల్‌నట్స్ లాంటి ప్రొటీన్లు ఎక్కువగా ఉన్న పదార్థాలతో కలిపి మామిడిపండును తీసుకోవచ్చు. పండ్లరసాల్లో చక్కెరలు ఎక్కువ, పోషకాలు తక్కువ. కాబట్టి, తాజా పండ్లే ఉత్తమం. ఫైబర్ లేకపోతే చక్కెరలు రక్తంలో తొందరగా కలిసిపోతాయి. అంతేకాదు, ఒక గ్లాసు రసం తయారు చేయాలంటే మూడు నుంచి నాలుగు పండ్లు అవసరం.



చైతన్యరథం
https://www.telugudesam.org/

# చిత్రం

'దర్శకురాలిగా.. చాలా విభాగాలతో సమన్వయం చేయాలి. అన్ని విభాగాల నుంచి ఎన్నో ప్రశ్నలు ఎదురవుతుంటాయి. నటిగా మనం దర్శకుడు చెప్పింది చేస్తే చాలు.. కానీ దర్శకురాలిగా మనం ఆ ఎమోషన్స్‌ని అందరికీ వివరించగలగాలి. నటీనటులతో భావోద్వేగాలు పండించాలి' - కథానాయిక కంగనా రనౌత్



NTR 30

ఎన్టీఆర్30 సినిమా 2024 ఏప్రిల్ 5న చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది.



## ప్రధానపాత్రల్లో నటించిన వారికి పారితోషికం ఒకేలా ఇవ్వాలి

సినీరంగంలో నటీనటుల పారితోషికాల విషయం చర్చనీయాంశంగా మారిన సంగతి తెలిసిందే. హీరోయిన్ రకుల్ తాజాగా ఈ అంశంపై మాట్లాడారు. "ఒక సినిమా కోసం నటీనటులిద్దరూ ఒకేలా కష్టపడతారు. అయినా రెమ్యునరేషన్ విషయంలో చాలా వైవిధ్యం చూపిస్తారు. నిజానికి ప్రేక్షకులను థియేటర్‌కు తీసుకురాగల సత్తా నటీమణులకూ ఉంటుంది. ఈ విషయాన్ని చిత్రపరిశ్రమలోని వారు గుర్తించాలి. సినిమాలో ప్రధానపాత్రల్లో నటించిన వారికి పారితోషికం ఒకేలా ఇవ్వాలి. మహిళలైతే ఒకలా.. పురుషులకైతే మరోలా ఇవ్వకూడదు. సినిమాలోని పాత్ర ప్రేక్షకులను ఆకట్టుకుందంటే అది ఆ పాత్రకు ఉన్న బలం.. అంతేకానీ అందులో ఎవరు నటించారన్నది కాదు" అని రకుల్ ప్రీత్ సింగ్ తన అభిప్రాయాన్ని తెలిపారు.



## యువ దర్శకులకు చిరు గ్రీన్ సిగ్నల్!

'వాల్తేరు వీరయ్య' సక్సెస్‌తో వరుసగా చిత్రాలు చేయాలనే ఉత్సాహంతో కొత్త కథలు వింటున్నారు చిరంజీవి. ప్రస్తుతం మెహర్ రమేష్ దర్శకత్వంలో రూపొందుతున్న 'భోళా శంకర్' చిత్రంలో నటిస్తున్న చిరు తదుపరి చిత్రాల కథలను కూడా ఓకే చేసినట్లు సమాచారం. ఇటీవల 'బింబిసార' చిత్రంతో దర్శకుడిగా తన ప్రతిభను చాటుకున్న వశిష్ట చెప్పిన కథ నచ్చడంతో ఈ సినిమా త్వరలోనే పట్టాలెక్కనుంది. ఈ సినిమాను యూవీ క్రియేషన్స్ సంస్థ నిర్మించనుంది. ఈ చిత్రంతో పాటు 'సోగ్గాడే చిన్ని నాయన' దర్శకుడు కళ్యాణ్ కృష్ణ దర్శకత్వంలో కూడా చిరంజీవి నటించడానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు తెలిసింది. ఈ చిత్రాన్ని చిరంజీవి కుమార్తె సుస్మిత కొణిదెల తన సొంత బ్యానర్‌లో నిర్మించనుంది. ఈ యువ దర్శకుల కాంబినేషన్‌లో చిరంజీవి నటించనున్న ఈ చిత్రాల మరిన్ని వివరాలు త్వరలోనే అధికారికంగా ప్రకటించనున్నారు.

# క్రీడలు

TATA IPL

ఇండియన్ ప్రీమియర్ లీగ్ మే 28 వరకు జరగనుంది.



## భూతద్దం సాయంతో కోహ్లీ రూపం

విఘ్నేశ్ అనే ఆర్టిస్ట్ అసాధారణ రీతిలో చెక్కపై కోహ్లీ చిత్రాన్ని చెక్కాడు. ఇందుకోసం అతను భూతద్దాన్ని ఉపయోగించడం విశేషం. భూతద్దం సాయంతో చెక్కపై సూర్యకిరణాలను కేంద్రీకరించి బోర్డు ఉపరితలం కాల్చి కోహ్లీ రూపాన్ని చిత్రీకరించాడు. ఇందుకు సంబంధించిన వీడియోని ఇండియన్ ఆర్టిస్ట్స్ క్లబ్ అనే ఇన్‌స్టాగ్రామ్ పేజ్‌లో పోస్టు చేయగా.. ప్రస్తుతం అదికాస్తా వైరల్‌గా మారింది. ఇది చూసిన నెటిజన్లు 'వావ్.., సూపర్.., ఇదో అద్భుతం..' అంటూ ఆర్టిస్ట్ పనితనాన్ని మెచ్చుకుంటూ కామెంట్లు పెడుతున్నారు. ఈ వీడియోకు ఇప్పటి వరకు 1.85 లక్షల వ్యూస్, 14 వేలకుపైగా లైక్స్ వచ్చాయి.

### ఐపీఎల్‌లో నేటి మ్యాచ్‌లు

ముంబై X బెంగళూరు
ముంబై- రా.7.30

# ప్లేఆఫ్స్ రేసు రసవత్తరం!



ఐపీఎల్ ప్లేఆఫ్స్ రేసులో ఏయే జట్లు ఉన్నాయో? ఏ జట్లకు అవకాశం లేదో దాదాపు తేలిపోయింది. అయితే ప్లేఆఫ్స్ చేరే నాలుగు జట్లలో రెండింటి స్థానాలపై మాత్రం చాలా సస్పెన్స్ నెలకొంది. ఎందుకంటే.. ఈ రెండు స్థానాల కోసం ఏకంగా ఆరు జట్లు తలపడుతున్నాయి. టేబుల్ టాపర్‌గా ఉన్న గుజరాత్ ప్లేఆఫ్స్ దాదాపు ఖాయమైంది. ముంబైపై ఘనవిజయం సాధించిన చెన్నై కూడా ప్లేఆఫ్స్ రేసులో ముందు వరుసలో ఉంది. ప్రస్తుతం ఆరు విజయాలు, 13 పాయింట్లతో ఉన్న ఈ టీం.. పాయింట్ల పట్టికలో రెండో స్థానంలో ఉంది. ఈ టీం ప్లేఆఫ్స్ చేరడానికి 82 శాతం అవకాశం ఉంది. అంటే ఏదో అద్భుతం జరిగితే తప్ప ఈ రెండు టీమ్స్ దాదాపు ప్లేఆఫ్స్ చేరినట్లే. ఇక మిగిలిన రెండు స్థానాలకే గట్టి పోటీ నెలకొంది. ఎందుకంటే ఈ రెండు స్థానాల కోసం లక్నో, బెంగళూరు, ముంబై, పంజాబ్, రాజస్థాన్ జట్ల మధ్య గట్టి పోటీ నెలకొంది. వీటితోపాటు ఇంకా కోల్‌కతా కూడా రేసులోనే ఉంది. ప్రస్తుతం రాజస్థాన్, బెంగళూరు, ముంబై, పంజాబ్ జట్లు పదేసి పాయింట్లతోనే ఉన్నాయి. అయితే నెట్ రన్ రేట్ కారణంగా రాజస్థాన్ నాలుగో స్థానంలో ఉంది. ఈ టీం ఆడిన చివరి మూడు మ్యాచుల్లో ఘోరంగా ఓడిపోవడం గమనార్హం. సోమవారం నాడు కోల్‌కతా, పంజాబ్ జట్ల మధ్య మ్యాచ్‌లో పంజాబ్ గెలిస్తే అది పాయింట్ల పట్టికలో మూడో స్థానానికి చేరుతుంది. అదే కేకేఆర్ గెలిస్తే.. ఈ రేస్ మరింత రసవత్తరంగా మారుతుంది. ఎందుకంటే అప్పుడు ఆరు టీమ్స్ పదేసి పాయింట్లతో ఉంటాయి. అలాగే మంగళవారం నాడు ముంబై, బెంగళూరు తలపడతాయి. ఈ రెండింట్లో గెలిచిన టీం ముందడుగు వేస్తుంది. ఈ లెక్కన ఒక్కో జట్టు ప్లేఆఫ్స్ చేరడానికి ఎంత వరకు అవకాశం ఉందో లెక్కలు కట్టాల్సి వచ్చింది. ఈ గణాంకాలు ఆసక్తికర ఫలితాలను చూపించాయి. ప్రస్తుతం లెక్కల ప్రకారం ప్లేఆఫ్స్ చేరడానికి లక్నోకు 45 శాతం , బెంగళూరుకు 42 శాతం, ముంబైకి 41 శాతం అవకాశాలు ఉన్నాయని తెలుస్తోంది. ఇక పంజాబ్‌కు 39 శాతం ఛాన్సులు ఉన్నాయి. అదే సమయంలో వరుసగా మూడు మ్యాచుల్లో ఓటమిపాలైన రాజస్థాన్ అవకాశాలు బాగా దెబ్బతిన్నాయి. ప్రస్తుత మొమెంటంను దృష్టిలో పెట్టుకుంటే.. ఈ టీం ప్లేఆఫ్స్ చేరడానికి కేవలం 25 శాతమే అవకాశం ఉంది. ఇక కేకేఆర్‌కు 14 శాతం ఛాన్స్ ఉండగా.. పాయింట్ల పట్టికలో చివరి రెండు స్థానాల్లో ఉన్న సన్‌రైజర్స్‌కు 12 శాతం, ఢిల్లీకి 11 శాతం అవకాశాలు ఉన్నట్లు సమాచారం. మరి వీటిలో ఏ జట్లు అనూహ్యమైన విజయాలతో ప్లేఆఫ్స్ చేరతాయో చూడాలి.